
అత్యధికంగా కొని చదవబడుతున్న ఏకైక తెలుగు మాస పత్రిక

Saraswatha Niketanam
Vetapalem



జులై '83
4 రూ/-

కేవలం ఒక్క డెట్ బిళ్ళలోనే వుంది సాల్వెంట్ పవర్

బట్టలను అన్నిటికంటే ఎక్కువ తెల్లగా ఉతుకుట కొరకు



**జిడ్డును తీసివేసే,
మురికిని తొలగించే మరియు
మిరమిట్ల తెలుపును
ఇచ్చే శక్తి**

మరే ఇతర డిటర్జెంట్ బార్ లేక బిళ్ళ దీనికి సాటి రాదు

Shilpi DM/30 A/81 Tel

సంస్థాపకులు
పి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిట
లీలావతి రాఘవయ్య

సంపుటి 21 జులై '83 సంచిక 6

ఇదీ వరస...

ఈనెల నవలానుబంధం

శిథిల సంధ్యాగగనం

వీరభద్రరావు పమ్మి

జ్యోతి-భాగ్యలక్ష్మి నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన నవల

జ్యోతి పి.బి. నెం. 1824, హైదరాబాదు - 20

ముఖచిత్రం : ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు


పాఠకులకు, రచయితలకు, ఏజెంట్లకు శుభాభినందనలు

క్రితం సంవత్సరం జనవరి నుంచి జూన్ వరకు కథలతో బాటు అనుబంధనవలనిస్తున్న అన్ని మాసపత్రికలకంటే అత్యధికంగా కొని చదవబడుతున్నదిగా జ్యోతికి ప్రథమ స్థానం లభించింది.

అలాగే జులై నుంచి డిశంబర్ వరకూ కూడా పై విధంగా అత్యధి కొని చదవబడుతున్నదిగా జ్యోతికి ప్రథమస్థానం లభించిందని ఎ. బి. సి. వారి వర్తమానం అందింది.

ఈ విజయం ఆనందం పాఠకులదీ, రచయితలదీ, ఏజెంట్లదీగా భావిస్తున్నాము. వారికిమా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఎప్పటిలాగే మీ సహాయసహకారాలు, ఆదరాభిమానాలు కొనసాగుతాయని ఆశిస్తూ.... ....



ఉత్తరాలు

అలనుంచి అల విడిపోతు అందం, జ్యోతి ముఖచిత్రం వెలుతుర్నుంచి వెలుతురు విడిపోవటం జ్యోతి, సౌందర్యం, వీరభద్రరావు పమ్మిగారి "నాలుగు అమ్మకాల కథ" లో నాలుగో అమ్మకం సహృదయంగా చిత్రించారు, వారికి నా కృతజ్ఞతలు. పి. శ్రీనివాస శాస్త్రిగారి గుండ్ర 'బల్ల' కథ బాగుంది. ప్రపంచంలోని అన్ని సమస్యలకి భూమి గుండ్రంగానే ఉంది అని సిద్ధాంతీకరించిచెప్పటం బాగుంది. రచయితకి ధన్యవాదాలు.

తురగా జానకిరాణిగారి "ఈ దేశం ఒక హిమాలయం" నవల వాస్త జీవితాలకి వాస్తవ సంఘటనలకి తాకుతూ కదుపుతూ కరిగిస్తూ, బాధిస్తూ సత్యాలని కొన్ని చిమ్ముతూ ప్రవహించింది చివరి మూడు వరసలు చదవటంతో పాటు సమాప్తం అనికూడ చదివినప్పుడు అంతవరకు దాగినబాధ గుండె లోంచి కళ్ళలోకి చిమ్మింది. రచయిత్రి గారికి ఏమీ ఇవ్వలేను ఒక మంచి నవలను అందించిన వారికి హృదయపూర్వకమైన కృతజ్ఞత అభినందనలు తప్ప.

—చెట్లపల్లి జ్ఞానేశ్వర్
(సిద్దిపేట)

○ ○ ○

జూన్ నెల నవలానుబంధం "ఈ దేశం ఒక హిమాలయం" చాలా బాగుంది. నేటి సమాజంలో స్త్రీ ఒక పురుషునితో కలిసి తిరిగితే ఎన్ని అనర్థాలకు దారి తీస్తుందో రచయిత్రి తన శైలితో చాల చక్కగా వర్ణించారు. లల్లాదేవి "కల్లోల గౌతమి" సీరియల్ శైలి అద్భుతంగా వుండి మంచి సస్పెన్స్‌తో కొనసాగుతోంది. బాపు కార్టూన్స్ జ్యోతి మాసపత్రికకే ఒక "హైలెట్"

—యస్. రమేష్‌బాబు
(మహబూబాబాద్)


○ ○ ○

ఎడిటర్ గారు!

జూన్ నెల నవలానుబంధం "ఈ దేశంలో ఒక హిమాలయం" రచయిత్రి తురగా జానకి రాణి నిజంగా అభినందనీయురాలు.

బ్లాకు ఆఫీసులో జరిగే అక్రమాలను అన్యాయాలను, బి. డి. లు (కొంత మంది) క్రింది అధికారులను ఏవిధంగా

ఆనాడూ ఈ నాడూ కొందరి చర్మ సౌందర్యం ఒక్కటే!





పియర్స్ — అసలైన గ్లిసరిన్ సబ్బు

మీ చర్మానికి ఆ మృదువైన సంరక్షణ ఇవ్వండి— పియర్స్‌తో. సబ్బు తయారు చెయ్యడంలో ఓ శతాబ్దపు అనుభవం స్ఫటికం లాంటి ఆ ప్రతి సబ్బు బిళ్ళలోనూ ఇమిడి వుంది. పియర్స్ ఎంతో సున్నితమైనది, మరెంతో శుద్ధమైనది— దానిలోంచి మీరు చూడగలంతగా.

పియర్స్ మీ చర్మాన్ని, యవ్వనంగా, సుకుమారంగా ఉంచుతుంది.

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS PS 56 (R) 1810 TI

బాధలు పెట్టేది అతి చక్కని శైలిలో చివరి కంటూ ఆసక్తిగా చదివేలా ఈ రచన చేసిన రచయిత్రిని మరొక్కసారి మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. సమితిలో పనిచేసే ఓ అధికారిగా ఆమె వ్రాసినవన్నీ వాస్తవాలని ఒప్పుకోకుండా ఉండలేక పోతున్నాను.

చివరగా (92 వ పేజీ) "తోడు కోసం చేతులు శూన్యంలోకి తడుముతుంటాయి. స్త్రీగా ఒక్కరాత్రి గడపాలని పాపిష్ఠి భయంతో ఒక కోరిక పడిపోతుంటుంది. సిగ్గుతో ఆ కోరికని చంపేసి పశ్చాత్తాపాగ్ని కోపం వెతుకుతుంది" అన్న వాక్యాలు వెళ్ళు కాని స్త్రీ హృదయాన్ని అద్దంలా చూపుతుంది.

జ్యోతిలో యిది వరలో ప్రచురింపబడిన శ్రీ ఇచ్ఛాపురం రామచంద్రంగారి 'వచ్చీరాని వయసు' నవల తరువాత ఇంతలో మంచి నవలను చదవడం అంటే అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది.

యిటువంటి చక్కటి నవలను ప్రచురించి జ్యోతి యొక్క ప్రత్యేకతను నిలుప వలసిందిగా ప్రార్థన.

యినుగంటి బుచ్చివెంకటాపు
కాకినాడ

వార్తా విశేషాలు



చి॥ సి. భానుమతి జ్యోతి ఏజెంటు శ్రీ పి. భక్తవత్సలం. మే 22 తేదీ సంధపుదుపాలయం, నార్త్ ఆర్కాట్ జిల్లాలో వారి వివాహం ఘనంగా జరిగింది. వధు వరులకు జ్యోతి శుభాకాంక్షలు తెలుపుతోంది.


కుర్రాడు స్కూలు నుంచి వస్తూనే అలిసి చతికిల పడిపోయేవాడు...
మరిప్పుడు గ్లోకీన్-డి యొక్క శక్తి వచ్చిన తర్వాత అంటారా...
మరిక చూడండిక!
For day long stamina
GLOKEEN-D
GLUCOSE-D
GLOKEEN-D
GLUCOSE-D
For day long stamina
Instant energy for everyone in a highly palatable form
A VOLTAS Product
కొత్త, మెరుగైన గ్లోకీన్-డీ యీ కుర్రాడికి రోజంతటికీ కావలసిన
జవ జీవాలను యిస్తుంది. గ్లూకోజ్, కాల్షియమ్ ఫాస్ఫేట్లు.
దాంతోనే విటమిన్-డీ, వీటియొక్క సత్తువతో నిండిన గ్లోకీన్-డీ,
మరి యిప్పుడిక మరింత త్వరగా కరుగుతుంది.
ఇక దాంతోపాటే కొత్త, ఆకర్షణీయమైన ప్యాక్‌లో.
రోజూ గ్లోకీన్-డీ తీసుకోండిక, మరిక చూడండిక!
కొత్త. మెరుగైన గ్లోకీన్-డి శక్తినిచ్చేది, రోజంతా!
ULKA-GD-1-83 TEL

రచయితలకు మనవి

జ్యోతికి తమ రచనలు పంపే టప్పుడు నవలలకి రిజిష్టర్డ్ పోస్ట్‌లో పంపుతూ తిరుగు టపాకు తగిన రిజిష్టర్డ్ స్టాంపులు గల కవరు జతపరిస్తే ప్రచురణకి తీసుకోని నవలలు తిప్పి పంపడం జరుగుతుంది.

కథలు, మినీ కథలు, కార్టూన్‌లు, గేయాలు మొదలయిన రచనలు ఏట్టి పరిస్థితులలోను తిప్పి పంప బడవు. ప్రచురణకి ఆమోదించిన రచనలు తెలియ వరుస్తాము.

రచనలు కేవలం 'ఎడిటర్' పేరున పంపించండి-వ్యక్తి పేరున పంపించ వద్దని మనవి. వ్యక్తిగతంగా వచ్చి ఇచ్చిన రచనలకు మా పూచీలేదు.

ఈ మనవి గ్రహించి మాతో సహకరించ గలరని ఆశిస్తున్నాము.

-సంపాదకులు

'స్పందన' నవలకు నూతనపాటి సాహితీ సత్కారం

చిత్తూరు గంగాధరం సాహితీ కుటుంబం (రిజి) ఈ సంవత్సరం నిర్వహించిన నవలల పోటీలో శ్రీ మంధా వెంకట రమణారావు రచించిన "స్పందన" నవల "నూతల పాటి సాహితీసత్కారానికి" యోగ్యమైన దిగా నిర్ణయించ బడింది. పోటీగి వచ్చిన నవలలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు డా. ఎమ్. సుబ్బారెడ్డి, శ్రీ కలువ కొలను సదానంద, డా. యు. శ్రీరామమూర్తి.

మే 29 చిత్తూరులో జరిగే శ్రీ గంగాధరం ఎనిమిదవ వర్ధంతి సభలో రచయితకు రు. 1116, యోగ్యతా పత్రం బహుకరిస్తారని కార్యదర్శి ఎస్. మునిసుందరం తెలియ చేస్తున్నారు.

○ ○ ○

కాగితం పువ్వుకు అవార్డు

ఇటీవల వనపర్తి సాహిత్య వేదిక ఆధ్వర్యంలో 1983 ఉత్తమ కవితా సపుటిగా నిర్ణయించబడిన 'కాగితం పువ్వు' ఆధునిక కావ్య రచయిత శ్రీ ఏ. సూర్యప్రకాశ్‌ను 116రూ తో, దుశ్శాలువతో సత్కరించి మెమెంటో బహూకరించారు. సభకి శ్రీమతి పోల్కంపల్లి శాంతాదేవి అధ్యక్షత వహించారు.

అఖిల భారత సంగీత నృత్య పోటీలు

1983 జులై నెల మొదటి వారం లో లలిత సంగీత నృత్య కళాశాలవారు పోటీలు జరపనున్నారు. సీనియర్లకూ, జూనియర్లకూ వీణ, గాత్రం, భరత నాట్యం, కూచిపూడి, లలిత సంగీతా లలో పోటీ వుంటుం . అప్లికేషన్‌కూ వివరాలకూ- యండమూరి సత్యనారా యణ, లలిత్ మ్యూజిక్, అండ్ డాన్స్ కాలేజి సి. 49, వనస్థలిపురం, హైదరాబాద్‌కి రాయండి. ఇంతకు ముందు దరఖాస్తు పెట్టినవారు మరల ఖాస్తు పెట్టనక్కరలేదు.

o o o

ఆరేళ్ళకే యాభై ప్రదర్శనలు

పాప పేరు పల్లవి. వయస్సు ఆరు మాత్రమే. ప్రదర్శనలు 50 ఇచ్చింది. చేస్తున్నది భరతనాట్యం! ఈ 'నాట్య బాల' డా. నటరాజ రామకృష్ణ దగ్గర ఆరంభించి ప్రస్తుతం శ్రీమతి కె. ఉమారమారావు వద్ద నాట్యం అభ్య సిస్తోంది....

అల్లరి చిందులువేసే వయసు పిల్ల భరత నాట్య ముద్రలనీ, నాట్యభావాన్ని అభినయనాన్ని అద్భుతంగా ప్రద ర్శించ గలగడం ఆశ్చర్యంతో కూడిన ఆనందం. ఈ మధ్యరవీంద్ర



భారతీలో శివుడికి గణేశుడికి 'పుష్పాంజలి' సమర్పణతో మొదలెట్టి అన్నమయ్యే మెచ్చేలా-'అహో అల్ల దివో' అభినయించింది. మహిషా సుర మర్ధని, హిందోళ రాగంలో తిల్లనా, 'కన్‌దన్ ఎన్ కె సొందమది' అభినయించి ప్రేక్షకుల్ని ఆనందంలో ముంచెత్తింది.... బాల వాక్కు బ్రహ్మవాక్కే మోగానీ, ఈ బాల నాట్యం భరతుడి వేదం!

జ్యోతి

కార్టూన్ పోటీలు

ఆనందోత్సాహాలతో కార్టూన్ ఉద్యమంలా పోటీలో పాల్గొన వలసిందని కార్టూనిస్టుల కందరికీ ఆహ్వానం

మొదటి బహుమతి 250 రు.

రెండవ ,, 150 ,,

మూడవ ,, 100 ,,

పది కన్సొలేషన్ బహుమతులు రు. 50 చొ॥

ఇవిడి కార్టూన్లు పంపవలసిన అంశం :

..........దేశ రాజకీయ పర్వం మీద..........

జ్యోతిలో అచ్చులో రావాల్సిన సైజు 12×7 సెం॥మీ॥

..........కార్టూన్లు చేరాల్సిన ఆఖరు తేదీ..........

జూలై-15

నిబంధనలు

బొత్తిగా కాపీలు కొట్టకండి..........

యుత్తర ప్రత్యుత్తరముల ప్రసక్తే లేదు..........

కార్టూన్లకు తగు మోతాదు స్టాంపులు తిరుగుటపా నిమిత్తం పంపితే గెలుపొందనివారికి అవిక్షేమంగాతిరిగివస్తాయని భావించవచ్చు. అందకపోతే మా పూచీ లేదు సుమా! కొన్ని సాధారణ ప్రచురణలకు తీసుకుంటే నిక్షేపంగా తెలియబరుస్తాం....గుడ్ లక్....

జాబు లిటరేచర్

— నండూరి రామమోహనరావు



ఆరుద్ర గోర్కి,

వస్తుంది ప్రాణం లేచి
ఈ జాబుకు మీ జవాబు చూచి
రాయండి రాయండి సార్
వాల్టర్ డీలా మేర్
రాకడల పోకడలు పొంది
పౌండును పిండి ఆడెను చండి
డైలాన్ థామస్ ప్రవృత్తిని
(అస్తిత్వంలో యరక్క చిక్కట్టి)
ఆధునిక పరిస్థితిని
రాంబోలా బాంబార్డు చెయ్యండి
రేన్ బోలా ఆర్ద్రీకరించండి
కనబడని గాయాల్ని తెలుగించండి
అమావాస్యాస్యాన్ని వెలిగించండి
శీర్షాసనాల ఎక్స్పెరి మెంట్ల
వ్యథల కథల పిప్పర మెంట్లు
గళ్ళ నుడికట్లు పజిలించి
ఉన్న యింటి వ్యాసాలు లెక్కించి
చెప్పండి చదరంగ సీతులు
మారండి కవిత్వపు గుడిసెలు
సచిత్ర హాస పత్రిక జ్యోతి
అరసికతా తిమిరి హేతి
నెల నెలా రాయండి
వెన్నెలా రాయండి

జవాబు

ఆరుద్ర



రాయ బోయే రచన మోటారు
రామ్మోహన రావుగేరు
స్పీడు లిమిట్ లేని రోడ్డు
స్పీడు వర్కు చేస్తుంది మెదడు

జ్యోతి పాత దీపం సెమ్మ అవనీయకండి
పాతుకున్న చీకట్ల కడుపు చింపండి
పత్రికలోని ప్రతిఫీచరూ హై లైట్
పయనించే మన వాహనం హెడ్ లైట్

ఇన్నివేల సంవత్సరాల ఇరులు పెంచి
కొన్ని కోట్ల యువ ప్రాణాలు మెడలు వంచి
స్వారి చేస్తున్నది సనాతన మత తత్వం
సాహసించి మనం చేయాలి నిర్మత యుద్ధం

స్వార్థం సంకుచిత స్వభావం పరమార్గం
స్వామ్యం, సందేహ ప్రలోభం ప్రారబ్ధం
ఇత్యాది చీడపురుగుల మీద డి డి టి
ఎప్పుడు కొట్టడమే కద మన డ్యూటి

(జ్యోతి 'లెటరేచర్'లో లిటరేచర్ తాలూకు తీపిగుర్తు.... మీ కోసం)



అత్త లేని కోడలు

కాశీనాథ్ & కాశీనాథ్

అవధాని మామయ్య వచ్చాడమ్మా, అంటూ వచ్చాడు శర్మ. "ఏడీ" అంటూ వంటింట్లోంచి సంబరంగా వచ్చింది కమల. హాలులో అత్తగారు సీతమ్మ వత్తులు చేస్తోంది. అవధాని అప్పుడే లోపలికి అడుగు పెడుతున్నాడు "బావున్నారా" అంటూ పలకరించింది కమల అత్తగారు సీతమ్మ. "ఆ- బావున్నాను. మీరు బావున్నారా" అన్నాడు అవధాని "ఏం బాగులెండి" అని తన అనారోగ్యం గురించి చెప్ప బోతూ ఉంటే కమల భర్త సోమయాజులు వచ్చాడు. "ఏమిటి బావగారూ విశేషాలు?" అంటూ కబుర్లు మొదలు పెట్టాడు అవధాని.

కమలమ్మ కాఫీ కాచడానికి లోపలికి వెళ్ళింది. సీతమ్మ వత్తులు పెట్టెలో పెట్టడానికి లోపలికి వెళ్ళింది.

ఈ మధ్య సోమయాజులు గారు ఎవరికి చెప్పినా కొడుకు శర్మ ఇంజనీరింగు సీటు విషయమే, శర్మ ఫస్టు క్లాసులో పాసయ్యాడు. గ్రూపులో తొంభయి రెండు శాతం మార్కులు వచ్చాయి "మన రోజుల్లో నూటికి డెభ్భయి మార్కులు వస్తే మేధావి. అనేవారు. ఇప్పుడు తొంభయి రెండు వస్తే ఇంజనీరింగు సీటు రాదట డొనేషన్ కాలేజీలో చేర్పించే శక్తి మనకి లేదు. తెలివి తేటలంటే ఉన్నాయి గాని వేల కొద్దీ డబ్బు గుమ్మరించాలంటే నా దగ్గరెక్కడుందీ?" అంటున్నారు సోమయాజులు

సీతమ్మ లోపలికి పోయి కాసేపు నడుం వాల్చింది. మగతగా ఒక అరగంట నిద్ర పట్టింది. తర్వాత మెలకువ వచ్చింది. ఇల్లంతా నిశ్శబ్ధంగా ఉంది, సోమయాజులు, శర్మ ఉన్నట్టు లేరు. అవధాని, కమల గొంతులు వినపడుతున్నాయి.

"ఎలాగైనా అత్తలేని కోడలు ఉత్తమురాలు అంటాను నేను" అంటు

నవశకానికి
నవరుచులు-నవరత్నాలు

ఘుమ ఘుమ లాడే వాసనకి అధికరుచికి

అధిక ప్రజలు కోరుకునేది

SVS బ్రాండ్స్ వారి



• సాంబారు పొడి • ఇడ్లీ మిక్స్ • పకోడి, బజ్జి, బోండ మిక్స్
• రసం పొడి • దోశ మిక్స్ • వడ మిక్స్
• మసాలా పొడి • రవ్వదోశ మిక్స్ • ఇడ్లీ కారం

ఒక్కసారి వాడి చూడండి మీకే తెలుస్తుంది

అన్ని కిరాణా & జనరల్ స్టోర్సులలో దొరుకును
ఈ రోజే మీ స్టోర్స్ లో అడగండి లేదా
వెంటనే తెప్పించమనండి

డిస్ట్రిబ్యూటర్లు

హైద్రాబాద్, సికింద్రాబాద్, నగరాలకు మరియు రంగారెడ్డి జిల్లాకు
ABLE MARKETING PVT. LTD.
OPP: POST OFFICE
CHIKKADPALLY, HYDERABAD-20.

నిజామాబాద్, ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలకు
SRIDEVI DISTRIBUTORS
HAMALWADI, PHONE: 833 P.P.
SRIDEVI KIRANA & GENERAL STORES
NIZAMABAD.

YELLENI

జంటనగరాల్లో డోర్ కాన్వాస్ చేయుటకు సేల్స్‌గరల్స్ కావలెను.
వివరాలకు : ఏబుల్ మార్కెటింగ్ - ఆపోజిట్ పోస్టాఫీస్ - చిక్కడపల్లి
, హైద్రాబాద్

డిస్ట్రిబ్యూటర్లు కావలెను.
వివరములకు : శ్రీ వెంకట సత్యసాయి యిండస్ట్రీస్-సి. 49 వనస్థలిపురం
హైద్రాబాద్

న్నాడు అవధాని.

"ఉష్ మీ అత్తగారు వింటే చంపే స్తుంది" అంటోంది కమల.

సీతమ్మ కోపంతో పాటు కళ్ళలో నీళ్ల తిరిగినాయి, "చివరికి ఎంతమాట పడవలసి వచ్చింది.?" అనుకుంది బాధగా. తనకి తెలిసి తన కోడల్ని తక్కువగా చూసింది ఎప్పుడూ లేదు' ఇప్పుడు అన్నా చెల్లెళ్ళిద్దరూ కలిసి ఆడి పోసుకుంటున్నారు కమల కూడా తనని బాగానే చూస్తోంది. ఇప్పుడు పుట్టింటి వాళ్ళను చూడగానే ఒళ్లు తెలియదం లేదు ఈవిడకి.

అవధాని బయటికి వెళ్ళాక కోడలిని పట్టుకొని దులిపేసింది. 'ఏమిటమ్మా అంత విరగబాటు? నేను ఏ కాశీయో వెళ్ళిపోతే హాయిగా ఉందువుగానిలే. నీకు ఎప్పుడయినా పని చెప్పానా? చెయ్యక పోతే మాట అన్నానా? ఏదో నా మానాన నేనుంటే నా మీద అంత కక్ష దేనికి?' అంటూ.

కమల మారుమాట్లాడలేక పోయింది "మీర నేది దేని గురించి?' అని అడిగే ధైర్యం లేదు. సాయంత్రం అవధాని అన్నయ్యలో చెప్పుకుంది.


అవధాని నేరుగా సీతమ్మ గదిలోకి వెళ్లాడు." అదికాదండి నేను మీగురించి ఏ మాట అనలేదు సందర్భం తెలియ కుండా మీరు పొరపాటు పడ్డారు, శర్మకు ఇంజనీరింగులో సీటు రాలేదని బావగారు చెప్పారు. ఆ విషయమే కమ లతో ప్రస్తావిస్తూ "అత్తలేని కోడలు ఉత్తమురాలు" అన్నాను అన్నాడు

"దానికి దీనికి ఏమిటి సంబంధం? నా దగ్గర ఈ కుంటి సమాధానం పనికి రాదు" అంది సీతమ్మ రోషంగా.

"అన్నీ తెలిపిన వారు, ఈ రోజుల్లో తెలివైనవాడు పై చదువు చదువుకోవా లంటే కూడా విపరీతంగా డబ్బు అడిగే దౌర్భాగ్యపు స్థితి ఉంది. నిక్షేపంలా కాలేజీ ఫస్టు వచ్చి నూటికి తొంభయి రెండు మార్కులు తెచ్చుకున్న శర్మకి ఇంజనీరింగు సీటు రాకపోతూ ఉంటేను బాధ కొద్దీ ఆ మాట అన్నా. అత్త అంటే లక్ష్మీదేవి కోడలు అంటే సర స్వతి. ఏనాడు ఫీజులు, డొనేషన్లు వసూలు చెయ్యకుండా చెప్పే చదువే ఉత్తమం అన్నాను'' అన్నాడు అవ ధాని.

సీతమ్మకి విషయం అర్థమైంది. కోడలు మొహం చూడలేక పోయింది. తల వంచుకునే పొరపాటున కోపడ్డా నమ్మా ఏమీ అనుకోకు" అంది హృద యపూర్వకంగా "ఫరవాలేదు లెండి. అభిమానం ఉన్న చోటే కోపాలు ఉంటాయి. అంది కమల తృప్తిగా. ★

జ్యోతి


టాప్ స్టార్ ఉన్న
కప్పు ఏది ?
చూడండి, ఇక్కడ
చిక్కని, కమ్మని టీ ఉన్నది
చూడగానే తెలుసుకుంటారు దాని గొప్పదనం
రుచిచూడగానే గ్రహిస్తారు దాని కమ్మదనం
చిక్కదనపు పరీక్షలో లిప్టన్ టాప్‌స్టార్‌దే గెలుపు. చూడగానే తెలుస్తుంది దానిలోని ప్రత్యేకత. తాగగానే తెలుస్తుంది దానిలోని ఘాటైన రుచి.
500 గ్రా.,
250 గ్రా.,
100 గ్రా.లలో
దొరుకుతుంది.
LIPTON TOP STAR
లిప్టన్
టాప్ స్టార్
టీ
చిక్కదనంలో టాప్, కమ్మదనంలో టాప్
LIPTON

హెల్ప్! హెల్ప్



ఎస్.ఎస్. స్టీవెన్స్ హాంగ్‌కాంగ్ నుంచి బయలుదేరి రెండు రోజులవు తోంది కలకత్తా చేరాలంటే మరో మూడు రోజుల ప్రయాణం. పూర్తిగా పాసెంజర్ లైనర్ కాకపోవడంతో అందులో మూడువందల మంది ప్రయాణీకులకంటె ఎక్కువ లేరు. చాలా మట్టుకు సెలవల్లో ఇళ్ళకు వెడుతున్న లేబర్. మిగిలినవాళ్లు భారత దేశానికి విహారయాత్రకు వెడుతున్న టూరిస్టులు. ఫస్ట్‌క్లాస్ కాబిన్స్‌లో ప్రయాణం చేస్తున్నవారు. వీరి వినోదానికి నౌకలోనే అన్ని ఏర్పాట్లు ఉన్నాయి. లైబ్రరీ, బిలియర్డ్స్, స్లాట్‌మిషీన్స్ ఇవేకాక డ్యూటీఫ్రీబార్ వీటన్నిటినీ మించింది. కాప్టన్ మల్హోత్రా కాబిన్ దగ్గర్లోవున్న వి.ఐ.పి. డీలక్స్ కాబిన్ సాధారణంగా డబ్బు పుష్కలంగావుండి, హనీమూన్‌కి

జ్యోత్స్న-ఇలియాస్




వెళ్ళే కొత్త దంపతులు ఆ కాబిన్ అటాచ్‌డ్ బాత్ - వీటితో ఫైవ్‌స్టార్ రిజర్వు చేయించుకుంటుంటారు. ఏర్ హోటల్ సూట్‌కంటే ఘనంగా కండిషనర్, వీడియో, రిఫ్రిజిరేటర్, వుంటుంది. అయితే ఈసారి డీలక్స్

కాబిన్‌లో ప్రయాణం చేస్తున్నది హైదరాబాద్‌కు చెందిన బిజినెస్ మాగ్నెట్ సుందర్రావు, ఆయన పార్ట్‌నర్ దామోదర్. సాధారణంగా సుందర్రావు ఫ్లైయిట్‌లో తప్ప ప్రయాణం చెయ్యడు ఈసారి షిప్‌లో బయలుదేరడానికి కారణం ఆయనకి తీరిక ఎక్కువైకాదు. నెల్లాళ్ళ క్రితం ఆయన ఎక్స్‌పోర్టు కాంట్రాక్టు ఒకటి ఫైనలైజ్ చెయ్యడానికి హాంగ్‌కాంగ్ వెళ్ళి, అక్కడ జబ్బుపడ్డాడు. హఠాత్తుగా ఆయనకు గుండెపోటువచ్చి, అక్కడే హాస్పిటల్‌లో అడ్మిట్ కావలసి వచ్చింది. గత్యంతరంలేక, తన పార్ట్‌నర్ దామోదర్‌ని వెంటనే బయల్దేరి రమ్మని కేబుల్ ఇచ్చాడు. దామోదర్‌కి ఆయనకున్నంత బిజినెస్ అనుభవం లేదు. అందుకే నర్సింగ్ హోమ్‌లోనే ట్రీట్‌మెంట్ పొందుతూ, దామోదర్ చేత పనులన్నీ చేయించి, ఎక్స్‌పోర్ట్ కాంట్రాక్ట్ పత్రాలు పూర్తి చేయించుకున్నాడు. ఇదంతా జరిగేందుకు పదిరోజులుపట్టింది అప్పటికి ఆయన కొంచెం కోలుకొని, డిస్చార్జి చేయమని అడిగాడు. అయితే హై ఆల్టిట్యూడ్‌లో విమాన ప్రయాణం అపాయకరం కాబట్టి సముద్ర ప్రయాణమే చేయవలసిందని కార్డియాలజిస్ట్ చెప్పడంతో, ఇలా షిప్‌లో బయలుదేరక తప్పలేదు. ప్రయాణంలో ఎటువంటి ఇబ్బంది వుండకూడదని లగ్జరీ కాబిన్ బుక్ చేసుకున్నారు.

హాంగ్‌కాంగ్‌లో మిట్సుయీ కంపెనీవారి ఎక్స్‌పోర్ట్ ఆర్డరు సంపాదించగలిగినందుకు సుందర్రావుకి ఎంతో ఆనందంగావుంది. అనుకున్నప్రకారం ఆర్డర్ పూర్తి చేసేస్తే, కొన్ని కోట్ల రూపాయల ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ సంపాదించవచ్చు. అంతేకాదు.... తన ఎక్స్‌పోర్ట్ హౌజ్‌కి ఈ ఏడు ప్రభుత్వం తరపున అవార్డుకూడా వస్తుంది. కానీ, దామోదర్ మానసిక పరిస్థితి దీనికి విరుద్ధంగా వుంది. మనస్సులో చికాకుతోపాటు సుందర్రావుపట్ల ద్వేషం। సుందర్రావు ఉత్సాహంగా కాంట్రాక్టు విషయాలు మాట్లాడుతుంటే అతను పరధ్యాన్నంగా సమాధానం చెపుతున్నాడు. ఒక్కోసారి ఆలోచనల్లో మునిగిపోయి సుందర్రావు పలకరిస్తే ఉలిక్కిపడుతున్నాడు. ఏమిటంటే సముద్ర ప్రయాణం తనకు పడదని సర్దిచెప్పేస్తున్నాడు.

కానీ అసలు సంగతి.... అదికాదు.

హైదరాబాదు చేరుకోగానే హాంగ్‌కాంగ్ కాంట్రాక్టు పనులకోసం తమ కంపెనీకి రెడీక్యాష్ అవసరంవుంటుంది దానికోసం సుందర్రావు బాంక్ వాళ్ళని క్యాష్ స్టేట్‌మెంట్ అడుగుతాడు. ఇంకేముంది? అకౌంట్సులో తనుచేసిన గల్లంతు బయటపడతుంది. సుంద



్రావు విదేశాలకు వెళ్ళగానే షేర్ మార్కెట్‌లో స్పెక్యులేషన్‌కోసం తను బాంక్‌నుంచి తీసుకున్న అయిదు లక్షల గురించి ఏమని సంజాయిషీ ఇవ్వాలి? సుందర్రావుకి నిజం తెలిస్తే తనని నిలదీసి అడుగుతాడు. తను తప్పు ఒప్పుకొని క్షమించమని అడిగినా లెఖ్ఖచెయ్యకుండా తనతో పార్ట్‌నర్‌షిప్ రద్దు చేసుకుని తనమీద క్రిమినల్ కేసు పెడతాడు. అసలు తను సుందర్రావు పార్ట్‌నర్ అన్న పేరేగానీ నిజానికి అధికారాలన్నీ సుందర్రావువే. పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంటు ప్రకారంకూడా తనకు ఏటువంటి స్వాతంత్ర్యమూ లేదు. అసలు సుందర్రావుకి హార్ట్ఎటాక్ వచ్చిందని తెలిసినరోజు, ఇక అతను మరో మూడు నెలలదాకా తిరిగిరాడనీ, ఈలోగా తను షేర్స్‌లో పోగొట్టుకున్న డబ్బు సర్ది వేయవచ్చనీ అనుకున్నాడు. కానీ అలా జరగలేదు.

"సుందర్రావు చచ్చిపోతే తన సమస్యలన్నీ తీరిపోతాయి" అన్నది అతని మనస్సులో ఏనాటినుంచో వుంది. సుందర్రావుకి మరోసారి గుండెపోటు వచ్చి చచ్చిపోతాడేమోనన్న ఆలోచనే పదిరోజులుగా రోజూ దామోదరాన్ని ఊరడిస్తోంది. కానీ హాంగ్‌కాంగ్ నుంచి బయలుదేరినప్పటినుంచీ, మరో కొత్త ఆలోచన......

సుందర్రావుని చంపెయ్యాలి!

అవును. సుందర్రావు ఛస్తే తనకెటువంటి ఆటంకం వుండదు. కోట్లు విలువచేసే బిజినెస్‌కి ఏకైక యజమాని అవుతాడు తను. బిజినెస్‌లో సుందర్రావుకున్నంత తెలివితేటలూ పలుకుబడీ తనకు లేకపోయినా, తన పదిహేనేళ్ల అనుభవంతో ఎలాగోలాగ

పని నడిపించవచ్చు పయిగా తనఖర్చు లకి ఎవ్వరూ అడ్డుచెప్పేవారుండరు.... ఊహలో తేలిపోతున్నాడు దామోదర్.

....కానీ సుందర్రావుని చంపడ మెలా? షిప్ కలకత్తా చేరుకోకముందే ఈపని చేసెయ్యాలి. చాలా తెలివిగా ప్లాన్ వెయ్యాలి, ఎవరికీ తనమీద అనుమానం రాకుండా........

ఆలోచనల్లో మునిగిపోయిన దామో దర్ స్టీవర్డ్ తలుపు తడితే లేచివెళ్ళి తలుపు తెరిచాడు.

"లంచ్ ఆర్డర్ ఇస్తారా" అడిగా డతను ఆంగ్లంలో. సుందర్రావుకోసం డయట్ లంచ్, తనకు కాంటినెంటల్ లంచ్ ఆర్డర్ చేశాడు దామోదర్. స్టీవర్డ్ వెళ్ళాక, సోఫాలో కూర్చుని ఎకనామిక్ టైమ్స్ తిరుగేస్తున్న సుంద ర్రావుకేసి చూశాడు దామోదర్. అతని వయసు అరవై పయినే అయినా, మనిషి దృఢంగా వుంటాడు. జుట్టుకూడా ఏ మాత్రం నెరవలేదు. కానీ జబ్బుపడి వుండటంతో నీరసంగా వున్నాడు. ఈ వారం పదిరోజులనుంచీ, అన్నీ దామో దరే అందిస్తున్నాడు.


ఇటువంటి పరిస్థితిలో అతన్ని చంపడం ఏమంత కష్టంకాదు. కానీ ప్లాన్ గట్టిదయి వుండాలి.

ఆ రాత్రంతా దామోదర్ ఈ ఆలో చనతోనే గడిపాడు. ఎన్నో మార్గాలు ఆలోచించాడు. కానీ ఏదీ ప్రాక్టికల్‌గా కనిపించలేదు. ప్రతీ ప్లాన్‌లోనూ ఏదోలోపం.... పయిగా, ఏంచేసినా ఈ మూడురోజుల్లోనే చేయాలి.

మర్నాడు ప్రొద్దున్నే 5 గంటలకి దామోదర్‌ని తట్టి లేపాడు సుందర్రావు. "గుడ్ మార్నింగ్.... లేస్తావా, కాఫీ తాగి అలా డెక్ మీదకి వెళ్ళివద్దాం." సుందర్రావుకి మార్నింగ్ వాక్ అల వాటు. నౌకలో అది సాధ్యపడదు, పయిగాఇప్పుడు ఒంట్లోనీరసంగావుంది ఎంతో దూరం నడవలేడు.... వీల్ ఛైర్‌ని డెక్ రైలింగ్ దగ్గరగా ఆపి, రైలింగ్‌ని ఆనుకుని నిలబడ్డాడు దామో దర్. సుందర్రావు అలాగే కూర్చుని సూర్యోదయం చూస్తున్నాడు. ఎంతో ప్రశాంతంగా వుంది వాతావరణం. సముద్రం మీదుగా వస్తున్న తేమతో కూడిన గాలి వెచ్చగా మొహానికి తగు లుతోంది. దామోదర్ రైలింగ్ మీదుగా కిందికి తొంగిచూశాడు........ ఎంత కాదన్నా నీటిమట్టం ముప్ఫై అడుగుల దూరంలో ఉంది.

చుట్టూ ఎవ్వరూలేని సమయం చూసి సుందర్రావుని సముద్రంలోకి తోసేస్తే? ప్చ్.... లాభంలేదు. ఈ ప్లాన్లోకూడా లోపాలున్నాయి. ఉన్నట్టుండి సుంద ర్రావు కనిపించకపోతే ఎవరికైనా అను మానం వస్తుంది. పైగా సుందర్రావు కేకలు ఎవరికైనా వినబడవచ్చు


లిమ్కా పానం బలే మజా
కారణాలెన్నో ఉన్నాయి తెలుసా



లిమ్కాలో నాకు విటమిన్ సి లభిస్తుంది.

నిమ్మకాయ కమ్మదనం, జిల్లనే తియ్యని రుచి వుంటాయి.

ఐసోటానిక్ లవణాలు నా దాహం తీరుస్తాయి.



క్రిమిరహితమైన లిమ్కా నా ఆరోగ్యాన్ని పాడవనివ్వదు.

చల్లని లిమ్కా నా మనస్సుకి ఆహ్లాదం కల్గిస్తుంది.

దామోదర్ నిలబడివున్న స్థలానికి పదిగజాల దూరంలో రైలింగ్ నాను కుని ఒక యూరోపియన్ నిలబడి పైప్ కాల్చుకుంటున్నాడు. గత రెండు రోజులుగా అతను అదే స్థలంలో అలాగే నిలబడి వుండడం దామోదరంకి గుర్తు ఉంది. కొందరు యూరోపియన్లు అంతే తమ అలవాట్లు నియమంగా పాటిస్తారు.

ఆ మర్నాడు కూడా ఆ యూరోపియన్ ఇదే సమయానికి ఇలాగే వచ్చి నిలబడతాడా?

దామోదర్ మనస్సులో మరో ప్లాన్! అతని పెదాలమీద చిరునవ్వు మెదిలింది.... ఈ ప్లాన్ బావుంది. కానీ ఇందులో రిస్క్ చాలావుంది. ఆ యూరోపియన్ మర్నాడు కూడా ఇలాగే వచ్చి నిలబడితేనే తన ప్లాన్ విజయవంతం అవుతుంది. అదే రిస్క్!.... అయినా తను రిస్క్ తీసుకోకపోతే ఎలా? ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. తన ప్లాన్ గురించి దామోదర్ మరికొంత ఆలోచించాడు. ఆలోచించినకొద్దీ అది మరింత నచ్చింది. ఈ రెండు రోజులుగా చూస్తున్నది కదా, ఆ యూరోపియన్ తప్ప ఆ సమయంలో మరెవ్వరూ డెక్ పైకిరారు. ఎవరొచ్చినా రాకపోయినా యూరోపియన్ తప్పకుండా వస్తాడు. అతని కంటె ముందు రేపు తను సుందర్రావుని అక్కడికి తీసుకురావాలి!

సుందర్రావుకేసి జాలిగా చూశాడు దామోదర్. గుండెజబ్బుమనిషి బతికినా ఇంకెన్నాళ్ళు? అయినా జీవితంలో అతను అనుభవించని సుఖం ఏముందనీ, డబ్బు సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకుని పెళ్ళికూడా చేసుకోలేదు. కాబట్టి అటువంటిబంధాలూ, బాధ్యతలూ కూడా లేవు. సుందర్రావుని చంపాలనుకోవడంలో తప్పేమీ లేదనిపించింది దామోదర్ కి.

o o o

ఆరోజు రాత్రి త్వరగానే భోజనం పూర్తి చేశారిద్దరూ, సుందర్రావు చదరంగం ఆడదామంటే తనకంతగా ఆసక్తి లేకపోయినా, అతని చివరి కోరిక ఎందుకు కాదనాలని పించింది ఒప్పుకున్నాడు దామోదర్. ఆటలో రెండుసార్లు సుందర్రావుకి "చెక్" చెప్పాడు. సుందర్రావు తెలివిగా తప్పించుకుంటూ, "ఆట అంత సులభంగా అయిపోతుందా? పూర్తిగా ప్లాన్ చేసుకోకుండా చెక్ అంటావెందుకూ?" అన్నాడు నవ్వుతూ.

"ఈ సారి నా ప్లాన్ కు తిరుగుండదు చూస్తూ ఉండండి" అన్నాడు దామోదర్ వస్తున్న కోపాన్ని దిగమింగుతూ....తను కోపానికి తావివ్వకూడదు. కోపం వస్తే ప్లాన్ దెబ్బతింటుంది....చెస్ బోర్డుమీద పావుల్ని పరిశీలనగా చూశాడు దామోదర్. తన పథకం అతనికి తెలియకుండా



లయన్ స్టైల్



ఊర్వశీయన్ స్టైల్

వుండాలని అంతకు ముందు చెక్ చెప్పిన నైట్‌ని వెనక్కి జరిపాడు. సుందర్రావు అఫెన్స్‌లోకి దిగాడు. వరసగా రెండు బిషప్స్‌ని కాజేశాడు. కానీ దామోదర్ నైట్ సపోర్టుతో క్వీన్‌ని ముందుకు జరిపి రూక్‌తో చెక్ అండ్ మేట్ చేశాడు. ఇక తప్పించుకోవడానికి అవకాశం లేదని సుందర్రావుకి తెలిసిపోయింది.

"వెరీగుడ్" అంటూ ముందుకు వంగి దామోదర్ వీపు తట్టి లేచి నిల నిలబడ్డాడు.

"ఇహ పడుతుందాం, మరో రెండు రోజుల వరకూ మనకి బోర్ తప్పదు" అన్నాడు సుందర్రావు కాస్సేపాగి.

'మరో పది గంటలే. ఆ తరువాత నీ కెటువంటి బోర్డమ్ వుండదులే' అనుకున్నాడు దామోదర్ మనస్సులో.

○ ○ ○

"దామోదర్"

"ఆఁ" సుందర్రావు పిలుపుకి వెంటనే సమాధాన మిచ్చాడు దామోదర్, అతను మెలకువగానే వున్నాడు.

"టైం ఎంతయింది?"

"నాలుగుంపావు" అన్నాడు దామోదర్.... ఫర్వలేదు. తను ఊహించినట్టే లేచాడు సుందర్రావు.

"లైట్లు అన్ చేస్తావా, బాత్రూంకి వెళ్ళివస్తా"

ఇదికూడా ప్లాన్‌లో ఊహించినదే!.... లైటు వేశాడు దామోదర్, స్లిప్పర్స్ వేసుకొని సుందర్రావు బాత్ రూంకేసి వెళ్తుంటే, చప్పుడు చెయ్యకుండా దామోదర్ అతని వెనకాలే వెళ్ళాడు. బాత్‌రూంలోకెళ్ళి తలుపువేసుకుందామని వెనక్కితిరిగిన సుందర్రావు, దామోదార్ తనవెనకే వుండడంచూసి

ఉలిక్కిపడ్డాడు, అతనింకా తేరుకోక ముందే దామోదర్ అతన్ని తోసుకుంటూ బాత్రూంలోకి వెళ్ళి తలుపు గడియ వేసేశాడు. సుందర్రావు మొహంలో ఆశ్చర్యంతోపాటు కోపం

"వాట్ డూ యు థింక్ యు ఆర్ డూయింగ్?"— సుందర్రావు గట్టిగా అరిచాడు. దామోదర్ సమాధానం చెప్పలేదు. సుందర్రావుని బాత్ టబ్ వైపుకి తోశాడు బాత్టబ్లో అదివరకే నీళ్లనింపి పెట్టాడు, సుందర్రావుకి విషయం అర్థమైవుండాలి. మళ్లా తనని బాత్టబ్ వైపుకి తోసేందుకు ముందుకు వస్తున్న దామోదర్ని బలమంతా ఉపయోగించి వెనక్కి నెట్టేశాడు. సుందర్రావుకి అంతబలం వుంటుందని ఊహించని దామోదర్ ఆశ్చర్యపోయాడు అతను తేరుకునే లోగా, పిడికిలి బిగించి డొక్కలో బలంగా గుద్దాడు సుందర్రావు. బాధగా మూలిగి, వాష్బేసిన్ మీద తూలిపడ్డాడు దామోదర్. అతనికి రోషం పొడుచుకు వచ్చింది! ముసలివాడు, వయిగా జబ్బు మనిషి, తనని పడేస్తాడా?.... కానీ తను కోపం తెచ్చుకోకూడదు, కోపానికి తావిస్తే ప్లాన్ దెబ్బతింటుంది. .... దామోదర్ వెంటనే లేచి నిలబడ్డాడు. సుందర్రావు బాత్రూం తలుపు గడియ తీస్తున్నాడు. అతన్ని బయటకు వెళ్లనివ్వకూడదు. కాబిన్లోకి వెళ్ళి రూం సర్వీస్ బెల్ నొక్కితే క్షణంలో బట్లర్ వచ్చేస్తాడు. ఓ.... ఒక్క ఉదుటున వెళ్లి సుందర్రావుని బలంగా వెనక్కిలాగి, మెడమీద కరాటె స్ట్రోక్ లాంటిది ఇచ్చాడు అతని కుడిచెయ్యి వెలితిప్పి పట్టుకొని బాత్టబ్ వైపుకి బలవంతంగా నడిపించాడు. దామోదర్ చెయ్యాలనుకుంటున్నదేమిటో సుందర్రావుకి పూర్తిగా అర్థమయిపోయింది.

"ప్లీజ్, దామోదార్! వదులు.... నీకేం కావాలో చెప్పు" సుందర్రావు ప్రాధేయపడుతున్నా లెక్క చేయలేదు దామోదర్, అతని ప్లాన్లో మనస్సు మార్చుకునే ప్రశక్తే లేదు.


చేతని మరింతగా మెలివేసి పట్టుకుని, సుందర్రావుని బాత్ టబ్లోకి తోసేశాడు. బాత్టబ్లో బోర్లాపడి, లేవడానికి ప్రయత్నిస్తున్న సుందర్రావుని లేవనివ్వకుండా వీపు మీద కాలు పెట్టి నొక్కి నిలబడ్డాడు ఊపిరాడక సుందర్రావు నోట్లోంచి రెండు నిముషాలవరకు నీటి బుడగలు వచ్చి, క్రమక్రమంగా ఆగిపోయాయి. దామోదర్ సుందర్రావు వీపు మీద నించి నెమ్మదిగా కాలు తీశాడు. నుదిటిమీది చెమట తుడుచుకుంటూ, తరువాత చెయ్యవలసిన పని గురించి ఆలోచించసాగాడు. .... బాత్టబ్లో నిర్జీవంగా పడివున్న సుందర్రావు శరీరాన్ని బయటకి తీసి

నైట్ కోట్ విప్పేశాడు. కాబిన్‌లో శ్శి సుందర్రావు సూట్ కేసులోంచి మరో నైట్ కోట్, టవల్ తీసికొచ్చి, సుంద ర్రావుని తుడిచి, నైట్ కోట్‌ని తొడి గాడు అతన్ని ఈడ్చుకుంటూ కాబి న్లోకి తీసుకొచ్చి అక్కడేఉన్న వీల్ ఛైర్‌లో కూర్చోపెట్టాడు. సుందర్రావు మొహంలో అతను చనిపోతున్నప్పుడు అనుభవించిన బాధ వికృతంగా అలాగే వుండిపోయింది. తల ఒక పక్కకి వాలిపోయింది. దామోదర్‌కి ఇది నచ్చ లేదు. దివాన్ మీద వున్న చిన్నకుషన్ తెచ్చి తల కిందగా అమర్చాడు. తువ్వా లుతో సుందర్రావు మొహం, తల మళ్ళీ తుడిచి, జుట్టు బ్రష్ చేశాడు. కళ్ళజోడు పెట్టి కొంచెం వెనక్కి జరిగి, తన పనితనం పరిశీలించుకు న్నాడు..........ఫరవా లేదు. క్యాజువ ల్‌గా చూస్తే, సుందర్రావు కూర్చో వడం అసహజంగా ఏమిలేదు.... దారిలో ఎవరూ పలకరించకుండా ఉండాలి..... టైం చూసుకున్నాడు దామోదర్ 5 గంటలు.... వెంటనే డెక్ పైకి వెళ్ళిపోవడ మంచిది. లేకపోతే ఆ యూరోపియన్ తనకంటే ముందు అక్కడికి చేరుకోవచ్చు.... గబగబా, వీల్ ఛెయిర్ తోసుకుంటూ బయటకు నడిచాడు దామోదర్. కాస్త ఆగి తన జుట్టు బట్టలు సవరించుకొని ముందుకు కదిలాడు. పాసేజ్‌తో ఎవ్వరూ కనిపిం చలేదు. డెక్ చేరుకునే వరకూ ఎవరూ ఎదురవకపోతే— ఇక తన ప్లాన్ సక్సెస్ అయినట్టే.


"గుడ్ మార్నింగ్ మిస్టర్ దామో దర్"— కెప్టెన్ మల్హోత్రా వెనకనించి పలకరించాడు. అతను తన వెనకనించి రావడం దామోదర్ గమనించలేదు, అతని గుండె వేగంగా కొట్టుకుం టోంది.

కెప్టేన్ మాల్హోత్ర సుందర్రావుని పలకరిస్తాడా?".... ఆ అవకాశంఇవ్వ కుండా తను వేగంగా నడిచి వెళ్ళిపోతే ....వద్దు .... ఉన్నట్టుండి తన నడక వేగం పెంచితే అతనికి అనుమానం వస్తుంది.వయిగా సుందర్రావు తలకుదు పుకి పక్కకి ఒరిగిపోవచ్చు.....ఊపిరి బిగపట్టి వెనక్కి తిరిగి మాల్హోత్రాని గ్రీట్ చేశాడు దామోదర్.

"గుడ్ మార్నింగ్ సుందర్రావు గారు! హౌ ఆర్ యు టుడే?" అని, సమాధానం కోసం ఎదురు చూడకుండా ముందుకు సాగిపోయాడు మాల్హోత్రా దామోదర్ తేలిగ్గా ఊపిరి పీల్చుకు న్నాడు.... గండం తప్పింది..... డెక్ చేరుకునేవరకు దారిలో మరెవ్వరూ కనబడలేదు. నేల తుడుస్తున్న సైలర్స్ ఇద్దరూ మర్యాదగా పక్కకు జరిగి దారి



తేనెపట్టుస్టైల్



యిచ్చారు. వాళ్లు సుందర్రావు కేసి చూడలేదు. డెక్‌పయిన దామోదర్ ఊహించినట్టు ఎవరూలేరు.... వీల్ చెయిర్ రైలింగ్ దగ్గర ఆపి, టైం చూసుకున్నాడు. 5.05.... అంటే, మరో అయిదారు నిముషాల్లో యూరోపియన్ వచ్చేస్తాను అతనికి సుందర్రావు వీపు మాత్రమే కనిపిస్తుంది.

సూర్యుడు ఉదయిస్తున్నాడు. సముద్రం నిర్మలంగా ఉంది.... సుందర్రావు మృతదేహం ప్రక్కనే, దామోదర్ యూరోపియన్ కోసం అసహనంగా ఎదురుచూస్తున్నాడు. రోజూ వచ్చేవాడు ఇవాళ యింకా ఎందుకు రాలేదు?

అతను ఒకవేళ రాకపోతే?

ఏం చెయ్యాలో దామోదర్‌కి తోచడం లేదు.... ఆ యూరోపియన్ తన ట్రంప్ కార్డ్. అతను రాకపోతే తన ప్లాన్ ఫలించదు. ఆలోచిస్తున్న కొద్దీ మతిపోతోంది దామోదర్‌కి.

అంతలో ఎదురుచూసిన యూరోపియన్ రానేవచ్చాడు!

హమ్మయ్య! అదృష్టం అంటే యిలా ఉండాలి— అన్నీ అనుకున్నట్టే జరుగుతున్నాయి.

ఇక క్లైయిమాక్స్!

యూరోపియన్ దామోదర్‌ని చూసి వేవ్ చేశాడు. దామోదర్ చిరునవ్వు తెచ్చిపెట్టుకుంటూ చేయూపాడు,

గుడ్! ఇదికూడా, తను ఊహించినట్టే జరుగుతోంది. తను ఆశించినట్టే యూరోపియన్ తనకు పదిహేను ఇరవై గజాల దూరంలో నిల

బద్దాడు. ఇప్పుడు తను చెయ్యవలసిందల్లా, అతను మరోవైపు చూస్తున్నపుడు సుందర్రావు శరీరాన్ని సముద్రంలోకి తోసేసి, వెంటనేగట్టిగా అరుస్తూ తనుకూడా సముద్రంలోకి దూకెయ్యటం ప్రమాదవశాత్తూ సుందర్రావు సముద్రంలో పడిపోయాడనీ, అతన్ని పట్టుకోబోయి తనుకూడా సముద్రంలో పడ్డాననీ, యూరోపియన్ అనుకొని, నౌక గార్డ్‌ని పిలుస్తాడు. వాళ్ళు నౌకఆపి-లైఫ్ బోట్స్ సాయంతో తనని రక్షిస్తారు. అంతవరకూ, ఎలాగోలాగ తను ఈతకొడుతూ వుండాలి, ఫరవాలేదు, స్విమ్మింగ్‌లో తనకామాత్రం ప్రావీణ్యం వుంది .... సుందర్రావు కోసం గాలిస్తే అతని శవం దొరకుతుంది. జబ్బుమనిషి, ఈదలేక మునిగిపోయాడని అనుకుంటారు. ఎవరికైనా అనుమానం వచ్చిపోస్టుమార్టమ్ చేయించినా, 'డెత్ డ్యూటు డ్రౌనింగ్' అన్న రిపోర్టు వస్తుంది..... కాప్టన్ మల్హోత్రా, యూరోపియన్ సుందర్రావుని వీల్ ఛైర్‌లో కూర్చుని వుండగా చూసారు కాబట్టి ఎవరికీ అనుమానం రాదు.... ఇంతమంచి ప్లాన్ తట్టినందుకు తనని తానేఅభినందించుకున్నాడు. దామోదర్ ఇక తన ప్లాన్ సక్సెస్ అయినట్టే!.... సుందర్రావు బెడద తనకింక వుండదు.

యూరోపియన్ వైపు కొలుస్తూ, రైలింగ్ మీద మోచేతులు ఆనించి పరధ్యానంగా ఎటో చూస్తూనిలుచున్నాడు.

ఇదే దామోదర్ ఎదురు చూసిన తరుణం.

అతనిక ఆలశ్యం చెయ్యలేదు. వెంటనే సుందర్రావు చేయి తనభుజం మీదుగా వేసుకుని, అతని శరీరాన్ని రైలింగ్ మీదనుంచి సముద్రంలోకి తోసేశాడు. క్షణంకూడా ఆలస్యంచెయ్యకుండా తను సముద్రంలోకి దూకేస్తూ, హెల్ప్! హెల్ప్! అంటూ బిగ్గరగా అరవసాగాడు.

ముప్పయి అడుగుల ఎత్తునుంచి దూకడంతో, దామోదర్ ముందు సముద్రంలో మునిగి, ఈదుకుంటూ పైకితేలాడు. ఊపిరి పీల్చుకొని, హెల్ప్ హెల్ప్ అని మళ్లా అరిచాడు. నౌకవేగంగా ముందుకు సాగిపోతుంది. నౌకతోపాటు ఈదటానికి ప్రయత్నిస్తున్నాడు. దామోదర్ .... ఈపాటికి యూరోపియన్ నౌక గార్డ్సుని పిలిచి వుండాలి.... తను మరో పదినిముషాలు ఇలా ఈదగలిగించాలి: వాళ్లు లైఫ్ బోట్స్‌తో వచ్చి తనని రక్షిస్తారు.... నౌకముందుకు సాగిపోతూనే వుంది. ఇటు దామోదర్ ఈదలేక పోతున్నాడు, అతనికీ, నౌకకీ మధ్య దూరం పెరిగిపోతోంది.

ఇండియా
ఓ ఇండియా!!

కురుస్తోన్న చలి చినుకుల్లో
మెరుస్తోన్న చిరు జ్వాలలు।
దీపిస్తోన్న లేయెండ చితుకుల్లో
హసిస్తోన్న తుహిన కీలలు।

కొండ గుండెల చాటునుంచి
అడివి కండల చోటునుంచి
ఎక్కుపెట్టిన ఆయుధాల తహతహ।
సిరల్లో
ధమనుల్లో
పోటెత్తిన నెత్తురు సంద్రాలు।
కాశ్మీరం జడకొప్పు
అదిగా
కన్యాకుమారి పాద మంజీరాలు
తుదిగా
సమ సమాజానంద సంబరాల
జాతర సందడికోసం
ఆశగా
ఆబగా
కోటానుకోట్ల నయనాల నిర్నిమేష
నిరీక్షణ।
అహర్నిశలూ అంతులేని ప్రతీక్షణ,

-పడాల రాములు-

బాస్టర్డ్స్! ఎంతకీ రారేమిటి?


"హెల్ప్".... గొంతు చించుకొని మరోసారి అరిచాడు దామోదర్. అప్పటికే నౌక అతనికి రెండు ఫర్లాంగుల దూరం వెళ్ళిపోయింది. అతని అరుపులు ఎవ్వరూ వినిపించుకోలేదు.

డెక్ మీద యూరోపియన్ అలాగే నిలబడి సిగార్ కాలుస్తూ, ఎటో చూస్తున్నాడు. అంతలో అతని భార్య అతని కోసం వచ్చింది. సైగచేసి, టీతాగడానికి రాలేదేమని అడిగింది. సూర్యోదయం చూస్తూ వుండిపోయాననీ, ప్రకృతి ఎంత ప్రశాంతంగా వుందో చూడమనీ, అతనుకూడా సైగలలో చెప్పాడు, ఆమె నవ్వుతూ వచ్చి అతని పక్కనే నిలబడింది.

వాళ్ళిద్దరూ పుట్టుకతోనే మూగవాళ్లు... చెవిటివాళ్లు.

★ ★ ★

శ్రీ శ్రీ పదబంధ ప్రహేళిక-6



ఆధారాలు

అడ్డము

1. మాయంటుంది సినీమాపాట, 3. గుర్రం కాగలదా? 5. ఒక సాధువు, 7. పగులు, 8. 24 గంటలు, 10. –తనం హర్షించరానిది. 11. ఇంగ్లిష్ నెలలు, 12. అశకు హద్దు, 14. కోటవాకిలి, 16. ఒకమాదిరి నేల, 18. చూ. 24 అడ్డం, 20. నీరు, 21. –బడ్జెట్ ఏ నాటికో? 22. ఎరుపురంగులో ఏ ఊరు? 24. 18 అడ్డం, మృత్యుమాతలు, 25. దేవతలు సేవించేది, 27 పూర్వ కాలపు రేడియో 23. కానడం అగ్నిలక్షణ౦.

నిలువు

1. సువాసగల ఇంటిపేరు, 2. 5 అరుపు. 3. రాజభవనం. 4. ఆడు వారు హరిశ్చంద్రులు కారు. 6 మిత్రలాభంలో పాత్ర. 7. దారిద్ర్యపు తిరుగుబాటులో చీరులో ఈగ, 9. 8. తిరుగుబాటు, 11. శరీరం, 13, గోళం అసభ్యం, 15. మనస్సుకి లేదంటారు, 16. మెహర్బానికి సోదరుడా? 17. చిన్నసభ, 18. బతికుంటే తినవచ్చు, 19. తలలేని రంగు, 20. చాలా పెద్ద సంఖ్య, 23. రాజకీయవేత్తలుమార్చేవి, 24. కరక్కాయ- ఇప్పుడు దొరకదు, 26. దినదిన ప్రవర్ధమానమవుతున్నది

అడ్డము

2 డాక్టరు 5 కరుకులు 7 జగడము 9 మడి 11 యమ 12 పని 13 గుబురు 15 రవి 17. జైలా 18 చుక్క 19 పరే 21 మునులు 23 విరి 24 పోత 26 నిరా 27 రమారమి 29 ఇంద్రజిత్తు 30 తిప్పట

నిలువు

1, తారుమని 2 డాలు 3 రుజ 4 పడమర 6 కుడి 8 గయ 10 అంబు 12 వలస 13 గులాము 14 రుచులు 16 విస్తరి 20 రేపో మాపో 22 నుడి 23 విరాజిల్లు 25 తర 26 నిద్ర 28 మితి 29 ఇంట

విజేత

ఎస్. గోపాల్ విశాఖపట్నం.

పజిల్సు మాకు చేరవలసిన ఆఖరుతేదీ ప్రతినెలా 25 తా॥

విజ్ఞాన ప్రపంచం

'అజిత్'


వంద సంవత్సరాల

డామింగో వాస్టినో బ్రెజిల్ దేశస్థుడు. సేద్యం అతని వృత్తి. రకరకాల పంటలు పండించి ప్లాన్‌టేషన్స్ మీద లక్షల ఆస్తి సంపాదించి 1873లో చచ్చి పోయాడు. డామింగోకి సంతానంలేదు. కానీ సోదరి సోదరులు ఎనిమిది మంది ఉన్నారు. కానీ వారెవరికీ తన ఆస్తిని యివ్వలేదు డామిగో. అంతే కాక అతను చేసిన అతి చిత్రమైన పని తన మొత్తం ఆస్తి వంద సంవత్సరాలదాకా ఎవరికీ దక్కకూడదని, అప్పటి వరకూ అది గవర్నమెంట్ ఎగ్రికల్చర్స్ ద్వారా రకరకాలుగా పెరగాలని ఆకారాత్వాత ఆపెరిగిన ఆస్థి తన కుటుంబంలోని ప్రతివారసుడికీ దక్కాలని.

గవర్నమెంటు చేతిలో డామింగో ఆస్థి పెరిగి యిప్పుడు 12 బిలియన్ డాలర్స్ అయింది. యీమొత్తం కేసుని ప్రభుత్వం ఓజడ్జిగారికి అప్పగించింది. ఆయన అతికష్టంమీద, ఎన్నో పరిశోధనల తర్వాత 16000 పేజీల తీర్పు తయారుచేసాడు.

డామింగో సోదరీ సోదరులు ఎనిమిది మందీ చనిపోతూ తమ కుటుంబ వారసత్వాన్ని మరో178 మందికి విస్తరింపచేశారు. వాళ్లు మరికొందరికి, యిప్పుడు కనీసం 400మంది వారసులకి యీఆస్థిచెందాలని అంచనా. 4000మంది పంచుకున్నా ఒక్కొక్కరికీ మూడు కోట్లరూపాయల ఆస్థి వస్తుందట డామింగో యింటిపేరైన కొరియ్యని నామాంతరం చెందిన ప్రకారం కొరియస్ అనికూడా పిలవ వచ్చుట దీనితో మరింతగందరగోళం తలెత్తింది. ఆ యింటిపేరున్న వాళ్లు, లేనివాళ్లు చాలామంది వాటాకొస్తున్నారు. జోస్ సిసిలో బిగ్లియా అనే లాయరు యీ వంశాన్నిదానికి సంబంధించిన పేర్లని, వంశ వృక్షపు జనన మరణ, వివా

ఆస్థితెచ్చినతంటా



హాది రికార్డులని పోగుచేసాడు. యిప్పుడు వారసత్వం నిర్ణయించటంలో అతని మాటవేదం. అతనికి యీ కేసు తప్ప మరో ప్రాక్టీస్ లేదు. రోజూ యిరవై మంది కొత్తక్లయింట్స్ గత నాలుగేళ్లుగా అతని దగ్గరకు వస్తున్నారు. ఫోన్ కాల్స్ లెక్కే లేదు. అతని యిల్లంతా యీ కేసు రికార్డులే. రోజుకి 17 గంటలు పనిచేస్తూ విసిగిపోతున్నాడు. అతనికి యీ కేసు మీద 900 మిలియన్ డాలర్లు ఆదాయం వస్తుందని అంచనా. ఎవరు వాటాకి వచ్చినా అతను కొద్ది గంటల్లో వారిభవిష త్తు తేల్చేస్తాను. అంతటి ఆధారాలున్నాయి అతని దగ్గిర. డామింగో ఆస్తి చాలా భాగం భూమిరూపంలో ఉంది. అందులో 40000 హెక్టర్లు అడివి. అందులో జలపాతం కూడా వున్నాయి. అక్కడవో హైడ్రోజన్ ప్లాంటు నెలకొల్పాలని పభుత్వం ఆశ.

ఎవరి ఆశలు ఎలా ఉన్న అందరిని గందరగోళ పరచి చచ్చిపోయిన వందేళ్ళ తర్వాత కూడా చిరంజీవిగా [illegible]లామణి అవుతున్న అదృష్టవంతుడు, డామింగో.

యీ కేస్ వ్యవహారంలో మరో మేధావి వో అంకెల విచిత్రం అందరికి పనికొచ్చేలా వెల్లడించాడు. అది మీరిప్పుడు 100,000 ఆదాచేసి వాడుకలో ఉన్న 16 - వడ్డికి వదిలేస్తే అది వందేళ్ళ గడిచాక మీవారసులకి 25000,0000 విధిలా నూరి మీచేతికి అందుతుంది. వోపికుంటే మనమూ ప్రయత్నించవచ్చు.

డామింగ్ ఆస్తి పంపకం విషయం యింతవరకు తేలలేదు. ఎప్పుడు తేల తుందో తెలియదు అయినా ఆ వడ్డి పెరుగుతూనే వుంది

ప్రణయ వీచికలు

మూలం : బార్బరా కార్ట్‌లాండ్

స్వేచ్ఛానువాదం : భూసిరెడ్డి సీతాదేవి

(జరిగిన కథ)

హార్వే చేతిలో సీత దెబ్బ తినకుండా కాపాడింది షిప్ డాక్టర్. సీతకి ఇరుకుగది బాధ తప్పించి మంచి గది నొకటి కేటాయించి హార్వేకి అయిష్టమైనా ఆమె గాయాల్ని పరీక్షించాడు - తర్వాత ఆమెకి తెలిసింది. డాక్టర్ని పంపింది ఆ అజ్ఞాత ప్రియుడేనని. - అతనేవచ్చి పలకరించాడు)

-ఇక చదవండి-

"ఈ రోజు ఉదయంనుంచీ-మీగురించే ఆలోచిస్తున్నాను పొద్దుట మీ కోసం ఇక్కడ వెదికాను."

అతనికి నవ్వొచ్చింది.


"నేనేం వస్తువునా వెదికితే దొరకడానికి" అతని కంఠం తమాషాగా ధ్వనించింది.

సీత కళ్లు టపటప లాడిస్తూ అతన్ని చూసింది.

అతనిలో ఏదో మార్పు ఉన్నట్టు గమనించింది. కొద్ది క్షణాల తర్వాత గాని ఆ మార్పుకు కారణం అతను నిన్నటిలా టర్బన్ కట్టుకోక పోవడం అని తోచలేదు.

"ఎలా ఉన్నావ్?"

"మీరేనా డాక్టర్‌గార్ని పంపించారు? నా క్యాబిన్ మార్పించినందుకు మీకు నా కృతజ్ఞతలు." ఉప్పొంగుతున్న ఉత్సాహంలో మునిగిపోతూ అన్నది సీత.



"నేను ఆ ఏర్పాటు చేశానని ఎందుకనుకొంటున్నావ్?"

"మీకంటే నా గురించి ఆలోచించే వాళ్లు ఇంకెవరూ లేరు. మీకు నేను జీవితమంతా ఋణపడి ఉంటాను."

"అతంత పెద్ద మాటలెందుకు!"

అతను మాట్లాడుతున్నాడు.

సీత అతని ముఖంలోకి చూస్తున్నది.

మసక చీకటిలో అతని ముఖంలోని భావాలు స్పష్టంగా కన్పించడంలేదు. అయినా అతను తనవైపు జాలిగా చూస్తున్నట్టుగా తోచింది సీతకు.

"నేను ఇక్కడ ఉంటాననీ, మీకోసం ఎదురు చూస్తున్నాననీ మీకు తెలిసిందా?"

"తెలిసింది. ఇందరి మధ్యలో తిరగడానికి సిగ్గుపడుతున్నావని కూడా తెలిసింది?"

"నిజమే, కాని మీకివన్ని ఎలా తెలిశాయి?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

"నేను నీ గురించి ఆలోచించాను. నువ్వు ఏమేమి ఆలోచిస్తున్నావో తెలుసుకోవడానికి ప్రయత్నించాను"

"అలా తెలుసు కోవడం సంభవమా?"

"సంభవమే కాని అలా తెలుసుకునే శక్తిని సంపాదించడానికి ట్రైనింగ్ అవసరం"

సీత రెండు అరచేతుల్నీ దగ్గరకు చేర్చుకొని చూడసాగింది. ఆమెకు ఎలాగో ఉన్నది. చేతులు ఎలా పెట్టుకోవాలో, ఎలా అతని ముందు కూర్చోవాలో తెలియనట్టుగా ఇబ్బంది పడసాగింది.

అంటే అతను తను చెప్పకుండానే తన ఆలోచనలన్నీ తెలుసుకోగలడాట

"నీ మాటలు రహస్యమయంగా ఉన్నాయి. నువ్వు కూడా మిస్టీరియస్‌గా ఉన్నావు నువ్వు ఎవరో నాకు తెలియదు. నీపేరు తెలియదు. అయినా నీ గురించి ఆలోచించకుండా ఉండలేక పోతున్నాను." ఈ మాటలు అంటున్నప్పుడు సీత చంపలు కెంపు రంగును పులుము కొన్నాయి.

అతను అదోలా నవ్వాడు.

"నువ్వు నన్ను రెండుసార్లు రక్షించావు. ఒకసారి ఆత్మహత్య నుంచి కాపాడావు. రెండోసారి మా బాబాయి దెబ్బల నుంచి తప్పించావు" ఆ కంఠంలో ఏదో గర గర లాడింది.

"ఇకపై మీ బాబాయి నిన్ను కొట్టడు."

అతను చిరునవ్వు నవ్వాడు.

ఆ నవ్వు కూడా ఆమెకు రహస్య మయంగా తోచింది.

"అవన్నీ వదిలేయ్ ఆ విషయాల గురించి ఆలోచించి బుర్ర పాడుచేసుకోకు."

ఆమె అతని ముఖం లోకి చూస్తూ ఉండి పోయింది.

"ఇప్పుడు నువ్వు సంతోషంగా ఉన్నావని నేను అనుకుంటున్నాను. మీ బాబాయి అంటే ఇంతకు ముందులా భయపడటంలేదని కూడా అనుకుంటున్నాను"

"అవును మానాన్న ఇండియా గురించి ఏవో విషయాలు చెప్పాడు ఇండియా ఎంత త్వరగా చూస్తానా అనే ఆరాటం తప్ప, బాధల గురించి ఆలోచించడం లేదు. మా నాన్నకు ఇండియా అంటే ఇష్టం ఆదే నాకూ ఇష్టం" అన్నది చిన్నపిల్లల ధోరణిలో.

"అవును నేను కోరుకునేది కూడా ఆదే నువ్వు అక్కడ ఆనందంగా గడపాలి. అంతేకాదు. హిందువుల ఫిలాసఫీ తెలుసు కోవడానికి ప్రయత్నించాలి. ఇటీజ్ రియల్లీ థ్రిల్లింగ్ నీకు ఇంతకు ముందు తెలియని ఒక అలౌకిక ఆనందాన్ని అనుభవిస్తావని నా నమ్మకం."

"అక్కడ.... అదే.... ఆ దేశంలో నువ్వు కనిపిస్తావు కదూ?" ఉద్వేగంగా అడిగింది.

"మనం కలుసుకుంటాం," సాలోచనగా అన్నాడు.

"ఎప్పుడు? ఎక్కడ?" ఆత్రుతగా అడిగింది.

"అది మన కర్మకు వదిలేద్దాం. ఏ సంఘటనా కాకతాళీయంగా రాదు. దాని వెనం ఒక దైవిక నిర్ణయం ఉంటుంది. ప్రతీ సంఘటనా, ముందే మన జీవితంలో నిర్ధారించి పడి ఉంటుంది. అందుకే హిందువులు శివుని ఆజ్ఞ లేనిదే చీమయినా కుట్టదంటారు."

సీత ఆలోచనలో పడింది అతని మాటలు ఆమెకు అర్థం అయినట్టూ, కానట్టూ కూడా ఉన్నాయి.

"కర్మను నమ్మమంటావా?"


"నమ్మి తీరాలి."

"ఎందుకూ?"

"అప్పుడు నీకు ఆత్మబలం చేకూరుతుంది. మానవ మాత్రుడు నిన్ను ఏమీ చెయ్యలేడనీ, నిన్ను కాపాడే శక్తి ఏదో నీ వెనక వుందనీ నువ్వు నమ్మాలి. అప్పుడే నువ్వు ధైర్యంగా బ్రతగ్గగవు. నీ దృక్పథం కూడా విశాలం అవుతుంది."

ఆగి సీత ముఖంలోకి ఓ క్షణం చూసి మళ్లీ అందుకున్నాడు.

"కొండల మీదనుంచి సన్నగా, వెండి తీగలా ప్రవహించే నీటిధారను చూసే ఉంటావు, అది కొంత దూరం వెళ్ళాక విస్తరించి సెలయేరుగా మారు



తుంది. మరి కొంత దూరం ప్రవహించాక అది బృహద్ రూపాన్ని ధరించి నదిగా మారుతుంది. అంతలో అది ఆగిపోదు. దాని పయనం కొనసాగుతునే ఉంటుంది. సముద్రంలో విలీనం అయేంత వరకూ అది క్రమవికాసం పొందుతూ ముందుకు సాగుతునే ఉంటుంది

సీత కళ్లు పెద్దవి చేసుకుని చూసింది.

"నువ్వు చెప్పింది నాకు అర్థం అయింది. నేను కొండమీద నుంచి ప్రారంభమైన సన్నటి జలధారను కాదు. నేను కేవలం ఒక బిందువును మాత్రమే"

అతను సన్నగా నవ్వాడు.

"నిన్ను నువ్వు తక్కువగా అంచనా వేసుకుంటున్నావు. జలబిందువు చిన్నదే కావచ్చును. అలాంటి ఎన్నో జలబిందువుల అస్తిత్వం వల్లనే విశాల సముద్రం ఏర్పడుతుంది.

ఆమె మౌనంగా ఉండిపోయింది.

"కొన్ని అనుకోని సంఘటనలు నీకు ఎదురు రావచ్చు. వాటివల్ల నీకు జీవితంమీద గౌరవం పెరగనూవచ్చు."

ఆమె అతని ముఖంలో ఆశ్చర్యంగా చూసింది.

"కొన్ని సంఘటనలు మనిషిని బెదరగొడ్తాయి. కొన్ని జీవితంమీద విరక్తి కలిగేలా చేస్తాయి. జీవితంలో సుఖాలకంటే కష్టాలే ఎక్కువ" అన్నది సీత.

"కష్టాలంటే మనకు భయం. బాధిస్తున్నట్టు సుఖం గుర్తుండదు. అందుకే జీవితంలో కష్టాలు ఎక్కువ అని భావిస్తాం. ఉదాహరణకు సముద్రాన్నే తీసుకో. ఒక అల విరిగి పడిపోతే వెంటనే రెండోది పైకి లేస్తుంది. భవిష్యత్తుమీద నమ్మకం ఉండాలి."

"మళ్ళీ మనం 'నమ్మకం' గురించి ఆలోచిస్తున్నాం." అన్నది సీత.

అతను నవ్వాడు.

సీత తలపైకెత్తి నక్షత్రాలను చూస్తూ కొద్దిక్షణాలు ఉండిపోయింది.

"నువ్వు కన్పించాక నాకు జీవితంఅంటే ఇష్టం ఏర్పడింది." అన్నది సీత అతనికేసి చూడకుండానే,

"రెండోసారి కన్పించావ్ - అంటే....ఇప్పుడు....?"

"ఇప్పుడు నాకు జీవితం విలువలు అర్థం అవుతున్నాయి. జీవిత పరమార్థాన్ని తెలుసుకున్నట్టుగా భావిస్తున్నాను."

"అవును! జీవితం విలువైనది. అంతేకాదు! మనకు జీవిత యాత్రలో ఎదురైన ఎందరో వ్యక్తులు మనల్ని ప్రభావితం చేస్తారు. ఆ విషయం మనకు జీవిత సంధ్యాకాలంలో అర్థమవుతుంది. జీవితం ముగింపుకు వచ్చినట్టు భావన వచ్చాక మనం గతంలోకి చూస్తాం. మన జీవితం ప్రభావితంగా చేసిన వ్యక్తులనూ, సంఘటనలనూ తల్చుకుంటాం. మననం చేసుకొంటాం. అంతేకాదు మనం ఎంతమందిని మనవైపుకు ఆకర్షించామో అన్న విషయాన్ని కూడా తిరగతోడుకొంటాం." అని ఆగి ఆమె ముఖంలోకి చూశాడు.

సీతకు అతని మాటలు వింటున్నకొద్దీ వినాలని ఉన్నది.

"మీ మాటలు వింటూంటే నాకేమనిపిస్తూందంటే....,"

"ఊఁ చెప్పు! ఆగావేం?"

"ఎప్పుడో ఒకనాడు నేను ఏ రాజకుమారుడినో పెళ్ళాడి రాణిని అవుతాననీ...."

"ఇంకా!"

"మరో జోన్ ఆఫ్ ఆర్కునై ఫ్రాన్సును రక్షిస్తాననీ...." ఆగి అతని ముఖంలోకి చూసింది.

"ఏం? ఎందుకు కాకూడదూ? ఎన్నో అసంభవాలను కొన్నాళ్ళకి సంభవాలు కావడం మనకు తెలియని విషయం కాదు."



రింగ్ స్టైల్



"నా జీవితంలో అలాంటి అసంభవాలు సంభవిస్తాయని నేను అనుకోలేదు. కాని నువ్వు చెప్తున్నావు గనక అలా జరగాలని కోరుకుంటాను."

"నీ కోరికలో నమ్మకం ఉండాలి. ఒకనాడు నువ్వు ఊహించని వింత సంఘటన నీ జీవితంలో జరగవచ్చును. తప్పక జరుగుతుంది. నా మాటమీద నమ్మకం కలిగిఉండు."

"అలా జరగాలనే నా అభిలాష. అసలు విషయం దాటేస్తున్నారు. ఇండియాలో ఎక్కడ కన్పిస్తారు? మీపేరు ఏమిటి?" అర్థిస్తున్నట్టుగా అతని ముఖంలోకి చూసింది సీత.

"నువ్వ నన్ను చూడగలవు. కాని అప్పుడు నన్ను భిన్నవ్యక్తిగా చూడగలవు. ఇంతవరకూ నువ్వు చూసిన వ్యక్తిత్వం వేరు; చూడబోయే వ్యక్తిత్వం వేరు."

"అంటే?"

"ఇప్పుడు చెప్పను."

"నేను నీ గురించి ఆలోచిస్తూనే ఉంటాను."

"ఆలోచింపక తప్పదు."

"అదేమిటి?"

"నువ్వు నాగురించి ఆలోచించేలా నేను నిన్ను దూరంనుంచే నా ఆలోచనల ద్వారా శాసించగలను."

"నాకూ అదే కావాలి. నువ్వు ఉన్నావనీ, నాకు అవసరం అయినప్పుడు నీ సహకారం అందుతుందనీ నేను నమ్ముతున్నాను. ఆ నమ్మకం నాకు కొండంత మానసిక స్థయిర్యాన్ని ఇవ్వగలదు."

"ఏదో అతీతశక్తి మనిద్దరి జీవితాలనూ కలిపిందనే నమ్మకంతో ఉండు. నేను తప్పకు నీకు కనిస్తాను. అవసరం అయినప్పుడు నువ్వు పడిపోకుండా నా చేతిని అందిస్తాను."

"అంటే....ఏదో అవాంతరం వస్తేగాని మళ్ళీ కన్పించవా?"

"మరోసారి....అసలు ఈరోజు మళ్ళీ నిన్ను కలుసుకొని ఉండాల్సింది కాదు. ఇది నేను తలపెట్టిన కార్యసాధనకు ఆటంకం కలిగించే అవకాశం లేక పోలేదు. అయినా వచ్చాను, ఎందుకో తెలుసా? నేను మరొకసారి కన్పించడం వల్ల నీకు సంతోషం కలుగుతుందని. అంతేకాదు, నీ వెనుక నేను ఉన్నాననే నమ్మకం నీకు కలిగించాలనే ఉద్దేశం"

"చాల థ్యాంక్సు నిన్ను నేను మర్చిపోలేను. నిన్ను ప్రతిక్షణం తల్చుకొంటూనే ఉంటాను. నిన్ను తల్చుకోవడంలో నాకేదో చెప్పలేని ఆనందం కలుగుతున్నది. మరోపక్క మళ్లీ కన్పించవేమోననే భయంతో కూడిన బాధ కూడా కలుగుతున్నది. నిన్ను నేను పోగొట్టుకోలేను...."


"మనం ఒకరిని ఎవరూ పోగొట్టుకోం. గుడ్‌నైట్, ఇకనేను వెళ్తాను. జాగ్రత్తగా ఉండు పిచ్చి పిచ్చి ఆలోచనలతో ఆరోగ్యం పాడుచేసుకోకు.

అతను ఆమె చేతిని అందుకున్నాడు. పెదవులకు అనించుకొని వదిలేశాడు.

సీత మనసు అనిర్వచనీయమైన అనుభూతితో నిండి పోయింది. చల్లని తెల్లని వెన్నెల ఆమె శరీరాన్ని కప్పేసినట్టు అనుభూతి చెందింది.

ఆమె ఆ మధుర అనుభూతి నుంచే బయట పడి అతనికేసి చూసింది. కాని అతను ఎదురుగా లేడు. నాలుగు వైపులా దృక్కులు సారించింది. అతని జాడ కన్పించలేదు.

ఆమెకు అంతవరకూ జరగింది కలా నిజమా అనే అనుమానం కలిగింది. తమాషా అనుభూతి కలిగింది. కళ్లు మూసుకొని అతని రూపాన్ని గుర్తు చేసుకోడానికి ప్రయత్నించ సాగింది. అతకు తన ఎదురుగా నిల్చి ఉన్నట్టుగా భావించ



సాగింది. అతని కంఠం ఇంకా ఆమె చెవులకు విన్పిస్తూనే ఉన్నది.

చిన్నగా కళ్లు తెరిచింది.

ఆకాశం కేసి చూసింది.

నక్షత్రాల వెలుగు ఆమెకు కొత్తగా కన్పించింది.

అసలు తన జీవితమే ఒక కొత్త మలుపు తిరిగినట్టుగా ఆమెకు అన్పించింది,

ఆమెకు తన ముందు బంగారు భవిష్యత్తు ఉన్నట్టుగా అన్పించింది.

అవును అతను తనకు భవిష్యత్తు మీద నమ్మకన్ని కలిగించాడు.

కాని.... అతను మళ్ళీ కన్పించక పోతే?

కన్పిస్తాడు తప్పక కన్పిస్తాడు.

అతను ఎలా ఆకస్మాత్తుగా తనే ముందుకు వచ్చాడో, అలాగే తనకు తెలియకుండా మాయం అయ్యాడు.

ఆనంద సముద్రంలో తల మునకలవుతున్న తను అతను వెళ్ళిపోవడాన్ని గమనించలేదు.

ఆలోచిస్తూ సీత తన క్యాబినులో ప్రవేశించింది.

3

రెండోరోజంతా తన బాబాయి ఇచ్చినపని చేసింది. రాత్రి పొద్దు పోయే వరకూ చేసింది. తలనొప్పిగా అన్పించింది. క్యాబిన్ ఊపిరి సలపనట్టుగా అన్పించి, చివ్వున లేచింది. డెక్ పైకి వెళ్ళింది.

అతనిని గురించి ఆలోచించసాగింది, ఆమెకు అతను కన్పిస్తాడనే నమ్మకం ఉంది. ఆ నమ్మకంతోనే దాదాపు రెండుగంటలు డెక్ పైన కూర్చున్నది.

అతను రాలేదు,

డెక్ మీద ఉన్నవాళ్లంతా తమ తమ క్యాబిన్స్‌లోకి వెళ్ళిపోయారు.

సీత వంటరిగా కూర్చుని అర్ధరాత్రివరకు అతని కోసం ఎదురు చూసింది.

అతను రాలేదు.

ఆమె అశాంతిగా డెక్ మీద అటూ ఇటూ తిరిగింది. యాంత్రికంగా, అతన్ని గురించి ఆలోచిస్తూనే తన క్యాబిన్‌లోకి వెళ్ళింది.

నిద్ర రావడం లేదు. కాని పనిచేసే మూడ్ లేదు. కళ్ళు మూసుకొని ఉకొన్నది.

ఎందుకూ అశాంతి?

తనలో ఏమిటి ఈ అలజడి ?

ఎవరి కోసం?

'అతని కోసమే!' అనిఎవరో అన్నట్టుగా అన్పించి కళ్ళు తెరిచింది.

ఎవరూ లేరు.

అలా అన్నది తన మనసే !

అతను ఎందుకు రాలేదు?

అతను ఏం చేస్తున్నాడో ? (సశేషం)

బయటికి నడుస్తున్నాం మాతో రండి

వి. మోహన్‌కుమార్

ప్రదీప చక్రవర్తి సభతీర్చాడు.

ప్రచండులు, ఉద్దండులు, మార్తాండులు ఎదురు బదురుగా సముచిత ఆసనాలను అధిష్టించారు. ఒక గుంపు పాలకపక్షం, మరోగుంపు ప్రతిపక్షం, ఎన్నికల తర్వాత జరుగుతున్న మొదటి సభ అది.

హర్షధ్వానాల మధ్య నిల్చున్నాడు చక్రవర్తి.

"గౌరవనీయులైన సభ్యులారా. ఈనాటినుండి ప్రజాపాలన నెలకొంటున్నది. కావున సమస్యలను మీరు నిర్భీతిగా మాట్లాడిన ఇంతకు ముందువలె తలతీయించి కోటగుమ్మమునకు కట్టించను. కావున భయము అనవసరము. ముఖ్య అమాత్యా చర్చ ప్రారంభించుము" చక్రవర్తి కూర్చున్నాడు.

ప్రదీప చక్రవర్తికి 'జై' జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. ముఖ్య అమాత్యుడు లేచాడు "ఈనాటి కార్యక్రమంలో మొట్టమొదట క్షామ పరిస్థితిపై చర్చ ఆ తర్వాత నీటి ఏద్దడిపై చర్చ ఆ తర్వాత దేశంలో జరుగుతున్న దోపిడి, దొంగతనాలు...." "అభ్యంతరము మహారాజా" ప్రతిపక్ష నాయకుడు లేచాడు. అందరూ ఆయనవైపు చూసారు.

"మొట్టమొదట నీటి ఎద్దడిని గూర్చి చర్చించవలెను. ఆ తర్వాత క్షామ పరిస్థితి"

"వలదు వలదు." ఇంకో ప్రతిపక్ష నాయకుడు గట్టిగా అరిచాడు.

"మొట్టమొదట దోపిడి దొంగతనములపై చర్చ జరుగవలెను ఆ తర్వాతే క్షామం."

"ఇది అన్యాయం" ఓ స్వతంత్ర సభ్యుడు లేచాడు "ముందు క్షామం ఆ తర్వాతే ఏదేనా"

మహారాజుకు కోపం వచ్చింది. అలవాటు ప్రకారం రివ్వున లేచి కత్తి దూసాడు. కాని వ్యవస్థ మారిందని గుర్తు తెచ్చుకుని శాంతంగా "సభ్యులారా ఏదిముందు ఏదివెనుక అయిననేమి అన్నింటి గురించి చర్చించెదము ప్రశాంతముగా కూర్చొనుడు" అన్నాడు

"అంగీకరింపము మహారాజా, ముందుగా మేము కోరినదే చర్చించవలెను. లేనిచో బయటకు వెళ్ళిపోయెదము" వాళ్ళు వెళ్ళిపోబోయారు "ఆగుడు అయిన ముందేమి చర్చించెదము"

"దోపిడీ దొంగతనములు" గట్టిగా అరుపు వినిపించింది పెద్ద గొంతున్న నలుగురే అలాగట్టిగా అరిచారో లేక ఎక్కువమంది అరిచారో తెలియదు. "ముఖ్య అమాత్యా దొంగతనములను గురించి చర్చించుటకు అభ్యంతరమా?"

ముఖ్య అమాత్యుడు తలగోక్కు న్నాడు.

సర్వ సైన్యాధిపతి సభలో లేడు ప్రభూ చర్చకు అతను అవసరము"

"సర్వ సైన్యాధిపతి రాజీనామా అయ్యాలి" ఒక నాయకుడు గొంతెత్తి రారిచాడు. అంతే సర్వ సైన్యాధిపతి నిజీనామా గురించిన కేకలతో సభ చెండి పోయింది. కొంతమంది బయ టికి నడీవడానికి సిద్దపడ్డారు.

శాంతించుడు, శాంతించుడు" చక్ర వర్తి ఖంగున అరిచాడు,

"ముందు అందరూ లోనికిరండు" అందరూ లోనికి వచ్చారు.

"ప్రభూ నిన్నరాత్రి నగరములో దొంగతనము జరిగినది, మన కార్య క్రమము ప్రకారము దీనిపయి చర్చ మధ్యాహ్నము జరుగవలెను. అందు వల్ల సేనాని దొంగతనము జరిగిన ప్రాంతమును స్వయముగా చూచుటకు వెళ్ళినాడు. ముఖ్య అమాత్యుడు వివ రించాడు

"దీనిపయి చర్చను మధ్యాహ్నము నకు వాయిదా వేసెదము ఇంకొకదానిని చర్చించుడు." అన్నాడు చక్రవర్తి.

"చర్చించుము మహారాజా. సైన్యా ధ్యక్షునికి సభపయి ఎంత గౌరవము ఉన్నదో దీని మూలముగా తెలియు చున్నది. ఇది సభకు అవమానము. మీకు అవమానము. ప్రజలకే అవ మానము ఆయన రాజీనామా చేయ వలెను. దీనిపయిననే చర్చ జరగ వలెను."

చక్రవర్తికి కోపం వచ్చింది "జర గదు" అన్నాడు.

"మేము సభనుండి వెళ్ళిపోయె దము" అందరూ బిల బిల బయటికి వెళ్ళిపోతున్నారు.

సభ ప్రారంభమయి కొన్ని క్షణాలు అవ్వలేదు అప్పుడే మూడుసార్లు బయ టికి పోబోయారు చక్రవర్తి కుపితుడై "లోనికిరండు. మిమ్ములను ప్రజలు ఎన్నుకొన్నది సభలో కూర్చుని చర్చిం చుటకు కాని చీటికి మాటికి అలిగి బయటకి పోవుటకు కాదు." అని గట్టిగా అరిచాడు అయినా సభలో కలకలం తగ్గలేదు,

"ముఖ్య అమాత్యుడు...."

"కిందకి కిందకి"

"సైన్యాధికారి...."

"మరీ కిందికి"

"అధికార పక్షం...."

"పాతాళానికి...."

అందరూ అరుస్తూ బయటికి పోతు న్నారు.


"ఇలాంటి సభ్యులున్న సభ మూలంగా ఏం ప్రయోజనం.

ప్రభుత్వానికి డబ్బులు దండుగ. అందువల్ల సభను రద్దుచేస్తున్నాను" అని ప్రకటించాడు చక్రవర్తి.

అంతే సభ్యులు బిల బిల మంటూ లోపలికి వచ్చారు.

"రద్దు వద్దు"

నినాదాలు మోగుతున్నాయి.




కోల్గేట్ తాలూకు నమ్మకమైన ఫార్ములా మీ నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా వుండేలా చేస్తుంది...
మీ పళ్లు ఆరోగ్యంగా, దృఢంగా వుండేలా చేస్తుంది.

ఎలాగో చూడండి:


మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి.


కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ, సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది.


ఫలితం: ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం నుండి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు.

గుర్తుంచుకోండి, ప్రతిసారి భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్ చేసుకోండి. నోటి దుర్వాసన పోగొట్టుకోండి...దంతక్షయాన్ని ఎదుర్కోండి.

GKBL 882 86 TL


దీని తాజా పిప్పరమెంట్ రుచి మీ కెంతో నచ్చుతుంది!

పడగెత్తిన పాము, సీటెక్కిన సర్పంచి ఒకటే ఎప్పుడూ అని ఎల్లప్పుడూ తెలవిస్తుంటాడు బాల నాగన్న.

మన్నుదిన్న పాము, మడి దున్నే రైతు, మంత్రసాని అప్పుడే తీసిన బిడ్డ ఎప్పుడూ ఒకటేనని అప్పుడప్పుడూ చెపుతుంటాడు బాలనాగన్న.

బాలనాగాన్నకిలా పాముల పోలికలతో, జనంతో మట్లాడటం - సామెతల్లాంటివి చెప్పటం అతని వృత్తికాదు. అలవాటు. ఆ పాముల పోలికున్న మనుషుల్ని వదిలేసి పాముల పని పట్టడం అతని వృత్తి.

గుళ్లకమ్మ ఆ వూర్ని పాములా చుట్టుకుంటే నాగల దిన్నె ఆ వూర్ని తాకుతూ వుంటుంది. ఆ వూరి పొలిమేరల్లో నాగ ప్రతిష్టచేసి నలభై ఎకరాల పొలం రాశారు పూర్వీకులెవరో, ఆ ఆయిపేజులోనే నాగులయ్య నైవేద్యం పూజారి, బాలనాగన్నల భుక్తి, ఎండోమెంటు వాళ్ల ఇన్‌స్పెక్టరు పై ఖర్చు కూడా పసందుగానే గడుస్తుంది.



ఆ "గ్రామం పెద్దలు" చెప్పే కధలువింటే అదంతా ఓ నాగలోకంలా అనిపిస్తుంది. పూర్వం ఆ పల్లెకు పాములు పహరా తిరిగేవి. పసిపిల్లల్లా పక్కకొచ్చి పాలు తాగేవి. బాలనాగన్న "బజ్జోవే"

అంటే జోల విన్న పసిపాపలా నిద్రపోయేవి. పాలకోసం గేదెల్ని గొవుల్ని పెంచేవారటగాని లేకపోతే పెంపుడు కింద పా ల్ని మాత్రనే పెంచేవారే।

ఆవూరి పొలాల నిండా పాములు ఆవూరి అధికార్ల బుర్రల్నిండా పాములు ఆవూరి పెద్ద(లే) పాములు.

పాము అంత పూజనీయం అయినపుడు పాములు చిన్నపిల్లల్లా, పెంపుడు కుక్కల్లా, పిల్లిలా చుట్టు, చుట్టూ తిరుగుతున్నాకూడా పాముని చంపకూడదనే నియమం ఏంలేదు ఆ వూరికి.

యిపుడుకూడా ఆ వూళ్లో పాముల్ని, పాముల్లాంటి వాళ్లనీ పాలుపోసి పెంచుతున్నారు. పాముల్ని విష జంతువని చంపేస్తూనే వున్నారు. నాగ ప్రతిష్ఠలు, నాగ తిరునాళ్లు జరుపుతూనే ఉన్నారు.

“వుఁరొడలి వెళితే వూరు సేరిందాకా సెప్పలేం” అనేవాడు బాలనాగన్న.

బాలనాగన్న నల్లగా-బలంగా బలిసి నిల్చున్న పాములా వుంటాడు. అతని

భుజంగ ప్రయాతం



మాటలు కడుపు నింపే ఆహారంలా వుంటాయి. వూదే నాగస్వరం - నాగులకు ఆటలా వుంటుంది. అతని మాటలు ఆలోచనలు ఎదుటివాళ్లననుసరించివుంటాయి. అలా అని పాముల్లా విషం కక్కవు. అతను స్థానికంగా తరతరాలుగా అక్కడే వుంటున్నాడు. పాముకాట్లకు అతను ఆస్థాన వైద్యుడా వూరికి. పూర్వీకుల చిన్న పూరింట్లో వుంటూ వుంటాడు. ఆ కుటుంబంలో పెద్దకొడుకు పెళ్లి, సంసారం లేకుండా పాము మంత్రాలతో, చిరు వైద్యాలతో ఆ వూరికి సేవచేస్తూ గడపాలనే ఆచారం అనాదిగా ఆ నిర్ణయం వున్నాయి. అయితే బాలనాగన్న పెళ్లి చేసుకోలేదుగాని ఓ నాగకన్యను తెచ్చి పెట్టుకున్నాడు. బాలనాగన్నకు భార్యలా అతన్ని కాచుకుని, నమ్ముకొని వుంటోంది కాబట్టి ఆవిడని ఆవూరి జనం "నాగి" అని పిలుస్తారు. నియమం తప్పాడు కాబట్టి బాలనాగన్న మంత్రాలు మునపటిలా పనిచేయటం లేదనే అనుమానంకూడా ఆవూరి ప్రజలకు అనుమానం రాకపోలేదు. బాలనాగన్న మంత్రంవేస్తే కదిలేపాము నిలుస్తుందని, కాటేసే పాము కదలకుండా నిలబడుతుందని, మంత్రాన్నిమించి నడిచిన పామేదైనా వుంటే మర్నాటికల్లా చచ్చి పడుంటుందని, పాలిచ్చే పుట్టలో పాము వచ్చి నిల్చుంటుందని ఊళ్లో కుర్రకారు అనుకుంటుండేవాళ్లు.

బాలనాగడు పాముల్ని పడతాడన్నా ప్రెసిడెంటు ఆవూళ్లో ఓట్లు పడతాడన్నా ఆవూళ్లో ఎవరికి వింతగా వుండేదికాదు తేడా ఏదన్నా వస్తే, పాములు బాలనాగడ్ని కాటువేస్తాయేమోగానీ, ఓట్లేసే ప్రజలు మాత్రం ప్రెసిడెంట్ల 'అయ్య' నుంచి కొడుకుదాకా విశ్వాసంగా సేవ చేస్తూనే వున్నారు. బాలనాగడికి ప్రెసిడెంటు పిలుపు వచ్చింది. బాలనాగడు పామును జూసిన కప్పలా ముందు కురికేడు వూరివైపు.

ఎర్రినాయుడు మాటల్తో ప్రజల్ని నాగస్వరం విన్న నాగుబాముల్లా వూగిస్తాడన్న సత్యం బాలనాగడికి చిన్నప్పటి నుండి విన్న నానుడి. తనలాగే ఎర్రినాయుడూ, చదువుకోలేదు. బడికెళ్ళమంటే చింతోపులో ఆడేవాడు. యింతకూ బాలనాగడికి ఎర్రినాయుడి పిలుపెందుకో అర్థంగాకుండా వుంది జెర్రిపోతు మెలికలా.

"ఏరా! నాగా కనిపించటం మానేశావేం"

"లేద్దొరా! నేనేడ బోయేది. తమరి సేవ చేసుకుందామనే దొరా! యిట్టా వచ్చింది. శెలవియ్యండి."

"ఎలచ్చన్లు వస్తున్నాయిగా మల్లా.

ఓ మంచి మిన్నాగు ఇసం చూడు. ఎలచ్చన్లలో నేనుంచుంటున్నా గదా! మనోళ్లంతా ఏటంటున్నారు. అంతా మనకే ఓటెయ్యాలిరా బాలనాగ,"

"దానిదేముందిలే దొరా? మీరడగాల మీరేద ఎయమంటే ఆడ ఎయ్యడ వేగా! మీ మాటగాదంటే వాన పాము లమైపోము దొరా!"

"మరి అదేంది అప్పలనాయుడి ముతా మొన్న గూడెంవచ్చి యవ్వారం చేశారటగా. ఏందిరా అది. నువ్వ మనోడివి గనక శెపుతుండా."

"కుర్ర నాయాళ్లకి పనేముందిలే దొరా! ఎదో సెపుతుంటారు. అయినా పెద్దోరికినేసెప్పేదేముందిదొరా తమకి."

అప్పలనాయుడికి, ఎర్రినాయుడికి ఇద్దరికి విషంకావాలి, రెండు తలల శిఖండి పాముకి శరీరం ఒక్కటే అయితే మొదటి తల ఎర్రినాయుడు, రెండోతల అప్పలనాయుడు ఆవూరికి. ఓతల కొడితే రెండోతల నేనున్నానంటు పైకి లేస్తుంది.

ఏతల ముందటికి పోయినా విషం కక్కడం ఖాయం అనుకున్నాడు బాలనాగడు. మనకెందుకులే అనుకుంటే ఉండనీయటంలేదు. "సచ్చే సావయిందే" అనాకున్నాను బాలనాగడు. ఏం చేయటానికి పాలుపోవటం లేదు బాలనాగడికి.

ం ం ం


అప్పలనాయుడు చెప్పిన మాట వింటుంటే ఒళ్ళంతా పొడపాము ఊది నట్లయింది బాలనాగడికి.

"ఎర్రినాయుడు పిలిపించాడంటగా" గూడెం వాళ్ళంతా ఏవంటున్నారు.

"ముందుబోతే గొయ్యి, వెనకబోతే నుయ్యిలాగుంది బాలనాగడికి. ఏవం టారు దొరా"

"ఓరి! నీ యవ్వ! ఏం తెలినోడికి మల్లే మాట్లాడతావేరా. నేర్చుకున్నార్రా మీరంతా. అద్సరే! యింతకి నేచెప్పిన పని ఏంచేశావురా."

"నావల్ల గాద్దోరా!" నిక్కచ్చిగా బాల నాగడు. "నాగుపామంటేమాటలా. ఎం టబడాల, స్వరం వూదాల, కాపేయాల. అదాట్నుబుట్టలో పెట్టాల. సందేల పున్నమినాటికిగాని బాగా విషంఎక్కి వుంటది. కన్నుమకుగ్గితే కాటేత్తది". "కాటేయడానికి కందంట్రా పాముంది. యింతకి ఎర్రినాయుడికి ఎన్నూకలునా



యంటావ్, సరేబో. విషం విషయం కడుపులోనే వుండాల గొంతుదాకావస్తె; గుండెలాగిపోతాయ్." బాలనాగడికేం పాలుపోవటంలేదు. కదలొద్దంటే కప్ప కోపం కరవొద్దంటే పాముకోపం అన్నట్టయింది బతుకు-

ం ం ం

ఎలక్షన్‌లో భుజంగం గెలిచాడు; ఎర్రినాయుడు, అప్పలనాయుడు ఒకే రథంపై వూరేగారు భుజంగంతోపాటు.

బాలనాగడికి, కుక్కిమంచలో పడుకంటే ఆకాశం పెద్దపాములా నోరు తెరచుకుమీద బడేట్టుంది. ఒళ్ళంతా తిరుగుతున్నది. నాగపాము కోరల్లో విషం అంతా ఒంట్లోకివచ్చినట్లు తిరుగుడు. చెడ్డచెయ్యకపోయినా పాము కనిపిస్తే చంపాలనిచూసే మనిషిని చూస్తే బాలనాగడికి విపరీతమైన ద్వేషం—

అప్పనాయుడికి, ఎర్రినాయుడికి మధ్య బాలనాగడు. ఎర్రినాయుడి నవ్వులో రాజకీయం. అప్పలనాయుడి కళ్ళల్లో కౌటిల్యం బాలనాగడికి కనిపించటంలేదు- రెండు తలల శిఖండికాటు తిన్న బాలనాగడు,- నిర్జీవంగా బాలనాగడు..

కౌటిల్యుడి రాజకీయం. రాక్షస మంత్రి నాగకన్య ప్రయోగం లాంటి కుటిలత్వం- ఎర్రినాయుడు, అప్పలనాయుడు మధ్యవచ్చి గెల్చిన భుజంగానిది- బలిహారణ బాలనాగడు. ★

బెట్

కళ్యాణీదేవి

తెలుగు సినిమాలు బీరు పోకుండా చూసే మోహన్ బావమరుదులు శోభనం గదిని సినిమాలోలాగే అలంకరించారు శక్తివంచన లేకుండా. అది చూసి మురిసిపోయి గదిలోకి రాబోయే శ్రీమతిని, తను గడపబోయే రాత్రి గురించి టెక్నికలర్ కలకంటూ కళ్లు మూసుకున్నాడు మోహన్.

ఎంతసేపు గడిచిందో కాని పెళ్లికూతురు గదిలోకి వచ్చేసి తగు మోతాదులో సిగ్గుపడ్తూ పాలగ్లాసు పట్టుకుని నిలబడింది.

కళ్లు తెరిచి చూసి, అచ్చు సినిమాలో హీరోలాగా పెళ్ళికూతుర్ని రిసీవ్ చేసుకున్నాడు.

ప్రథమాంకం చాలా రొమాంటిక్‌గా గడిచింది. ఆ తర్వాత—

"జ్యోతి నీ అలవాట్లేమిటి?" ఎంతో మృదువుగా స్టైలుగా అడిగాడు.

"అంటె?" సున్నితంగా కనుబొమ్మలు వంగాయి.

"అంటే... నీకేమిటేమిటి ఇష్టం.. ఎలాంటివి ఇష్టం? సాధారణంగా చీరలు. నగలు నాణ్యాలు, సినిమాలు, అలంకారాలు ఇలాంటి వాటన్నిట్లో నీకేది ఎక్కువ ఇష్టం అని..."

"నాకన్నీ ఇష్టమే అనుకోండి కాకపోతే ." నసిగింది.

"చెప్పు జ్యోతీ..." ముద్దుగా పట్టు పట్టాడు.

"అంటె.... సందర్భానుసారంగా నాకు బుద్ధిపుట్టూ వుంటుంది."

హీరోయిన్‌లాగా నవ్వింది అతని కళ్లలోకి చూస్తూ.


మోహన్‌కి అర్థం కాలేదు.

"సరిగ్గా చెప్పు జ్యోతి."

"అసలు విషయం మీకొకటి చెప్పాలి. నాకంటూ ఓ ప్రత్యేకమైన కోరికలుంది ఇది కొనండి అని అడగను కాకపోతే నాకు బెట్ కట్టే అలవాటు ఒకటుంది. మా స్నేహితులతో ఎప్పుడూ పందాలు కట్టూ వుంటాను. అఫ్‌కోర్స్ .. ఎప్పుడూ గెలుస్తాననుకోండి"

"ఓహో.."

"నాకు బోల్డుమంది స్నేహితులున్నారు. వాళ్ళేం చీరకొన్నా, నగలు కొన్నా కాస్మటిక్స్ కొన్నా, చివరికి ఏ సినిమా చూసినా బెట్టుకాసి మరీ వాళ్ళ



కంటె మంచివి కొనుక్కుంటాను. అంతకు మించి నేను ప్రత్యేకంగా ఏమీ అడగను సుమా..."

వింటున్న మోహన్ గుండె ఆగినంత పనయింది.

ఏమిటి? ఇంతకు మించి అడగదా? ఇంతకంటె తనని ముంచడానికి వేరే ఏం కావాలి కనుక.... మొదటి రాత్రే ఆమె అలవాటుని విమర్శించడం ఎందుకని పైకి నవ్వాడు.

"అలా .... బెట్లు కట్టటం మించి నాకు చెప్పుకోదగ్గ అలవాటు ఇంకేం లేదండి...." ఎంతో ముద్దుగా అన్నది జ్యోతి.

"ఊహుఁ.... ప్రస్తుతం ఏదైనా బెట్టు కట్టావా?.." పైకి నవ్వుతూ అడిగినా లోలోపల తెగ మథనపడసాగాడు. భార్యామణి అలవాటుకి, "అబ్బమీరెంత మంచివారండి.... నా బెట్ల గురించి ఇంత శ్రద్ధచూపించే భర్త దొరకడం నిజంగా నా అదృష్టం. పెద్ద.... మా వసంత కొత్తరకం షిఫాన్ చీరట కట్టు కొచ్చి తెగపోజులిస్తుంటే మండిపోయి దాంతో బెట్టుకట్టాను." 'ఎంతో' వుత్సాహంగా చెప్పింది జ్యోతి. జారిపోతున్న గుండెతో, హీనస్వరంతో, "ఏమని కట్టావు?"- "ఏంవుంది. రేపు సాయంత్రంకల్లా మాశ్రీవారితో అలాంటి చీర కొనిపించుకుంటాను. అష్టరాల్ నాలుగొందలే కదా? మావారు పెద్దవుద్యోగస్థులు.... నాకోరిక తీర్చరేమిటి అని బెట్టుకట్టాను.... అయ్యోయ్యో.... అదేమిటండి.... అలా అయిపోతున్నారేమిటి?...."

పరుపుమీదకి జారిపోయిన మోహన్ భవిష్యత్తులో తన భార్య బెట్లకి తనెలా సహకరించాలో అర్థంకాక మూర్ఛవచ్చినంత పనయింది. ★

బలిమి

జీవన మహా ప్రవాహాని
కెదురీత శక్తి నిచ్చేది
ఎదలుపిండి నింపుకున్న
ధన మద బలం వాపు కాదు
స్పందన హృదిలో రగిలిన
మహోన్నత మానవత్వపు
చైతన్యపు చెలిమి బలిమి.

మాధవరపు వి.ఎస్. లక్ష్మి

కల్లోల గౌతమి

లల్లాదేవి

(జరిగిన కథ)

(పులి కూనలతో తిరిగివచ్చిన తుల్యభాగని యక్ష యువకుడు యుద్ధానికి సవాల్ చేశాడు. మరునాడు యుద్ధానికి సిద్ధపడేలోగా తన తండ్రికి పులిని చంపిన విదారక ఘటన చెప్పింది...........)

-జరుగుతున్న కథ-

"నా పరితాపం నీకు పరిహాస ప్రాయమయిందా" అంటూ తండ్రి ఒడిలో తలదాచుకుని గునియటం ప్రారంభించింది తుల్యభాగ.

"అమ్మా వృశ్చికరాశి పశ్చిమానికి వాలిపోయింది వెళ్ళి విశ్రాంతి తీసుకో తల్లీ. రేపటి ప్రొద్దు పంటభూములకువెళ్ళి ఒక్కసారి అమ్మను చూచి రావాలి. ఆమె పంటభూములకు అంకితమయిపోయింది.

ఇంటి ముఖం చూచాక రెండు అమావాస్యలూ, రెండు పౌర్ణమిలు వెళ్ళి పోయినాయి. పనిలోపడితే వృద్ధుడయిన భర్త తనకోసం చూస్తాడన్న ధ్యాసే మరచిపోతుంది నీ తల్లి. ఒక్కసారి పంటభూములకు వెళ్లు. నేను రమ్మనాన్నిన మీ అమ్మతో చెప్పు" అన్నాడు కుండాలకుడు.

తల అడ్డంగా ఊగించింది తుల్యభాగ.

"రేపటి ప్రొద్దున ఎక్కడకూ వెళ్ళేందుకు వీలుకాదు. నాకు వేరే పను లున్నాయి" అన్నది దృఢమయిన స్వరాన,

"ఏమిటో అంత అలవిమాలిన పనులు" అన్నాడు తండ్రి నిష్ఠూరంగా.



"నాన్నగారూ మీ బిడ్డనయి పుట్టినందుకు మీ పేరును నిలబెట్టవలసిన కర్తవ్యం నాది కాదా? సింహం గర్జించేవరకూ కుక్కలు మొరుగుతాయి. ఈ వేళ నా శక్తి సంపన్నతను అధిక్షేపించిన వాడు రేపు మీపట్ల అనుచితంగా ప్రల్లదనాలు పలుకరా!

ఒక యువకుడు నా శక్తి సంపన్నతను నిరసించినాడు. ఆడదాయిని అని అవమానం చేసినాడు. ఊరకుంటే చెలరేగిపోతున్నాడు. అందునుంచి రేపటి సుప్రభాత సమయాన ఆతనిలో ద్వంద్వ యుద్ధం చేస్తాననీ, ఓడిస్తాననీ ప్రతిజ్ఞ చేసాను.

ఆ తరువాతనే అమ్మను చూచేందుకు పంటభూములకు పోతాను" అన్నది తుల్యభాగ. తండ్రి తల పంకించినాడు.


"ఆడదాయిలను అధిక్షేపించటం, చులకన చేయటం, వారిని బానిసలగా పట్టి ఆత్మలను అంగళ్ళలో అమ్మివేయటం, ఆడ శరీరాలను విలాస వస్తువులుగా భావించటం ఇదంతా ఔత్తరాహులయిన ఆర్య రాజుల నాగరికత తల్లీ

ఆర్యులకు వేదవిదులైన విద్యావంతుల అండదండలున్నాయి. అందునించి గ్రంధాలు రచించి దేశాలమీదికి విరజిమ్ముతున్నారు. ఆర్య రాజులు వ్రాయించిన గ్రంధాలు చదివిన మనవారు కొందరు స్త్రీల వ్యక్తిత్వాలను కించపరచాలని ప్రయత్నిస్తున్నారు."

'అలాగే నాన్నగారూ' అంటూ వసారాలో ఉన్న తండ్రిని విడిచి గృహ అంతర్భాగానికి వెళ్ళిపోయింది తుల్యభాగ. వసారాదాటి వెళ్ళాక విశాలమయిన పంచపాళి దానిలో ఆకు పసరులు మూలికలు పాదరసము కలిపిన మిశ్రమాన్ని పొడిగా అయేందుకు పుటం వేసి, ఆ పొడిని తైలాల్లో కలిపి తయారుచేసిన రంగులతో చిత్రించిన వర్ణ చిత్రాలున్నాయి. సజీవ చిత్ర రూపాలు.

తుల్యభాగ తల్లి వ్యవసాయపు పనులలో నిమగ్నురాలయి నెలల పర్యంతం పంట పొలాలలోనే ఉండిపోతుంది. ఎప్పుడయినా తీరిక చిక్కి గృహోన్ముఖురాలవుతుంది. అలా వచ్చినప్పుడు భర్తకు సేవలు చేస్తూ ఇచ్ఛాపూర్వకమయిన సహకారాన్ని అందిస్తూ, రాజకీయాలలో సలహాలిస్తూ కాలక్షేపం చేస్తుంది.

అవి ఆమెకు విశ్రాంతి దినాలు!



అందునించి మనసు ఉల్లసించినప్పుడు వర్ణాలకోసం పుటాలువేసి పొడులు తయారు చేస్తుంది. వాటిని కుసుమ తైలాలవంటి నూనెలలో రంగరించి చిత్రాలు గీస్తుంది.

సజీవ చిత్రాలను చిత్రీకరించగల నేర్పరి ఆమె. అలా చిత్రించిన బొమ్మలు పంచపాళీలో గోడలకు తగిలించబడి ఉన్నాయి. దానికి ఒక ప్రక్కన శయ్యకూ, ఉయ్యాలకూ వేరు వేరుగా గదులున్నాయి. అర్ధాంగి ఇంట ఉన్నప్పుడే తప్ప మిగిలిన కాలమంతా వసారాలలోనే కాలక్షేపం చేస్తాడు భర్త.

దానికి అభిముఖంగా తాళ పత్రాలు దాచుకునే పఠన మందిరం ఉంది. దానిలో వ్యాఘ్రాసనమూ తాళపత్రాలను భద్రపరచి పసుపుపొడి చల్లిన అరలూ ఉన్నాయి.

ఆపస్తంభుడు, మనువు, వంటి మహనీయులయిన ఆంధ్రులు రచించిన గ్రంధాలున్నాయి. పఠన మందిరాన్ని ఆనుకుని ఉన్నదే తుల్యభాగ శయన మందిరం.

ఆ గదిలో నడిమిభాగాన మంచె కర్రలతో నిర్మించి, దానిమీద మెత్తని అమరికలు జీర్ణ వస్త్రాలతో తయారు చేసినవి పరచబడి ఉన్నాయి. తలక్రింద కాళ్ళక్రింద శాద్వలాలను పండించి వాటిని నారతో నేసిన వస్త్రాలలో దిండుగా

మార్చి అమర్చుకుంది. ఆమె గదిలో గోడలకు వ్రేలాడుతున్న ఆయుధాల కుంతము, శూలమూ, చువ్వ ఈటె, ఖడ్గమూ ఉన్నాయి.

క్రింద నేలమీద ఒకవంక డాలు, గుర్రపు జీనులు ఉన్నాయి. ఈ గదులు, పంచపాళికి ఇరువంకల ఉన్నాయి. పంచపాళి వెనుక ఆహారశాల దాని వెనుక దూరంగా అశ్వశాలలు, పశువుల కొట్టాలు, వేరు వేరుగా నిర్మించారు.

అయితే తుల్యభాగ తన మందిరంలో శయ్య వైపుగా నడిచింది, అప్పటికే వృశ్చికరాసి పశ్చిమానికి వాలిపోయింది కాబట్టి విశ్రాంతికై శయ్యమీదకు వాలిపోయిందామె.

3

అది బ్రాహ్మముహూర్తం. రవ్వలు పొదిగిన రత్న కంబళంలా ఉన్నది చుక్కలతో నిండిన ఆకాశం.


క్రమంగా చుక్కలు వెల వెల పోవడం ప్రారంభమయింది. చందమామ జాడ రవ్వంతయినా కన్పించటల్లేదు.

తూర్పున తొలి తెలికాంతులు తొంగిచూస్తున్నాయి. వెన్నముద్దచుక్క ఒదిగి ఒదిగి పోతోంది. నిర్మలమయిన ఆకాశం. పచ్చ పచ్చగా విచ్చీ విడిగా తిరుగుతున్న తొలి ప్రత్యూష పవనాలు ఊర్పుల్లో నిండుతున్నాయి.

జగతి పునః సృష్టి అవుతున్నట్లు విస్ఫూర్తి చైతన్య మావహిస్తున్నట్లుగా అయింది ప్రాణులు కన్నువిప్పి లోకాలను ఆలోచించటం ఆరంభమయింది.

నిన్నటి అలసట రాత్రి విశ్రాంతితో ఆసాంతమయిపోగా క్రొత్త ఊపిరిలో సరికొత్త ఆశలు చిగురిస్తున్నాయి. బ్రాహ్మ ముహూర్తం గడచిపోయింది, ఉషోదయం ఆరంభమయినది. ఉషః కాంత ఒలికించే ఒయ్యారాలను చూస్తూ జగతి నియతి విధించిన కార్యకలాపాలలో నిమగ్నమయింది.

పశువుల కొట్టాలలోంచి పాలధారలతో పాత్రలు నిండుతున్న సవ్వడి వినిపిస్తోంది, అశ్వాలను అదిలించటం వినిపిస్తోంది. అవి చేస్తున్న హయహేషలతో నిద్ర మెళకువ రాని వారికికూడా మెళకువ అవుతోంది.



ఉషఃకాంతి సన్నగిల్లి అరుణోదయం ఆరంభమయింది. తూర్పు కాంత ముఖం సిగ్గుతో ఎర్రనయింది. రానున్న రవి కిరణాలు ఉషఃకాంత చెక్కిళ్ళను తాకుతున్నాయి.

ఆ సుందర ముహూర్తాని ఆహ్వానిస్తూ వసుంధర అరుణాంచిత రవి బింబానికి పక్షుల కలకలాలతో స్వాగతాలను ఆలపిస్తోంది. ప్రకృతి పరవశించి పాడుతోంది.

పగడపు పొడిని ముద్ద చేసినట్లుగా రవి ఉదయించినాడు. ఆకాశమంతా కాషాయ వర్ణం కొంగును కప్పుకుంది. అవగుంఠనాలలో ఒదిగిన అంతఃపుర కాంతలా అయిపోయింది తూరుపు దిక్కు.

మందారంలా పొడిచిన సూర్యుడు మల్లెచెండులా మారిపోతున్నాడు. సింధూర వర్ణం మటుమాయమై వజ్రకాంతులను వెదజల్లటం ప్రారంభించినాడు లోకబాంధవుడు.

ఇంక ప్రకృతి పారవశ్యాన్ని మరచి క్రమంగా బ్రతుకుదారి ఆశయ సాధనకై అన్వేషణలో గవేషణ ప్రారంభించింది. మానవ ప్రపంచం, బ్రతుకు దారులు వేరయినా వెతుకులాట తప్పదు. ఆరాటాలు వేరయినా సాధనలో పోరాటాలు అనివార్యం! అదంతా సజీవ చైతన్య ధార!

ప్రకృతి ధర్మమే కాదు మనిషి బ్రతుకు ప్రవాహసదృశ్యమే! రక్తం పంచుకు పుట్టిన కుమారి బంగారు భవితవ్యం గురించి కృష్ణాతీర వాసులయిన

యక్షుల స్వాతంత్ర్య జీవనం గురించి ఎన్నో కలలు కంటున్న కుండాలకుడు ఎండ చురుకుమని పించటంతో ఉలికిపడి లేచినాడు.

వెను వెంట వసారా దాటి పంచపాణిలోకి వచ్చాడు. దానికి ఒక వంక శయ్యకూ ఉయ్యాలకూ గదులున్నాయి. మరొకవంక పఠన మందిరమూ, దాని వెనువెంట కుమారి శయ్యాగారమూ ఉన్నాయి. ఆ గదిలో అడుగు పెట్టాడు కుండాలకుడు.

రాత్రి బాగా ప్రొద్దుపోయిన తరువాత వచ్చి పడుతుంది తుల్యభాగ. ఆ పగలు బాలెంత రాలయిన బెబ్బులిని వధించటంలో శరీరంమీద అక్కడక్కడ గాయాలు అయినాయి.

వాటి గురించి రవంత అయినా పట్టించుకోనకుండా ఆదమరచి నిద్రిస్తోంది ఆమె. అప్రమత్తుడయిన కుండాలకుడు ఆమెను తట్టి లేపాడు. కనులు తెరచి తండ్రిముఖం చూచింది కుమారి.


"అమ్మా! మహనీయమయిన కర్తవ్యాన్ని ముందుంచుకుని ఆదమరచి నిద్రిస్తున్నావు. ద్వంద్వ యుద్ధంలో నిన్ను ఓడిస్తానని ఎవరో కోడెగాడు కవ్వించినాడన్నావు. అతడితో ఈ సుప్రభాతాన చేయి కలుపుతానని ప్రతిన చేసానన్నావు."

కర్తవ్యాన్ని విమర్శించి కనులు మూసుకు పడుకున్నావని అంటూ కర్తవ్యాన్ని జ్ఞాపకం చేశాడు తండ్రి

రాలి పడుతున్న ఉల్కలా శయ్యమీద నించి ఉరికి నేలను తాకింది. తుల్యభాగ. తండ్రిపాదాలను నుదురుతో తాకించి రువ్విన రాయిలా పరుగు తీసింది.

అర ఘడియలో అన్ని పనులూ పూర్తి కానిచ్చి బరిలో దిగేందుకు సంసిద్ధురాలయి తిరిగివచ్చింది. అప్పటికే కుమారి బలప్రదర్శనలో వేడుకగా పాల్గొనేందుకు ఉత్సహించిన తండ్రి ప్రయాణానికి సంసిద్ధుడయి వసారాలో వచ్చి కూర్చున్నాడు.

తుల్యభాగ నడుముకు నారచీర దట్టించి కట్టుకుంది. పిరుదులను దాటి ఓరాడుతున్న సుదీర్ఘ విశాల కుంతలాలను ఒద్దికగా శిరో పరిభాగానికి చెక్కి



ముడుచుకొని ముడివేసింది పోరాటంలో కురులు విడివడి బారుగాసాగి అసౌకర్యం కలిగిస్తాయనుకుంది కాబోలు!

కురులకన్నా దీర్ఘతరాలయిన లతలను వాటితో పెనవేసికొనగా మిగిలిన తీగలతో వాటిపైన వలలా అల్లుకుంది. ఆపైన తలకు నారతో నేసిన వస్త్రాన్ని బిగించి కట్టుకుంది.

కంచుకం ధరించే అలవాటు దాక్షిణాత్య వనితలకు ఆచారం కాదు. అందు నించి కఠిన తరమయిన అనాచ్ఛాదితమయిన వక్షస్సును బండపూసల హారాలతో అలంకరించుకుంది.

కదలికల్ని అనుసరించి దట్టించి కట్టిన నార చీరలోంచి తొడ కండరాలు తొంగిచూస్తూ దోబూచులాడుతున్నాయి.

పిక్కలు ఉక్కుముక్కల్లా కదులాడతున్నాయి. మెడ క్రింది మూపురం శక్తి సంపన్నతకు సంకేతంలా ఉంది.

జబ్బలు కండరాలను ఆకృతిగా మలచుకున్నాయి.

చెంపలు యౌవనపు మిసమిలో నిగనిగలాడుతున్నాయి కన్నులు ఆహ్లాదంగా తరళాయితంగా సంచలిస్తున్నాయి.

కర్తవ్య పాలనలో రవంత జాగుచేసినందుకు సిగ్గుపడుతూ వచ్చింది తుల్యభాగ. అపురూపమయిన ఆకృతి విశేషంలో విజయాన్ని వెంట నీడలా తెచ్చుకుంటున్నదానిలా వచ్చిన కుమారిని కనులార చూచుకున్నాడు కుండాలకుడు.

"అమ్మా! వేళ అతిక్రమించిపోయింది. పదుగురిలో మన ప్రతిష్ట పరిహాస పాత్రంకారాదు కదా! వెంటనే బయలుదేరు!" అంటూ ముందుగా తానే వసారా దాటివచ్చినాడు తండ్రి.

తండ్రి వెంట పరుగులు తీయటం నేర్చుకుంటున్న హరిణ శాబకంలా అతన్ని అనుసరించింది తుల్యభాగ.

ఇరువురూ బరి దగ్గరకు చేరుకున్నారు. అప్పటికే ఆ ప్రాంతమంతా జన సంకీర్ణమయింది. యక్ష యువతీ యువకులు ఉల్లసించిన హృదయాలతో వేడుక చూడవచ్చినారు. యక్ష యువకుడు తుల్యభాగను ద్వంద్వ యుద్ధానికి ఆహ్వానించిన వాడు అప్పటికే సంసిద్ధుడయిపోయాడు.

ఆమె రాకతో యువతులంతా ఈ వంకకు వచ్చి చేరారు. యువకులంతా అతని వంకకు చేరిపోయినారు. ఆది క్రీడాసదృశమయిన పోటీ! అయినప్పటికీ చూడవచ్చిన వారు చాల పట్టుదలగానే ఆలోచించారు.

యువకునితో ఒక యువతి అందునా యక్షగణాలకు అధినేతఅయిన కుండాలకుని కుమారి పోటీచేయటం పైకి అనకున్నా ప్రతిష్ఠాకరమయినదిగానే వారికి అనిపించింది.


అంతేకాక కోడిగాలు ఆడుకుంటున్న సమయంలో యువకులు యువతులను చులకన చేస్తున్నారు. ఆర్య గ్రంధాలు చదివి వాటి ప్రభావంలో ఉండి మాట్లాడుతున్నారు.

అవాంఛితమయిన ఈ పరిణామం విస్తృతం కాకుండా అంతరించి పోవాలంటే ఈ సమస్య ఇవాళ తేలుతుంది. అందునించి క్రీడా ప్రాయమయినా ఆ పోటీ అపురూపమయినది.

యువతీయువకుల ఆంతర్యాలలో కొంతకాలంగా చెలరేగుతున్న అలజడికి ముగింపు చేకూర్చ గలిగినది. వారంతా ఆతృతతో ఎదురు చూస్తున్నారు.

తుల్యభాగ బరి దగ్గరకువచ్చి నిలిచింది. చుట్టూ చేరిన యువతులు అనేక సంభాషణలలో ఆమెకు ధైర్యం చెప్పాలని ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ ఓడిపోతే పరువుపోతుంది అని వేడుకుంటున్నారు. మగవారి పని మెరమెరలాడుతోంది.

"సోదరా? తుల్యభాగ ఇప్పటి వరకూ రానందున ఇకరాదేమో అనుకు


లైఫ్‌బాయ్
ఎక్కడో
ఆరోగ్యం అక్కడ
లైఫ్‌బాయ్‌తో స్నానం చేస్తే పరిశుభ్రంగా ఉంటారు మీరు. ఆరోగ్యమైన తాజాదనపు అనుభూతి పొందుతారు. లైఫ్‌బాయ్‌తో, జీవితం ఆరోగ్యప్రదం. గుర్తుంచుకోండి...
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను
కడిగి వేస్తుంది
LIFEBUOY

న్నాపు. సుప్రభాతాన రావలసిన కోడుచేయి ప్రొద్దు ఎక్కిన తరువాత వచ్చింది. వెంట తండ్రికూడ ఉన్నాడనుకుంటాను." అన్నాడొక యువకుడు కవ్వింపుగా।

తల త్రిప్పకుండానే అతని వంక ఓరగా కోరగా చూచింది తుల్యభాగ మనసు లోలోపలె నవ్వకుంది.

యువతులు వారి మాటలపై మనసు పెట్టారు.

"అవును మననాయకుడైన కుండలకుడు కూడా వెంట వచ్చాడు. ఆమె ఏదో తొందరపడి ద్వంద యుద్ధానికి వస్తానని రాత్రి నెగడు వద్ద మాట్లాడింది. మనసు మార్చుకున్నది కాబోలు, ఆధిక్యత అడుగంటి పోతుందని తండ్రి ధైర్యం చెప్పి తీసుకు వచ్చాడు" అన్నాడు మరొకయువకుడు. అందరూ ఫక్కు మని నవ్వారు.

యువతులకు ఈ మాటలు తలవంపులు అయినాయి.

వారుకూడా విసుర్లు విసిరేందుకు సంసిద్ధులైనారు కాని వారిని వారించింది తుల్యభాగ.

"మాటల జోరు వారిది, అంతిమవిజయం ఆడవారిది. ఇది ఈనాటి చరిత్ర కాదు. తొందర పడకండి" అని వారిని హెచ్చరించింది. అంతకుముందు ధర్మ సూచిగా నియమించబడిన పరిణయకుడైన యువకుడు కొమ్ముబూరను ఊదాడు.

ఇంక బరిలోకి దిగవలసిన సమయం ఆసన్నమయ్యింది. యువకుడు ముందుగా గోదాలోకి దిగిపోయినాడు అతడు అలా గోదాలో పాదం మోపేడో లేదో యువకులు గోలచేయటం ప్రారంభించినారు. హర్షధ్వానాలు చేసారు.


అతనిపై పూలరేకుల వర్షంలా కురిపించినారు.

'మహాదేవా। మనకు విజయం సాధించు' అని ప్రోత్సహించినారు. మహా దేవుడు మందహాసం చేస్తు వారివంక చేయిఊపాడు.

రెండవసారి మరలా కొమ్ముబూర ఊదాడు పరిణయకుడైన యువకుడు.

తుల్యభాగకు ఆశాపూర్ణమయిన దృక్కులతో వీడ్కోలు చెప్పినారు యువతులు.

ఆమె బరిలోకి దిగిపోయింది.



కనులు అర్ధనిమిలితం కావించి 'శివానీ! భవానీ!! నాకు శక్తిని ప్రసాదించు' అని ప్రార్థించింది. యువకుడు భుజాలను పొంగించినాడు. తనవారివంక చూచి దరహాసం చేశాడు.

తుల్యభాగ వెళ్లిపోయిన తరువాత ఆరాత్రి అతడు తిన్న దిగులు పడిన మానసికవ్యథ అంతా మరచిపోయినాడతడు. యువకులంతాకలసి అందించిన ప్రోత్సాహంతో పొంగిపోయినాడు.

అర్ధనిమీలితం కావించిన రెప్పలను విప్పి అతని వంక చూచింది తుల్యభాగ. అతని శక్తి సంపన్నత గురించి ఊహించేందుకు ప్రయత్నం చేస్తోందామె

ఆ సమయంలో పరిణయకుడయి యువకుడు మూడవసారి కొమ్ముబూరను ఊది పోటీలను ప్రారంభించినాడు.

యువకుడు ముందుగా తానే అడుగు కదిల్చినాడు.

చేతులు కలిసాయి.

వారి ప్రతి కదలికకూ ప్రేక్షకులయిన యక్షులు ప్రతి స్పందన చూపటం ప్రారంభించినారు. ద్వంద్వ యుద్ధంలో తాము స్వయంగా నేర్పించిన మెళకువలను మరచిపోకుండా ప్రయోగించ గలుగుతున్నదో లేదో అని ఆమె వంక రెప్పవేయక చూడటం ప్రారంభించినాడు కుండాలకుడు.

రాను రాను పోరాటం తీవ్రతరమయింది. మల్లెచెండులా మారిన సూర్యుడు కపిల వర్ణంగా మారిపోయినాడు.

అతని కిరణాలు ఆతపాలయి ధావళ్యాన్ని పొందినాయి తాను ప్రవర్తిం చిన తొలిసారి ప్రయోగాలలోనే తుల్యభాగ చిత్తుచిత్తు అయిపోతుందని ఆశించిన యువకుడు అలా జరగకపోవటంతో నిరాశోపహతుడు అయినాడు.

నేర్చిన విద్యలనీ మరొక్క మారు మననం చేసుకున్నాడు.

ఇరువురి శరీరాలు కఠిన తరంగా మారిపోయినాయి ఆతపంనోకి శ్వేద ధారాలు సాగివచ్చినాయి అలసట, ఆయాసమూ, దాహమూ ముప్పిరికొని అల యిస్తున్నా .

లోక బాంధవుడు నడిమింటికి వచ్చినాడు. ఎంత పెనగినా ఎవరికీ విజయం లభించలేదు సమంగా పోరుతున్నారు. ఒక పక్షాన ఆధిక్యత కన్పించే సమయానికి ప్రేక్షకులయిన యక్షులు ఆ పక్షాన నిలచిన వారు సందడించడం ప్రారంభించినారు.

పట్టుదలలు మరింత అయినాయి. పంతాలు మితి మీరినాయి. ప్రతిష్ఠాత్మ కళా భావం మరింత దృఢ తరమయి మనసుల్ని పీడిస్తోంది. కమల బాంధవుడు పశ్చిమానికి మొగ్గుచూపే వేళ అయింది.

తన సర్వ శక్తులనూ సమీకరించుకున్నాడు మహాదేవుడు. ద్వంద్వక యుద్ధంలో తాము నేర్చిన మెళుకువలన్నీ మరొకమారు మననం చేసుకున్నాడు పంతానికి వచ్చి పళ్లనూరాడు .

కోరగా చూచి కోరమీనం సవరించిచాడు.

అదను చిక్కగానే ఆమె మకరికాబంధంలో ఇరికించి అప్రతిభురాలిని కావించాడు. నిశ్చైతన్యం అయిపోయింది తుల్యభాగ.

ఆతడు చేతి వ్రేళ్ళను మకరికా ముఖంలా అమర్చుకున్నాడు. పదివ్రేళ్ళు పది ఉక్కు ఊచలవలె అయినాయి మకరి ముఖంలో ఉండే కోరలవలె కఠిన తరంగా మారినాయి.

మణికట్టు ప్రాంతాన్ని సంఘటించాడు మహాదేవుడు. ముందువ్రేళ్ళను వజ్ర దృంష్ట్రిలవలె మార్చి ఆమె రెండు పాదాలను బంధించిచాడు. అతని అర


మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
EYETEX
EYETEX
ఐటెక్స్
600033

చేతి వ్రేళ్ళ మధ్య ఆమె చీలమండలు నలిగిపోతున్నాయి.

చర్మమేకాక రక్తనాళాలు సయితం స్తంభించినాయి. ఆతడు మణికట్టు దగ్గర మరింత బలప్రయోగం చేసాడు. ఆ శక్తి మొసలి నోటి కోరల్లా అయిన వేళ్ళలోకి ప్రసరించింది ఆమె చీలమండలు మరింత ఒత్తిడిలో పడిపోయినాయి.

విల విల లాడిపోయింది తుల్యభాగ. కత్తుల బోనువలె అయిపోయింది. కదిలేందుకు వీలుకాదు. మకరికాదంష్ట్రిలవలె అయిన ఆతని వ్రేళ్లు చీలమండల వద్ద ఎముకల్లోకి దిగిపోతున్నాయా అన్నంత బాధ కలుగసాగింది.

నిరసించి, నిస్సహాయురాలై పోయి, నిర్జీవంగా అయిపోయింది తుల్యభాగ. మరికొంత సేపు అలాగే ఉంటే ఆమె ఓటమి అనివార్యం. యువకులలో ఉత్సాహం మిన్నుమిట్టింది. వారి హర్షధ్వానాలు అప్రతిహతంగా సాగి పయత్తలాన్ని తాకుతున్నాయి.

యువతుల ముఖాలు మ్లానమయినాయి.


కాని కుండాలకుడు మాత్రం ఏమంత అయినా చలించలేదు. అతడు అనేక యుద్ధాలలో ఆరితేరినవాడు. సుదీర్ఘమయి తొమ్మిది పదులనుమించిన జీవితానుభవంలో ఇటువంటి ద్వంద్వ యుద్ధాలను ఎన్నింటినో చూచాడు.

స్వయంగా పాల్గొని విజయుడు అయినాడు.

అందునించి ఆతని ఆలోచనలు వేరుగా ఉన్నాయి. పరాక్రమ ప్రదర్శన అనేది క్రీడ. అయినా విజయంమీద పట్టుదల ఇరుపంకలా సమానంగానే ఉంటుంది

విజయలక్ష్మి తుది క్షణంలో ఎవరినయినా వరించవచ్చు. ఒకరు మధ్యలో నీరసించినారని నిరుత్సాహ పడటం అనుభవంలేని వారు చేయవలసిన పని।

ఓటమికి దగ్గరగా వెళ్ళి తిరిగి నిలద్రొక్కుకున్నవారు అప్రమత్తంగా నూతనోత్సాహంతో తెగించి పోరాడి విజయలక్ష్మిని వరిస్తారు. ఒకసారి ప్రత్యర్థిని నొప్పించి ఓటమికి దగ్గరగా నెట్టవేసిన వారు విజయగర్వంతో ప్రమత్తులవుతారు. ఓటమి పాలవుతారు. అందునించి ద్వంద్వ యుద్ధంలో ఇటువంటి దుస్థితి ఎదురు కావటం తుల్యభాగకు మంచిదే అవుతుంది.



ఒక బంధంలో పరాభూతురాలయిన ఆమె మరొక బంధంలో ఆతనిని జయించవచ్చు ఓటమి అనేది విజయానికి తొలిమెట్టు!! అని ఆలోచించినాడు కుండాలకుడు

ఆమె పడుతున్నబాధ ఆమె పొందనున్న విజయాలకు ముందుగా చెల్లించు కొంటున్న మూల్యం అని భావించాడు.

మరి కొద్ది క్షణాలలో ఓటమిని పొందనున్న ఆమెను చూచి యువతులంతా అంతర్యాలలో విలపించినారు. యువకులు తమ పురుషాధిక్యత రూఢి అవుతున్నందుకు వివశులయినాయి.

ఇంతలో పరిణాయకుడిగా నియమించబడిన యక్ష యువకుడు సమయాన్ని గుర్తించి విశ్రాంతికై కొమ్ము బూరను పూరించాడు.

అంతటితో విశ్రాంతి ప్రకటించినట్లు అయింది.

మహాదేవుడు ప్రయోగించిన మకరికా బంధాన్ని సడలించక తప్పలేదు. అనివార్యంగా అతడు మణికట్టుల వద్ద పట్టు సడలించినాడు. మకరి కోరలవలె తుల్యభాగ చీలమండల్ని పట్టిన అతని చేత వ్రేళ్లు విడివడినాయి. బాధగా మూలిగి ఒక ప్రక్కకు ఒత్తిగిల్లింది తుల్యభాగ

మరి కొంత సమయం ముందుగా ఆ బంధాన్ని ప్రయోగించిఉంటే మహాదేవునికి విజయం సంప్రాప్తమయ్యేది. వేటలో అయినా, విలు విద్యల పోటీలు అయినా నిర్ణయాలను సరి అయిన సమయానికి తీసుకోవటం అవసరం.

లక్ష్యాన్ని గురి చూడటం ఎంత అవుసరమో సమయాన్ని గుర్తించటం కూడా అంతా అవుసరం. అతడు ఆ విషయంలో విఫలుడై చేతిని అందిన విజయాన్ని జారవిడిచినందుకు యువకులు నిరుత్సాహపడినారు. కాని విజయమంత మాదే అన్న నిశ్చయం మారలేదు.

తమ పరువు ప్రతిష్ఠలను కాపాడిన ఆదర్శనాయకుడయిన మహాదేవుని వారు బరికి దూరంగా తీసుకుపోయినారు.

ఒక చిత్ర రసాల వృక్షం నీడలో అతనిని మెత్తని శయ్యమీద పరుండ చేశారు. ఒకరు వీవన వీచారు. ఒకరు తీర్థ మందించారు. ఒకరు మధుర ఫలాలను ఆహారంగా అంది యిచ్చారు.

తలకొక విధంగా పరిచర్యలు చేయటం ప్రారంభించారు. విజయం నిశ్చయమన భావంతో అతడు వాటన్నింటిని స్వీకరించాడు. శారీరక మయిన బాధ ఒక ప్రక్క, అవమానం కలిగించిన మనోవ్యధ మరొకవంక కుంగదీయగా శిరస్సును రవంత అవనతం గావించుకుని బరిదాటి వెలుపలకు వచ్చింది తుల్యభాగ.


యువతులంతా చుట్టుముట్టారు

అంతబాధను భరించి విరామసమయం వచ్చేవరకూ సహించి విజయం అతనికి దక్కకుండా నిలువరించ గలిగినందుకు ఆమెను అభినందించారు యువతులు. అంత మాత్రం చేయటమే అత్యంత సాహసమని ఆమెను శ్లాఘించటం ప్రారంభించినారు.

ఆమెను దూరం ఒక వృక్షం నీడకు తీసుకొని పోయినారు. అది పలాన వృక్షం. నీడదట్టంగా అలుముకుంది.

మహాదేవునికి అమరించినట్లుగానే ఆమెకు కూడా ఆ పలాశ వృక్ష ఛాయన మెత్తని శయ్య ఏర్పాటు చేసారు యువతులు. కాని దానిమీద విశ్రమించేందుకు కుండాలకుడు అంగీకరించలేదు.

సాటియువతులు మధుర ఫలాలను అందియవస్తే అతడు త్రిప్పికొట్టాడు. దాహశాంతికై కొద్దిమంచినీరు మాత్రం తీసుకొనేందుకు మాత్రం అనుమతించాడు. 'అమ్మా!' అధిక పరిశ్రమచేసినవారు అధికంగా భుజింపరాదు. అందువల్ల



పరిణామయుపకుడయిన యక్ష యువకుడు కొమ్ముబూర పూరించినాడు. విశ్రాంతి సమయము ముగిసింది.

"తల్లీ! అలసట విరుగని పోరాటమే అంతిమ విజయానికి దారి. నీవు విజేతవు కావాలని నా ఆకాంక్ష. అతడు నీపై మరికా బంధాన్ని ప్రయోగించినాడు. నీవు ఎంత శారీరకబాధ అనుభవించినావో నాకు అర్థమయింది.

కాని బలిమితో కండల కలిమితో పోరాడి గెలుచుకోవలసిన నేతృత్వం పోటీలో నీవు నిలబడి పోరాడుతున్నావు. అందునించి నిన్నుచూచి కన్నతండ్రిని అయినా నేను జాలి పడలేదు.

నా రక్తాన్ని పంచుకు పుట్టిన బిడ్డ ప్రతిపక్షం చేతిలో చిత్తు అవుతూవుంటే చూచి సిగ్గుపడ్డాను.

నాకు తలవంపులు తీసుకురాకు. నీవు ఈసారి అతనిపై సర్పబంధాన్ని ప్రయోగించు. కాని అతనివలె సమయం మించిపోయిన తరువాత మాత్రం కాదు.

ఎంతమంచి నిర్ణయమయినా సకాలంలో తీసుకోగలిగినప్పుడే సత్ఫలితాలను ఇవ్వగలుగుతుంది. సర్పబంధాన్ని ప్రయోగించినప్పుడు అతని ఎముకలు శబ్దం చేస్తూ విరుగుతాయి. నీవు రవంతయినా జాలిపడను. బాధతో మూలుగుతాడు. విలపిస్తాడు.

అందుగురించి రవంత అయినా పట్టించుకోకు, పరాజితుడను అయినాను

అన్నప్పుడే ఆ బంధాన్ని విడిచిపెట్టు" అంటూ సర్పబంధంతోని రహస్యాలను మరొకసారి ఆమెకు జ్ఞాపకం చేసాడు తండ్రి

మనసులో తండ్రిమాటలు మననం చేస్తూ బరిలోకి దిగింది తుల్యభాగ అంతసేపూ విశ్రాంతిని పొందివచ్చిన మహాదేవుడు బెబ్బులిలా విజృంభించినాడు. కాని రవంత సేపటికే అతనికి ఆయాసమూ అలసటా ఆవహించినాయి. త్రాగిన నీరు తిన్న మధుర ఫలాలు అవయవాలు చురుకుతనాన్ని మందగింపచేసినాయి

అవకాశం దొరకగానే పరవళ్ళు త్రొక్కే మహా పద్మసర్పంలా విజృంభించింది. తుల్యభాగ వెనుకతట్టునించి అతని ముంగాళ్ళకు తన ముంగాళ్ళను తాడులా పెనవేసింది. అతడు దబ్బుమని నేలమీద పడిపోయినాడు.

ఆమె తన బాహువులతో అతని వక్షాన్ని దండచేతులతో చుట్టి బంధించింది. కాండాన్ని తీగ అల్లుకున్నట్లు అతని శరీరానికి చుట్టూ అల్లుకుపోయి బాహువులను బంధించటం ప్రారంభించిందామె.

మహాదేవునికి ఊపిరి సలపటం నిలిచిపోయింది

అతడు సర్పబంధంతో బంధితుడు అయినాడు.

కొండచిలువ వేటగా చిక్కిన ప్రాణి శరీరాన్ని చుట్టి ఎముకలగూడును నుగ్గు నుగ్గు చేసినట్లుగా కాళ్ళను చేతులను మరింతగా బిగించటం ప్రారంభించిందామె.

మహాదేవుని ఎముకలగూడు నొచ్చుకోవటం ప్రారంభించింది మరొక పంక ఊపిరి సలపటం నిలిచిపోయింది.


ఊపిరి సలప బాధ, ఎముకలు స్థానభ్రంశమయి, శిథిలమయిపోతున్న బాధ-రెండువిధాల బాధలతో కొద్దిసేపటికే అలసిపోయినాడు మహాదేవుడు.

తిన్న మధుర ఫలాలు త్రాగిన మితిలేని నీరు నోటనించి బహిర్గతమయింది. ఆ తరువాత నవరంధ్రాలనించీ రక్తధారలు ప్రవహించడం ప్రారంభించింది

మహాదేవుడు చిత్తు చిత్తు అయినాడు. 'ఓడిపోయినాను' అంటూ దీనంగా రోదించటం ప్రారంభించినాడు. అతనికి ప్రాణభిక్షపెట్టి విడిచి పుచ్చింది తుల్యభాగ !

(సశేషం)

యర్రంశెట్టి శాయి హ్యూమరాలజీ-6



కరాటే చదువులు

చాలా హడావుడిగా ఉందా ప్రాంతం.

ఆవరణమంతా కార్లతోనూ స్కూటర్లతోనూ, సైకిళ్లతోనూ నిండిఉంది. వరండాలో వేసిన బెంచీలమీద వాటి తాలూకూ ఓనర్లందరూ ఆ పబ్లిక్ స్కూల్ గురించీ, దాని స్టాండర్డ్ గురించీ చాలా ఎగ్జయిటింగ్‌గా మాట్లాడుకుంటున్నారు.

గొడవ కొంచెం ఎక్కువయ్యేసరికి ప్యూన్ బయటికొచ్చాడు ఆఫీస్‌లో నుంచి "ష్! సైలెన్స్!" అన్నాడు గట్టిగా.

అంతా నిశ్శబ్దం అయిపోయారు.

"ఎందుకవయ్యా – గట్ల లోల్లి పెడతారు! ఇదేం స్కూలనుకున్నా మీ ఇల్లనుకున్నా?" కోప్పడ్డాడు ప్యూన్.

అక్కడున్నవాళ్లలో గెజిటెడ్ ఆఫీసర్లున్నారు, కోటీశ్వరులైన వ్యాపారులున్నారు మాలాంటి గుమాస్తాగాళ్ళూ ఉన్నారు.

అయినా ఎవ్వరూ జవాబివ్వలేదు.

జవాబిస్తే ఆ ప్యూన్‌కి ఆగ్రహం కలుగుతుందనీ, ఆ ప్యూన్‌కి ఆగ్రహం కలుగుతే ఆ ప్రిన్స్‌పాల్‌కి ఆగ్రహం కలుగుతుందనీ, ఆ ప్రిన్స్‌పాల్‌కి ఆగ్రహం కలుగుతే ఆ మహాప్రఖ్యాతి గాంచిన పబ్లిక్‌స్కూల్లో తమ తమ పిల్లలకు సీటు దొరకదనీ అందరికీ తెలుసు.

గోపాల్రావ్ ప్రాస్పెక్టస్ తీసి అందులోని రూల్స్ మళ్ళీ చదివాడోసారి. అంతకుముందు వారం రోజుల్నుంచీ ఇద్దరం ప్రాస్పెక్టస్‌లో ప్రతిలైనూ చదివించుకుని అర్థం చేసుకుంటూనే ఉన్నాం! అయినా ఏదో భయం!

"గురూ! మనవాళ్ళను అలా చెట్టుకిందకు తీసుకెళ్ళి ఓసారి మళ్ళీ అన్నీ అప్పజెప్పించుకుందామా?" అడిగాడు గోపాల్రావ్.

"పద!" అన్నాను.

నేను కిరణ్‌గాడిని, వాడు చిన్నిగాడిని నడిపించుకుంటూ దూరంగా ఉన్న ఓ చెట్టుకింద వెళ్ళి నిలబడ్డాం.

"ఒరే చిన్నీ చెప్పమ్మా! వాటీజ్ యువర్ నేమ్?" అడిగాడు గోపాల్రావ్

"మైనేమీజ్ కె. శరత్‌బాబు"

"వాటీజ్ దిస్?" అన్నాడు వాడు పుస్తకంలో పిల్లిబొమ్మ చూపించి.

"దిసిజ్ కాట్ సి.ఎ.టి. కాట్!"

"టెల్ మీ ఆల్ఫాబెట్స్ ఫ్రం ఎ-టు - జెడ్-"

వెంటనే వాడు ఎబిసిడీలు ఊపిరి తిరగనంత స్పీడుతో చెప్పేశాడు.

"ఇంకేం ఢోకాలేదులేరా?" అన్నానేను ధైర్యం తెచ్చుకుని

"అవును!" సంతృప్తంగా అన్నాడు వాడు.

తర్వాత ఇద్దరం కలిసి కిరణ్‌గాడిని కూడా టెస్ట్ చేశాము.

అడగడం ఆలస్యం ఠకీమని చెప్పేశాడు వాడు.

ఒకటా - రెండా?

అంతకుముందు మూడు నెలలనుంచీ వాళ్ళను చిత్రహింసలుపెట్టి వాళ్ళుపెట్టే చిత్రహింసలు భరించి నేర్పించాము అవన్నీ! లేపోతే వాళ్ళకి మంచిస్కూల్లో ఎడ్మిషన్ దొరకదని తెలుసుకదా! మళ్ళీ ఇద్దరం వెళ్ళి బెంచీలమీద కూర్చున్నాం.

మమ్మల్ని చూసి మిగతావాళ్ళుకూడా వాళ్ళ పిల్లల్ని చెట్లకిందకు తీసుకెళ్ళి వాళ్ళతో అన్నీ చెప్పిస్తున్నారు.

హఠాత్తుగా ప్యూన్ మళ్ళీ తలుపు తీసుకుని బయటికొచ్చాడు.

"అరె! ఎన్నిసార్లు చెప్పాలివయ్యా సైలెన్స్‌గుండమని! ఏయ్ - ఇగో నీకే చెప్పేదిది - ఎందుకట్ల లొల్లి పెడుతున్నవ్?" ఓ గెజిటెడ్ ఆఫీసర్ని పట్టుకుని దబాయించాడతను,

గెజిటెడ్ ఆఫీసరు ఖంగారుపడ్డాడు. "పిల్లలకు కోచింగ్ ఇస్తున్నాను-" అన్నాడు దీనంగా.

"అదంతాగిప్పుడు చేస్తారువయ్యా - ఇన్నిదినాలకెల్లి ఏంజేసినావ్! ఇంక బంద్‌చెయ్ -" అని అందరివేపూ ఓసారి చూసాడు.

"హెచ్ శ్రీనివాసరావ్ ఎవురు" అనడిగాడు అందరి మొఖాలవంక సెకెండ్‌రౌండ్ చూస్తూ.

"నేనే." అంటూ ఓమూల వాళ్ళపాపకు బిస్కెట్లు తినిపిస్తున్న వ్యక్తి లేచి నిలబడ్డాడు.

"పాపన్దీసుకుని లోపలకు నడు!"

అతను ఖంగారుగా పాపచేతిలో బిస్కెట్లులాగి అవతల పారేసి ప్రిన్సిపాల్ రూమ్‌లోకి ఈడ్చుకుపోయాడు.

అందరూ ఊపిరి బిగపట్టేశారు.

లోపల ఏం జరుగుతుందా అన్న ఆత్రత .

పావుగంట తర్వాత చెమటలు తుడుచుకుంటూ బయటికొచ్చాడతను. అందరం అతనిచుట్టూ మూగాము.

"ఏమి అడుగుతున్నారండీ?" అన్నాడొకతను.

"ఏమిడిగితే ఏంలాభం లెండి - ఎడ్మిషన్ దొరకలేదు-" అన్నాడతను నీరసంగా అక్కడినుంచి వెళ్ళిపోతూ. అందరికీ భయం పట్టుకుంది.

పాప క్షమాపణ

ఒకనాడు ఒక పేదపిల్ల రాణిగారి పూలతోటలోకి ధైర్యముగా అడుగు పెట్టి, తోటమాలితో డబ్బు తీసుకొని గులాబీలను రెంటిని తన వ్యాధిగ్రస్తురాలైన తల్లికోసం ఇవ్వమని వేడుకొంది. రాణిగారి తోటలోని పూలు అమ్మే అధికారం తోటమాలికి లేదు. అందుకే అక్కడ అమ్మకానికి పూలు లేవని చెప్పాడు. పాపం ఆపిల్ల చిన్నబోయిన ముఖంతో వెనుదిరిగింది. తోటలో వున్న రాణిగారు ఇదంతా చూచి నిరాశతో వెళ్తున్న ఆపిల్లను పిల్చి, ఇక్కడ పూలు అమ్మకానికి కాదు గాని, రాణీగారు తలచుకుంటే వీటిని బహుమానంగా ఇవ్వగలరని చెప్పి తన గంపలోని శ్రేష్టమైన పూలలో కొన్ని తీసియిస్తూ, "ఇది నీ తల్లికి బహుమానం. ధర యివ్వక్కరలేదు. పూలతోపాటు నాప్రేమను కూడా నీతల్లికి అందజేయి" అని పలికింది.

ప్రియ పాఠకులారా। పాపక్షమాపణ కూడా ధరచెల్లించి ఎవరూ కొనలేరు. చేసిన పాపానికి ప్రాయశ్చిత్తముగా పేదలకు దానంచేసి, ధర్మ వ్రతాలు కట్టించినంత మాత్రాన సంతోషించి పాప క్షమాపణ చేయటానికి దేవుడు లంచగొండి కాదు. ఉచితంగా పాప క్షమాపణ చేయటానికి సిద్ధంగావున్నాడు. పశ్చాత్తాపముతో పాప మార్గ ను విడచి ఆయన చెంతకు వచ్చేవారందరికి ఈ పాప క్షమాపణ ఉచితం. దీనిని విశ్వసించి ఆ ప్రభువును అంగీకరిస్తే ఈ క్షమాపణతోబాటు ఈ లోకములో కాపుదల, పరలోకములో నిత్య జీవనం.

ఉచితం !	ఉచితం !
కరుణామయుడైన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన కమనీయ బోధలు తెలియజేసి, మీ జీవితాలను ఆనందమయం చేసుకోవటానికి ఉపయోగపడే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే, ఈ రోజే మీ చిరునామా మాకు వ్రాయండి వెంటనే పుస్తకం పంపుతాము.	డా॥ ఎస్. జాన్ డేవిడ్, పోస్టుబాక్సు నెం. 14, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా (ఏ. పి)

Gospel Message

మరోవ్యక్తిని లోపలకు తీసుకెళ్ళాడు ప్యూన్.

అతను బయటకొచ్చాక అందరూ మళ్ళీ అతనిచుట్టూ మూగేశారు.

"ఏమడిగాడండీ పాపను?" ప్రశ్నించాడొకతను కాగితం పెన్నూ రెడీగా పట్టుకుని.

"పాపనేమీ అడగలేదండీ!" బెంచీమీద కూలబడుతూ అన్నాడతను

"మరి"?

"నన్నే అడిగాడు ప్రశ్నలన్నీ"

"మిమ్మల్నా?" అందరి గుండెలూ గుభేల్‌మన్నాయ్.

"అవును!"

"ఏమడిగారు?"

"పేరీజ్ మూర్ అయ్‌లెండ్" అనడిగారు.

"ఆ!" అందరూ అదిరిపడ్డారు.

"మూర్ అయ్‌లెండా?" ఓ లక్షాధికారి తెల్లబోతూ అడిగాడు

"అవును."

"అంటే ఏమిటనలది?"

"అది ఒక ద్వీపం అటండీ! ఎక్కడుంది అనడిగారు." విసుక్కుంటూ చెప్పాడావ్యక్తి తెలుగులో.

"ద్వీపం అంటే?" మళ్ళీ అడిగాడా బిజినెస్‌మెన్.

"ద్వీపం అంటే కూడా తెలీదుటయ్యా" ఇంకెవరో పోజుతో అడిగాడు

"ద్వీపం అంటే మూడు వేపుల నీరు ఒక వేపు నేల ఉంటుంది." అన్నాడు ఒకతను తెలిసినట్లు.


"కాదు." ఇంకెవరో అరిచారు.

"ద్వీపం అంటే చుట్టూ సముద్రం మధ్యలో భూమి ఉంటుంది."

"చుట్టూ సముద్రమే ఉండనక్కరలేదు. నదినీరు చుట్టూ ఉన్నా దానిని ద్వీపమే అంటారు." అన్నాడు గెజిటెడ్ ఆఫీసరుగారు.

"కాదు." తను తాలూకాఫీసులో ఎల్డీసీగా పని చేస్తున్నానని అంతకు ముందే పరిచయం చేసుకున్నాయన ఎదురుతిరిగాడు.

"చుట్టూ నీరుఉంటే దానిని లంకఅంటారు సముద్రం ఉంటే ద్వీపం అంటారు." అన్నాడతను.



కొంతమంది ఆలోచనలో పడ్డారు అతనిమాటలు నిజమా కాదాఅని!

"ఇంతకూ ఆ మూర్ ద్వీపం ఎక్కడుందసలు?" గోపాలరావ్ బుర్ర గోక్కుంటూ నన్నడిగాడు.

"సౌత్ అమెరికా దగ్గర-" అన్నానేను తడుముకోకుండా.

"కరెక్ట్! బ్లాక్‌సీలో ఉందది-" అన్నాడు మరో ఆఫీసరునవ్వు నవ్వుతూ.

"కాదు- మన ఇండియా దగ్గరే ఉందది -" అన్నాడు మరొకతను. అంతా ఆశ్చర్యపోయాడు.

"మన ఇండియా దగ్గరా?"

"అవును బంగాళాఖాతం సముద్రంలో ఉంది-"

నో! ఇటీజ్ నాట్ బే ఆఫ్ బెంగాల్- అరేబియా సముద్రం-" అన్నారింకెవరో-

"అదికూడా కాదు. ఇండియన్ ఓషన్, అంటే హిందుమహా సముద్రం" అన్నాడు మరొకతను.

"అసలు మనకి మొత్తం ఎన్ని సముద్రాలున్నాయి?" అడిగారెవరో-

"అవి సరేగాని- అసలి ప్రశ్న మన పేరెంట్స్ ఎందు కడిగినట్లు?" ఒకాయన ఆలోచిస్తు అన్నాడు.

"అవును! నిజమే! మూర్ తీయ్ లెండ్ సంగతి మన కెందుకుట?"

ఈలోగా మరో వ్యక్తి ప్రిన్సిపాల్ రూంలోంచి బయట పడ్డాడు హుషా రుగా.

అందరూ అతని చుట్టూ మూగారు.

"మిమ్మల్నేమేం అడిగారు?"

"19 × 19 ఎంతో చెప్పమన్నారు. ఠకీమని చెప్పేశాను. అంతే మా అబ్బాయికి సీటు యివ్వడానికి ఒప్పుకున్నాడు."

"అంటే మీ అబ్బాయి నేమీ అడగలేదా?"

"ఒక్క ముక్క కూడా అడగలేదు.."

"యిదెక్కడి విడ్డూరం. తండ్రిని ప్రశ్నలడిగి కొడుకుని లోయర్ కె జి. లో చేర్చుకోవడం?" ఒకాయన ఆశ్చర్యపోతూ అన్నాడు.

"వాళ్ళు తండ్రి ఇంటలిజెన్స్‌ని పరీక్షిస్తున్నారండి. తండ్రియింటిలిజెంట్ అయితే కొడుకూ యింటలిజెంటయి ఉంటాడని. కనుక అందరూ అలాంటి తెలివి గల పిల్లలనే స్కూల్లో చేర్చుకుంటే స్కూలుకి మంచి పేరొస్తుందనీ వాళ్ళ అభి ప్రాయం." ఒకాయన వివరించాడు.

"నన్నడగితే అలా అనుకోవడం పరమ తెలివితక్కువతనం" అన్నాడు. ఆఫీసరుగారు.

"ఎందుకని"

"పండిత పుత్ర: పరమ శుంఠ:" అని మన పూర్వీకులు ఘోషించలేదు టండీ?"

"అవును! వారు చెప్పింది నిజమే. కావాలంటే చరిత్ర తిరగేసుకోండి. గొప్ప గొప్ప వారి పుత్రులంతా వెధవలే. ఈనాటి రాజకీయాలకు కూడా వర్తిస్తుం దిది...." అన్నాడు సర్వే ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్న ఆఫీసరుగారు.

"అది సరే గాని 19 × 19 ఎంత?" గోపాల్రావ్ నన్నడిగాడు. నేను పంధొమ్మిదో ఎక్కం పైనుంచి లోలోపలే చదువు కోవడం ప్రారంభించాను గానీ ఆరు పంధొమ్మిదిల దగ్గర కొచ్చేసరికి ఆగిపోతుంది.

అందరూ ఆన్సర్ కోసం ఆశగా నా వంక చూడం గమనించేసరికి అక్కడున్న వారెవరికి తెలీదనే నాకు అర్థమైపోయింది.

వెంటనే ఓ కాగితం పెన్ను తీసుకుని త్వరత్వరగా 19 × 19 లెఖ్ఖ కట్టడం ప్రారంభించాను

"మూడు వందల అరవయి ఒకటి.–" ఆన్సర్ అందరికి గట్టిగా చదివి వినిపించాను.

అప్పటికప్పుడే అందరూ వరండా అంతా తిరుగుతూ పంధొమ్మిది పంధొమ్మిదులు– మూడొందల అరవయి ఒకటి అని మననం చేసుకోసాగారు. మరో పెద్దమనిషిని లోపలకు పిలిపించారు.



ఆయన దిగాలు పడిన ముఖంతో బయటికొచ్చాడు. కాసేపటికి అందరూ ఆయనను చుట్టు ముట్టేశారు.

"మిమ్మలేమ్మడిగారు.?" అడిగాడు గోపాల్రావ్ ఆత్రుతగా

"నన్నేమీ అడగలేదు. నేను రేల్వేలో ఎల్డీసీ గా పనిచేస్తున్నానని తెలిగానే సీటు దొరకదు వెళ్ళిపొమ్మన్నారు"

"అదేమిటి?" అందరం ఆశ్చర్యపోతూ అడిగాము.

"ఈ స్కూలు ఫ్యూసుక్కూడా మా కంటె ఎక్కువ జీతం వస్తుందిట! కనుక మాలాంటి లో క్లాస్ వాళ్ళకు అడ్మిషన్ యివ్వరట.–"

ఈ లోగా మరో వ్యక్తి లోపల్నుంచి ఆనందంగా బయటకు రావటంతో అందరూ అతని దగ్గరకు పరిగెత్తారు.

"మా బాబుని ఎబీసిడీలు చెప్పమన్నారు. వాడు తడుముకోకుండా చెప్పేశాడు, అంతే ఎడ్మిషన్ యిచ్చేశారు.–"

ఆ మాట వినేసరికి అందరికి బోలెడు ధైర్యం వచ్చింది.

నేనూ గోపాల్రావ్ కిరణ్‌గాడిని చిట్టిగాడిని కూర్చోబెట్టి మళ్ళీ ఏబీసిడీలు చెప్పించాము.

ఈలోగా గోపాల్రావ్ పేరు పిలవనే పిలిచారు.

ఇరవయి నిమిషాల తర్వాత సీరియస్‌గా వచ్చాడు. అందరూ మామూలుగానే వాడిచుట్టూ మూగాము.

"ఏమడిగరు?"

గోపాల్రావ్ హఠాత్తుగా పూనకం వచ్చినట్లు ఊగిపోయి, పళ్ళు బిగపట్టి, చిన్నిగాణ్ని పట్టుకొని బాదగొట్టసాగాడు.

అందరూ కలసి వాళ్ళిద్దర్ని విడదీశాం.

"రాస్కెల్- నెలరోజులనుంచి ప్రాక్టీస్ చేయించామా? వీడు లోపల కెళ్ళాక నోరు విప్పడే! వాటీజ్ యువర్ నేమ్ అంటే మాట్లాడడు. పిల్లి బొమ్మను చూపించి వాటిజ్ దిస్ అంటే నవ్వుతాడు గాని నోరు మెదపడు ఎబిసిడీలు చెప్పమ్మా అంటే అడ్డంగా తలూపుతాడు-"

నా గుండెల్లో రాయి పడింది. బహుశా ఆదే రాయి అందరి గుండెల్లో పడినట్లుంది. ఎవరి పిల్లల్ని వాళ్లూ బుజ్జగించి వాళ్ళకు నేర్పిందంతా మళ్లీ వెళ్ళగక్కించటం ప్రారంభించారు.

నా పేరు రానే వచ్చింది.

కిరణ్‌గాడిని తీసుకుని లోపల కెళ్ళాను. ఒక కళ్ళజోడు అతను, ఓ బట్టతలతను, ఓ ఆంగ్లో ఇండియన్ ముసలామె కూర్చొని ఉన్నారు.

"హల్లో కిరణ్ - కమియర్ బాయ్"- అంటూ కిరణ్‌ని తన దగ్గరున్న స్టూల్ మీద కూర్చో బెట్టిందామె.

నేను వేరే కుర్చీలో కూర్చున్నాను.

"వాటీస్ యువ క్వాలిఫీకేషు? అందా ఆంగ్లో ఇండియన్ నా వేపు చూసి

నా కేమి అర్థం కాలేదు ఆమె మాటలు. ఎందుకయినా మంచిదని ఓ చిరునవ్వు నవ్వాను మాట్లాడకుండా.


"వ్యాయు లాఫిన్?'' అందామె మళ్ళీ!

నాకు భయం మొదలయింది! ఆమె మాట్లాడే భాష ఇంగ్లీషులాగానే వుంది కాని ఇంగ్లీషు మాత్రం కాదు.

మళ్ళీ ఓ సారి నవ్వి బట్టతలాయన వేపు చూశాను.

"వయ్ డోంట్ యు అన్సర్ ?" అన్నాడతను చిరాకుగా.

నాకు చెమటలు పట్టాయి....


ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
CRANE
SUGANDHI SUPARI
TRADE MARK
25P
SPECIAL
CRANE
BETEL NUT POWDER
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
CRANE
BETEL NUT POWDER
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.

"మీరేమంటున్నారు? అనడిగాడు ఆయనను దీనంగా. కళ్ళజోడతను నా పరిస్థితిని చూసి జాలి పడ్డాడు.

"అతనికి ఇంగ్లీష్ రాదు కాబోలు-" అన్నాడు వాళ్ళందరితోను జాలిగా.

"అవునండీ! నేను తెలుగు మీడియం" అన్నాను వినయంగా.

"మై గాడ్" అన్నాడు బట్టతల వ్యక్తి బట్టతలను సవరించుకుంటూ.

''కిరణ్- టెల్ మి- వాటిజ్ యువర్ నేమ్?" అడిగిందామె వాడు నావేపు చూశాడు.

''కమాన్- వాటీజ్ యువర్ నేమ్? చెప్పు-" అన్నాన్నేను వాడితో వాడు అందరివేపు చూశాడొకసారి, నోరు మెదపలేదు- ఆమె మళ్ళీ అడిగింది, వాడు మళ్ళీ అందరి మొహాలు చూశాడు. నాకు వాడిమీద ఒళ్లు మండిపోయింది, చెంపలు పగల కొట్టాలన్న కోరికను, అతి కష్టం మీద అణచుకున్నాను.

"చెప్పు- నీ పేరు చెప్పు." అన్నాను ఆతృతగా.



వాడు నోరు కదపలేదు.

"టెల్ ఎ బి సి డి ...." అందామె.

వాడు ననేమిరా పలకలేదు.

"ఏ బి సి డి చెప్పరా? అన్నాన్నేను కసిగా.


వాడు మాట్లాడలేదు.

"ఓ-వెరీపూర్ ...." అందామె మళ్ళీ.

నాకు అర్థమైపోయింది వాడికి సీటుదొరకడం దుర్లభమని!

"సారీ-సీటు దొరకదు" అన్నాడు కళ్ళజోడు.

"వీడు కొంచెం కొత్త ఫీలవుతున్నాడండీ! అందుకని చెప్పడానికి జంకుతున్నాడు. అంతే! నిజానికి వాడికి అన్నీవచ్చు. కొన్ని పదాలుకూడా చెప్పగలడు-" బ్రతిమాలుతూ అన్నాను.



ఎలుకతోక స్టైల్

డి.వి.యస్.మూర్తి

"సారీ-మిస్టర్-పోనీ మీకయినా మంచి మార్కులొస్తే తీసుకునేవాళ్ళం-" అన్నాడతను.

"నాకా? నాకు మార్కులేమిటి?"

"ఈ ఇంటర్వ్యూలో మేము పేరంట్సనీ, పిల్లలకూ కూడా వాళ్ళ కెపాసిటీ చూసి మార్కులేస్తాము...."

"అదేమిటి? చదివేది వాళ్ళయితే మమ్మల్నెందుకు పరీక్షించడం?"

"ఇంటి దగ్గరకూడా పిల్లల విషయంలో జాగ్రత్త తీసుకునే తెలివిగల తల్లిదండ్రులుంటేనే సీటు ఇవ్వాలని మా మేనేజ్‌మెంట్ నిర్ణయం! యూ కెన్ గో-ఓ-మీరు తెలుగు మీడియం కదూ—మీరిక వెళ్ళవచ్చు-"

నేను కిరణ్‌గాడిని బయటికి ఈడ్చుకొచ్చాను.

"ఏమయింది?" అడినారు జనం చుట్టూ మూగి.

"నేనూ, మా కుర్రాడు ఇద్దరం ఫెయిలయ్యాం-" అన్నానేను.

పిల్లలను తీసుకుని నేనూ గోపాల్రావ్ బయటికొస్తుంటే ఓ కారు ఎదురొచ్చి ఆగింది. వెనుక సీట్లో కూర్చున్న వ్యక్తి కారు దిగుతూనే నన్నుచూసి

"అరె-! నువ్విడకొచ్చినావేమి సంగతన్నా?" అన్నాడు నన్ను గుర్తుపట్టి

"ఏం లేదు రాములూ! వీళ్ళిద్దరికీ స్కూల్లో ఎడ్మిషను ట్రై చేద్దామని...."

ఈ లోగా ప్యూన్ పరుగుతో వచ్చి అతనికి సెల్యూట్ కొట్టి నిలబడ్డాడు.

"అరెయ్—ఇగో- సూడు- ఈ దొరల్ని తోలుకపోయి నా కమరలో కూర్చుండబెట్టు-నేను ప్రిన్సిపాలుడితో జరంత మాట్లాడేస్త। పదంద్రన్నా। ఆడ కూర్చోండ్రి। అప్పుడే వస్తా।" అని సరాసరి ప్రిన్సిపాల్ రూమ్‌లో కెళ్ళి పోయాడు. నేనూ గోపాల్రావ్ ప్యూన్‌తో పాటు మేడమీద కెళ్ళి సెక్రటరి అని బోర్డు ఉన్నగదిలో వెళ్ళి కూర్చున్నాము. ఎయిర్‌కండిషన్ ఏర్పాటు ఉండటం చేత చాలా చల్లగా ఉందాగది లోలోపల చాలా ఖరీదయినా ఫర్నిచర్.

"ఇప్పుడు నీతో మాట్లాడినతను ఈ స్కూలు సెక్రటరీయా?" అడిగాడు గోపాల్రావ్ ఆశ్చర్యంలో.

"అలాగే కనబడుతోంది।" అన్నాను ఆశ్చర్యంనుంచి తేరుకుంటూ

"ఏట్లా తెలుసు నీకతను?"

"నేను ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసేటప్పుడు పరిచయం। సారా దుకాణం కంట్రాక్టర్-ఆ ఏరియాలో రౌడీ-"

రాములు లోపలి కొచ్చి కూర్చున్నాడు.


"అ। చెప్పన్నా। నువ్వు ఎడ్మిషన్ గురించి వచ్చినావు?"

"అవును। అదే సరే గానీ ఈ స్కూలు...."

"నాదే అన్నా। గుడుంబ దందా నడిచినంత కాలం మంచిగానే ఉండెగానీ, ధూల్ పేటలో పోలీసుల జులుం ఎక్కువయిందన్నా। ఇక అళ్ళతో కిరికిరెందు కని ఆ దందాబంద్ జేసి ఈ స్కూల్ దందా షురూజేసిన।-ఇదో-నిజం చెప్తున్న-ఇను। ఈ స్కూల్ నడిపేదందలో ఇంత లాభముందనీ ముందగాలే ఎరికుంటే నేను ఆ పాల్తు గుడుంబ పక్కతే పోకపోతుండె। పెద్ద పెద్దోండ్లు వచ్చి స్కూల్ల సీటు గురించి క్యూల నిలబడుతున్నారు। ఇక పైసలు ఎన్ని గట్టమంటె అన్ని కట్టనికి తయారు- రెండేండ్ల కిందట ఇరవై వేలతో ఈ స్కూలు షురు జేసిన। గిప్పుడు కమాయ్ ఎంతనో ఎరుకనా? రెండు లక్షలు. గిట్లుండాల దంద అంటే।

నేనూ గోపాల్రావు నివ్వెరపోయి వింటూండిపోయాము అతని మాటలు.

"అది సరే గాని పిల్లలిద్దరికి ఎడ్మిషన్ కావాలి మీ స్కూల్లో। ఇప్పి స్తావా?" అడిగాన్నేను అయిష్టంగానే గుడుంబా వ్యాపారం చేసే ఓ రౌడీ నడిపే స్కూల్లో మా పిల్లలు చదువు నేర్చుకోవడం నాకు నచ్చలేదు. రాములు ఓ నిము షం మాట్లాడలేదు. ఏదో ఆలోచనలో ఉన్నాడు.





"పోనీలే-కష్టమయితే ఇంకో స్కూల్లో ప్రయత్నిస్తాము" అన్నాను నేను అతని ధోరణి చూచి,

"కష్టం గురించి కాదన్నా! నేను వేరేవిషయంగురించి సోంచాయిస్తున్నా."

"ఏమిటది?"

"నువ్వు నాకు చాలాసార్లు మదద్ చేసినావ్। గనంటప్పుడు-నీకు నిజం చెప్పకుండ లోపట జేయటానికి నాకిష్టలేదు. నీ పిల్లగాడు భీ నా పిల్లగాడి లెక్క చూడాలి గదా। వీళ్ళను వేరే మంచి స్కూల్లె జేర్పించు। నా స్కూలు మంచిగ లేదు-"

నేనూ గోపాల్రావ్ మొఖాలు చూచుకున్నాం। ఆ స్కూలు ఎంతో గొప్ప దన్న పుకార్లు వినే మేము అక్కడికొచ్చామసలు.

"నీ స్కూలు ఎందుకని మంచిదికాదు?" అడిగాన్నేను.

"ఏమి జెప్పాల। సదువు మంచిగుండదు-"

"అదేమిటి? ఎక్కువ ఆంగ్లో ఇండియన్ టీచర్లున్నారు కదా?"

"అగో-అక్కడనే లోపటయేది అందరూ। ఆ చట్‌కారోళ్లు ఏం సది విన్రనుకుంటున్నావ్? ఎనిమిదో కలాసు. అదికూడా పాస్ కాలే। తప్పిన్రు। ఇంక వాళు పిల్లగాండ్ల కేమ్ జెప్తరు? వాండ్లకే తెలియకపాయె ఇంక మిగిలిన నోండ్లలో ఇద్దరు పోరిలు మా బంధువులే ఇద్దరూ అయిదో క్లాస్‌తోనే బంద్ చేసిన్రు. ఈళ్ళందరికీ జరంత-ఇంగ్లీష్ మంచి గొస్తది గనుక నడిచి పోతున్నది.

లేకుంటే అప్పుడే కిరికిరవుండె అసలు నా కొడుకులిద్దరు ఏడ జదువు తు(న్రో నీ కెరుకనా?"

"ఎక్కడ"

"గవర్నమెంట్ స్కూల్ల అడఫీజు తక్కువ. సదువెట్లైయిన జెప్పనీగాని మంచి టీచరొకని ట్యూషన్ పెట్టిన।—"

"సరె వస్తా" అన్నా నేను లేచి నిలబడుతూ.

"ఇగో ఒక్కమాట. ఈ మాట ఎవల్తోనూ చెప్పకు మళ్ళా-"

"అబ్బే-చెప్ప. నేనేందుకు చెప్తాను?"

"గదే అంటున్న నువ్వు నా పాత దోస్తీ వని చెప్పిన-"

నేనూ గోపాల్రావ్ బయటి కొచ్చాం।

"దీసీజ్ టూమచ్-" అన్నాడు గోపాల్రావ్.

టూ మచ్చేనని నేను అంగీకరించాను.

"ఇప్పుడేంజేద్దాం?" అడిగాడు గోపాల్రావ్.

"సెయింట్ ఆంథోనీ కిండర్ గార్డెన్ స్కూల్ కెల్దాం పద.

"అక్కడ మాత్రం దొరుకుతుందంటావా?"

"ప్రయత్నం చేయక తప్పదుకదా"

ఇద్దరం సెయింట్ ఆంథోనీ స్కూలుకి చేరుకున్నాం సైకిల్ మీద. అక్కడి వ్యవహారం కొంచెం ప్రోత్సాహకరంగానే కనిపించింది.

ప్రిన్సిపాల్ అప్పటికప్పుడే కిరణ్‌గాడిని, చిన్నిగాడిని ఇంటర్వ్యూ చేసి. రిజల్ట్ కూడా పావుగంటలో చెప్పేశాడు. సీటు దొరికిందట. వెంటనే చెరో ఆరూ వందలూ ఎడ్మిషన్ ఫీజుగా కట్టేయాలట.

"ఇప్పుడంత డబ్బు తేలేదండీ, రేపు కడతాం" అన్నాడు గోపాల్రావ్.

"ఊహు రేపటికయితే గారంటి లేదండీ. ఈ లోగా ఇంకెవరయినా వస్తే ఎడ్మిషన్స్ క్లోజయిపోతాయ్ తరువాత మీ ఇష్టం-"

"పోనీ ఓగంట టైమిస్తారా?"

ఆయన టైమ్ చూచుకున్నాడు.

"ఓ. కే.-గంట టైమిస్తున్నాను-" అన్నాడు చిరాగ్గా.

గోపాల్రావ్ సైకిల్‌మీద రివ్వున దూసుకెళ్ళి అరగంట తర్వాత నురగలు కక్కుకుంటూ వచ్చి ఇద్దరికీ ఫీజు కట్టేశాడు.



చొట్టిముడి (వెమన్ స్టైల్)

టి.వి.యస్. మూర్తి

"హమ్మయ్య పెద్ద సమస్య తీరిపోయింది" అన్నాడు కట్టాక. సరిగ్గా అప్పుడే ఓ పెద్ద మనిషి హడావుడిగా స్కూలు గేటు దగ్గర్నుంచీ మా వేపు వచ్చాడు.

"ఫీజు కట్టేశారా?" అన్నాడు ఆత్రుతగా.

"ఆ కట్టేశాం-ఎందుకలా అటగారు?" అన్నాను ఆశ్చర్యంగా.

గాలిలోకి చేతులు ఎత్తి "గోవిందా-గోవిందా" అంటూ అరిచాడు దణ్ణం పెడుతూ. మాగుండెల్లో రాయి పడింది.

"ఏమిటది? ఎందుకలా అంటున్నారు?" అడిగాడు గోపాల్రావ్ పాలిపోయిన మొఖంతో.

"ఏం ఎందుకని."

"ఎందుకేమిటండీ మా వాడిని కిందటేడు ఈ స్కూల్లో జేర్పించాను. వాడికి లెక్కల్లో ఎ+బి హోల్ స్క్వేర్ అంటే ఎ-స్క్వేర్ × బి-స్క్వేర్ అని చెప్పాడట ఆ ఇడియట్, వీడింక పిల్లలకేం నేర్పుతాడు?"

"అంటే లెక్కల మాష్టారికి లెక్కలు తెలీదా?"

"గోవిందా-గోవిందా అసలు లెక్కల మేష్టరంటూ ఒకడుంటే కదా. ప్రిన్సిపాలే సెవెన్త్ క్లాస్ లెక్కలు, సైన్సు చెప్తాడు. అందుకే మొన్న పరీక్ష కెళ్ళిన ముప్ఫయ్ మంది కుర్రాళ్ళలో ఇరవై మంది ఫస్ట్ క్లాస్‌లోనూ, మిగతా పదిమందీ సెకండ్ క్లాస్‌లోనూ తప్పారు."

"తప్పారా?"

"ఆస్పను-ఫస్ట్-సెకండ్ క్లాసుల్లో-"

"దేముడో-ఇప్పుడేమిటి చేయడం?"

"ప్రజాసేవ చేయడం. ఈ గేటు దగ్గర కాసేపు రోజూ కూర్చుని-కొత్తగా బలి అయేందుకు వచ్చేవాళ్ళను రక్షించండి-" అనేసి వెళ్ళిపోయాడతను.

గోపాల్రావ్ నేనూ ఒకరి మొఖాలొకరు చూచు కున్నాం.

"పద-మన ఫీజు మన కివ్వమని అడుగుదాం-" కోపంగా అన్నాడువాడు.

"వాడివ్వనంటే-"

మర్డర్ చేసేద్దాం. "జైల్లో గడపడానికి నేను సిద్ధంగా ఉన్నాను."

ఇద్దరం మళ్ళీ ప్రిన్సిపాల్ గదిలోకి జొరబడ్డాం,

"మా ఫీజు మాకిచ్చేయ్." అన్నాడు గోపాల్రావు చొక్కా చేతులు పైకి మడిచి,

"ఒక్క సారి ఫీజు కట్టాక-ఏ పరిస్థితుల్లోనూ తిరిగి ఇవ్వబడదని రసీదు వెనుక రాశాం కదా?"

"ఇవ్వకపోతే మొఖం పగల గొట్టాలని మాకు రూలుంది-"

అతను కోపంగా కుర్చీలోంచి లేచాడు.

"అసలు ఎందుకు వాపస్ ఇవ్వాలి నేను-"

"ఎందుకంటే నీ బోడి స్కూల్లో క్వాలిఫైడ్ టీచర్లు లేరు గనుక-"

"ఏ స్కూల్లో ఏడిచారు గనుక-నా స్కూల్లో ఉండటానికి?"

"మీ స్కూల్లో అందరూ ఫస్ట్ క్లాస్‌లో తప్పుతున్నారు."

"అది వాళ్ళ కర్మ! నేను 'పాస్ చేయటం' గారంటీ ఇవ్వటం లేదు."

"వాళ్ల కర్మ కాదు నీకు చదువు చెప్పటం రాకపోవడం మూలాన తప్పుతున్నారు."

"ఎవడాడు రాదంది."

"అయితే ఏ+బి హోల్ స్క్వేర్ ఎంతో చెప్పు."

"సడన్‌గా చెప్పమంటే ఎలా? ప్రిపేరవ్వాలి."

"పోనీ న్యూటన్స్ సెకండ్ లా ఆఫ్ మోషన్ ఏమిటో చెప్పు-"

"మొదటి లైను కొంచెం చెప్పండి. మిగతాది చెప్పేస్తాను."

"చస్తే చెప్పలేను-"

"అయితే నేనూ చెప్పలేను-"

"చెప్పలేకపోతే నా ఫీజు నాకిచ్చేయ్. రెండింట్లో ఏదోకటి చెయ్!"



కుంచె స్టైల్



జడకొయ్యమ్మకి

అతను చాలాసేపు ఆలోచించి ఏవేవో తప్పులు చెప్పటం మొదలు పెట్టాడు.

"నీకు రాదులే గానీ డబ్బిచ్చేయ్" అన్నాడు గోపాల్రావ్.

"నేనివ్వను."

గోపాల్రావ్ ఠక్కున వాడి చొక్కా పట్టుకున్నాడు. అంతే-అయిదు నిమిషాల పాటు అక్కడేం జరుగుతుందో నాకు తెలీలేదు. బల్లమీద వస్తువులూ, గోడలకున్న కాలెండర్లూ, కుర్చీలూ, చెత్తబుట్టా, ఫోనూ, అన్నీ ముక్కలు ముక్కలయి పోయినాయ్ వాళ్ల యుద్ధంలో. ఈ లోగా ఆ స్కూలు సెక్రటరీ కాబోలు వచ్చి గోపాల్రావుని పట్టుకోబోయాడు. మరో పక్కనుండి ఆ స్కూలు ప్యూన్ అతనికి సహాయంగా వచ్చాడు. ఇంక నేను చూస్తూ ఊరుకోలేకపోయాను. వాళ్ళిద్దర్నీ చెరో తన్ను తన్ని కింద పడగానే కుర్చీలు మీదవేసి నొక్కి పట్టాను. మరో అయిదు నిమిషాలు భీకర సంగ్రామం జరిగింది. బయట నిలబడ్డ కిరణ్‌గాడు చిన్నిగాడు లోపలికొచ్చి ఆ దృశ్యం చూసి ఎంతో ఆనందించారు. సినిమాలో ఫైటింగ్ సీనులో చూడడం వారికెంతో ఇష్టం అదే ఎదురుగ్గా జరుగుతోంది మరి.

"డాడీ-వాడిని పిస్టల్‌తో కాల్చేయ్-" అని సజెషన్ ఇచ్చాడు చిన్నిగాడు.

"డాడీ-వీడిని కత్తితో పొడిచెయ్-" అని సజెషన్ ఇచ్చాడు కిరణ్‌గాడు

హఠాత్తుగా ప్రిన్సిపాల్ మెడ గోపాల్రావు చేతుల్లో ఇరుక్కోవడంతో ఊపిరిరాడక "బాబోయ్ మీ డబ్బిచ్చేస్తాను. వదలండి" అనరిచాడు ప్రిన్సిపాల్.

ఇద్దరం బట్టలు దులుపుకుంటూ లేచి నిలబడ్డాం. ప్రిన్సిపాల్ చేతిమీది నుంచీ రక్తం కారుతోంది. గోపాల్రావు గాడి కన్ను వాచిపోయింది. నా కాలు ప్రాక్చరయిందేమో అనుమానం. చివరకు ఇద్దరికీ చెరో వందరూపాయలూ కాన్సిలేషన్ ఫీజ్ కింద తీసుకుని మిగతా డబ్బిచ్చేశాడు ప్రిన్సిపాల్.

ఇద్దరం చిరిగిన బట్టలతోనూ, చెరిగి పోయిన జుట్టుతోనూ, ఒగరుస్తూ బయటికొచ్చిపిల్లలను + సైకళ్ళనూ నెమ్మదిగా తీసుకొని నడవ సాగాము

నాలుగడుగులు వేశామో లేదో శంకర్రావు ఎదురయ్యాడు. మా అవతారాలు చూసి ఆశ్చర్య పోయాడు

"ఏమిటీ అవతారాలు? స్కూలు ఫీజు వాపస్ గొడవేనా?" అడిగాడు నవ్వుతూ

"అరె నీకెలా తెలుసు?" ఇద్దరం ఉలిక్కి పడి అడిగాము

"స్కూల్స్ తెరిచే రోజుల్లో అందరం నాలుగు చోట్ల యుద్ధం చేస్తేనే గదా ఈ చెత్త స్కూల్స్ తప్పించుకునేది"

"నేను ఆరుగురు శక్రటరీలను, పధ్నాలుగు మంది ప్రిన్సిపాల్స్‌నీ కత్తితో పొడిచాను. ఫీజు వాపస్ కోసం"

"అంతమందినా?"

అవును మరి చాలాచోట్ల నేనూ కత్తిపోట్లు తిన్నాననుకో- తప్పదు మరి మన పిల్లల్ని ఆంధ్రప్రదేశ్‌లో చదివించాలంటే తల్లితండ్రులు ఈమాత్రం రిస్క్ తీసుకోవల్సిందే"

"ఒకవేళ ప్రిన్సిపాల్‌గా స్త్రీ ఉంటే ఎలా?" అడిగాడు గోపాల్రావు

"అప్పుడు మా ఆవిడను పంపిస్తాను. దానికి దానికి ఈ మధ్యే కరాటే నేర్పించాను దీని కోసమని. ముగ్గురు లేడీ ప్రిన్సిపాళ్ళను చావగొట్టి ఫీజు వాపస్ తీసుకొచ్చింది ఇప్పటికి- కనుక ముందు మీ భార్యలను కరాటే స్కూలుకి పంపించండి. వీలయితే మీరూ నేర్చుకోండి వస్తా- ఇంకో శెక్రటరీ ఈ పక్క కల్లు కాంపౌండ్‌లో కల్లు తాగుతున్నాడట వాడి అంతు తేల్చుకోవాలి "అంటూ కత్తి బయటకు తీసి పక్కనే ఉన్న కల్లు కాంపౌడ్‌లోకి పరిగెత్తాడు

"పద" అన్నాడు గోపాల్రావు

"ఎక్కడికి? అడిగాను"

రాజేశ్వరి

శైల కుమార్

చదువు కుంటున్న పుస్తకాన్ని ప్రక్కకునెట్టి విసుగ్గా ఒళ్లు విరుచుకున్నాడు డాక్టర్ రఘురామ్. టైం చూసాడు. సరిగ్గా ఒంటి గంట. బుర్ర వేడెక్కి నట్లు అనిపించింది. టీ తాగి చదువుకుందామా లేక నిద్రపోదామా, అనుకుంటూ బయటకి చూశాడు. మేఘాలేకుండా నిర్మలంగా గంభీరంగా వుంది ఆకాశం. మనిషి జీవితంలోని ఆశల్లా వెలుగుతున్నాయి నక్షత్రాలు. శీతల శ్వేత కిరణ సామ్రాజ్యాన్ని పాలిస్తున్న ఏకైక చక్రవర్తిలా చంద్రుడు- ఉండి ఉండీ చల్లటి గాలి వీస్తోంది. అందరూ నిద్ర పోయి కలలు కంటున్న వేళ. ఫ్యాన్, శబ్దం తప్ప మరేవి విన్పించని వేళ నిశ్శబ్దపు గజ్జెలు కట్టుకుని రాత్రి ఏకాంతంగా నడచిపోతున్నవేళ.

కుర్చీలోంచి లేచి నిలబడి సిగరెట్ వెలిగించాడు. జీవితంలో తనకంటూ ఏవరూ లేక అందరూ తన వాళ్లేనని అందరి కోసం బ్రతుకుతున్న వ్యక్తి డాక్టర్ రఘురామ్. యాభై ఏళ్ళ వయిసు. నెత్తిన కూర్చున్న శరీరం. పుస్తకాలతో నేస్తం.

నిద్రపోదామనుకుంటూ తలుపు దగ్గరగా వేసి మంచం పై వాలాడు రఘురామ్.

"సార్" పిలుపు అమ్మాయి గొంతు. ఇంత రాత్రిపూట ఎవరా అనుకుంటూ లైటు వేసి తలుపు తీశాడు రఘురామ్.

ఎదురుగా రాజేశ్వరి. ధైర్యంలో రాజరాజేశ్వరిని పోలిన రాజేశ్వరి. ఎప్పుడూ నవ్వుతూ ఇతరులను నవ్వించే రాజేశ్వరి. ఎంత నరకయాతన అనుభవిస్తున్నా ఇతరులకు నవ్వు తప్ప మరేం కనిపించనివ్వక చిలిపితనం ముసుగులో గంభీరతను దాచుకున్న రాజేశ్వరి. మనసు పొరల్లో సమస్యల అలలు చెలరేగుతున్న సాగరమంత నిండుగా

వుండే రాజేశ్వరి గులాబీల మెత్తదనానికి, మల్లెల సౌరభం తోడయి వెన్నెల వేదికమీద ఎర్రకలువ రేకుపై వుంచిన స్వచ్ఛమైన ముత్యం లాంటి రాజేశ్వరి.

అంత రాత్రి పూట ఆమెను చూసి ఆశ్చర్యపోయాడు. రఘురామ్

"ఏమిటి రాజీ యింత రాత్రి పూట వచ్చావు"

"ముందు లోపలికి రానివ్వండి చెబుతాను" అంటూ బ్యాగ్ తీసుకుని వచ్చి లోపల పెట్టింది.

"అమ్మకు ఆరోగ్యం బాగాలేదా"

"అదేం కాదు. అమ్మ కూడా వచ్చింది. వుండు ముందు ఆమెను లోపలకి తీసుకురానీ" అంటూ బయటి కెళ్ళి ఓ బ్యాగ్‌తో సహా వాళ్ళ అమ్మను తీసుకువచ్చింది.

"కూర్చోండి" అన్నాడు రఘురామ్

కూర్చున్నారిద్దరూ. ఇద్దరినీ పరిశీలనగా చూశాడు. ఏడ్చి అలసి పోయినట్టున్నాయి మొహాలు. మరింత పరిశీలనగా చూశాడు రాజేశ్వరిని. మొహమంతా వాడిపోయి ఉంది. ఏమిటో మళ్ళీ గొడవ జరిగినట్టుంది. తనలో తనే అనుకున్నాడు. బేలగా కనిపించింది రాజేశ్వరి ఆ క్షణం ఆయనకు. రేపు నువ్వు చచ్చిపోతావు అంటే "అలాగా వుండండి అయితే చాలా పనులున్నాయి. పూర్తిచేసి పోవడానికి పది నిముషాల ముందు వచ్చి మాట్లాడుతాను" అంటూ నవ్వుతూ ధైర్యంగా వెళ్ళగలిగే రాజేశ్వరి. సైగల్ నుంచి బాలు వరకూ అందరి గానాన్ని విని ఆనందించగల రాజేశ్వరి. శోభా నాయుడునీ, జయమాలిని నీ సమంగా అభినందించగల రాజేశ్వరి ఏమిటి యింత బేలగా కనిపిస్తోంది.

"ఏం జరిగింది రాజీ" అడిగాడు.

"ముందు కాఫీ కావాలి, తాగి తరువాత చెబుతాను" అంది.

"భోంచేశారా"

"లేదు"

"మరిబిస్కట్లు బన్ను తీసుకురానా"

"అవేం వద్దు కాఫీ చాలు" అంది.

ఇక చెప్పినా వినదని దగ్గర్లో వున్న ఓ బంక్ కెళ్లి కాఫీ తెచ్చియిచ్చాడు ఇద్దరికీ.

"ఇప్పుడు చెప్పు ఏం జరిగింది" కుర్చీలో కూర్చుంటూ అడిగాడు రఘురామ్.

"ఏముంది యింట్లోంచి వెళ్ళగొట్టేశారు" బాధగా నవ్వుతూ అంది.

"యింత రాత్రిపూట వెళ్ళగొట్టారా ఎవరు?" కోపంగా అడిగాడు.

"ఇంకెవరు అక్క" బాధగా అంది.

"ఛీఛీ మరీ యింత అమానుషంగా ప్రవర్తించిందా?" అన్నాడు కోపంగా.



"పోనివ్వండి మరో సాయం చేయ గలరా" అడిగింది.

"ఏమిటి"

"ఒక టూడేస్ ఇక్కడే వుండే అవ కాశం వుంటుందా"

ఏమీ మాటాడలేక పోయాడు రఘు రామ్. చివరికి తప్పదన్నట్లు నిట్టూర్చి అన్నాడు, "రాజా ఇక్కడ నా సంగతి నీకు తెలీదా నేను తప్ప యింకెవరు వుండటానికి వీల్లేదు. ముఖ్యంగా ఆడ వాళ్ళు"

"పోనీ పేషంట్లుగా తెల్లవారే వరకు వుండటానికి వీలవుతుందా"

"అలాగే రాజా. ఐ యాం వెరీ సారీ కనీసం యిలాంటి సమయాలలో కూడా ఆదుకో లేక పోతున్నాను" తల వంచు కొని అన్నాడు.

"ఎందుకండి బాధ. అది మా పరి స్థితి. అయినా వాళ్లు అర్ధరాత్రి తరిమే సినా, ఆత్మీయంగా కొంత సేపయినా ఆశ్రయం యిస్తున్నాడు చాలు" అంది.

"మరి తెల్లారితే ఏం చేస్తావు రాజీ" నిదానంగా అడిగాడు.

"ఏం చెయ్యడమేమిటి, రాజాలా అనుకోక రాజీపడటం ప్రారంభిస్తే ఏమయినా చెయ్యొచ్చు" అంది నిరాశగా.

"అలా అని తొందర పడద్దురా జీ"

"ఇప్పటికే ఆలస్యం చేశాను. మని షిని శాసించి నడిపించేవి పరిస్థితులే, సార్'' అంది.

ఆమె గురించి ఆలోచనల్లో పడ్డాడు. డాక్టరు రఘురామ్.

o o o

ఒంగోలులో స్కూలు టీచరుగా పని చేస్తున్న సీతారామయ్య రెండవ కూతురు రాజేశ్వరి. ఆమె అక్క శాంత. మంచి పేరు తప్ప మరేం సంపాయిం చుకోలేకపోయాడు సీతారామయ్య. శాంత పెళ్ళి చెయ్యటానికే విపరీతంగా కష్ట పడ్డాడు ఆయన. శాంతను మద్రా సులో సినీస్టిల్ ఫోటో గ్రాఫర్‌గా పని చేస్తున్న విజయ్ కిచ్చి చేశాడు. శాంత పెళ్ళి అయ్యేసరికి సీతారామయ్య కళ్ళ ముందు కష్టాలు, అప్పులు తప్ప మరేం కనిపించలేదు,

బి ఏ. మొదటి సంవత్సరంలో చేరింది రాజేశ్వరి. కాలేజీ అందరిలోకి చలాకీగా వుండేది. అందరితోను గల గలా మాట్లాడేది రాజేశ్వరి ఒక్కతే. ఎవ్వరినీ హద్దులు దాటనిచ్చేది కాదు.

ఓ రోజు ఓ లెక్చరర్ యింటికి పిలిచి చెయ్యి పట్టుకునే సరికి చెంప పగలగొట్టింది రాజేశ్వరి.

"యిష్టం లేకపోతే చెప్పొచ్చు కాని యిలా చేస్తావా"

"శంకర్రావ్ నేను కొట్టింది ఇష్టం వుందో లేదో చెప్పటానికి కాదు"

"మరి"

"మనసులో కోరిక పెట్టుకొని,

ఆమె కళ్లు, మనసు మాత్రం బాధతో మెలి తిరిగి పోయింది. మంచులా దఃఖం గడ్డకట్టుకు పోయింది ఆమెలో.

దహన క్రియలు పూర్తయ్యాయి. తల్లిని చెల్లిని మద్రాసు వచ్చేయ్య మంది శాంత. మహా నగరంలో ఏదో ఒక ఉద్యోగం దొరక్క పోతుందా తల్లిని పోషించుకోలేనా అన్న నమ్మ కంతో మద్రాసు వచ్చింది తల్లిని తీసుకుని రాజేశ్వరి.

గుడివాడలో ఫొటో స్టుడియో నడుపుతుండేవాడు శాంత భర్త విజయ్. విజయ్ చేత కాఫీలు సిగరెట్లు తాగే మిత్రులంతా అతను అక్కడ వుండ వలసిన వాడు కాదని, అతని పని తనా నికి మద్రాసులో వుంటే తమ సినిమా లకు ఫోటో గ్రాఫరుగా వుండమని నిర్మాతలు క్యూలో నిలబడతారని పొగిడేవారు. అతనిలో అణువంత నమ్మకం ఆకాశమంతై వున్న ఇల్లు, స్టుడియో అమ్మేసి మద్రాసు చేరు కున్నాడు విజయ్. అవకాశాలు రాక పోగా, ఆశ జారిపోగా మిగిలిన కెమె రాతో స్టిల్ ఫోటోగ్రాఫరుగా బ్రతుకును ఈడుస్తున్నాడు చివరికి. ఇంట్లోకి మరో యిద్దరు వ్యక్తులు వచ్చేసరికి బరువు



మరింతగా పెరిగిందతడికి.

తల్లిని, రాజేశ్వరిని ఒక నెల వరకు బాగా చూసుకుంది శాంత. ఆ తరువాత మెల్ల మెల్లగా ఆమెలో అసహనం చోటు చేసుకో సాగింది కుటుంబంలో ఏర్పడ్డ అశాంతికి, ఆర్థిక ఇబ్బందులకు కారణం వీళ్ళిద్దరే అనుకో సాగింది శాంత రోజు రోజుకు ఆమెలో పెరిగి పోతున్న అశాంతి భరించలేక చివరికి ఇద్దరినీ సాధించం మొదలు పెట్టింది.

మద్రాసులో అడుగు పెట్టిన మరు క్షణం నుంచీ ఉద్యోగాలను అన్వేషించింది రాజేశ్వరి. అవసరంలో వున్న అందమైన ఆడపిల్లను ఆదుకోవటం కంటే, ఆడుకోవటం వాడుకోవటం నేర్చుకుంది ఈ వేదభూమి. ఉద్యోగం దొరకలేదు రాజేశ్వరికి. దొరికిన ఉద్యోగాలలో ఒక్కరోజు కూడా వుండలేక పోయింది.

ఆదాయం లేని జీవితంలో అశాంతి తప్ప ఆనందం వుండదు. ఆవేదన తప్ప ఆహ్లాదం వుండదు. ఆ చిత్ర హింస మనసులోనే దాచుకుని నవ్వుతూ తిరిగేది రాజేశ్వరి

ఉద్యోగం రాకపోవటంతో ఎందుకయినా పనికి వస్తుందని బా. తో కలిపి ఫోటోగ్రఫీ నేర్చుకోవటం ప్రారంభించింది. మగాడితో తిరుగుతున్న రాజేశ్వరిని చూసి మరీ అశాంతికి, అనుమానాలకు గురయ్యింది శాంత. శాంతకు చెప్పలేక రాజేశ్వరిని లాలించలేక మధ్యలో తల్లడిల్లి పోయేది తల్లి.

సాయంత్రం అయిదయింది. ఇంట్లోకి అడుగు పెడుతున్న రాజేశ్వరిని చూసి "ఇంతసేపూ ఎక్కడి కెళ్ళావు" విసురుగా అడిగింది శాంత. "బయటి కెళ్ళానక్కా" జవాబిచ్చింది వస్తున్న కోపాన్ని ఆపుకుంటూ

"అదే ఎక్కడికని"

సమాధానం చెబితే ఇంకా రెచ్చి పోతుందని మౌనంగా వుండిపోయింది. రాజేశ్వరి.

"అడిగేది నిన్ను కాదూ? ఆ రఘురామ్ దగ్గరికేనా వెళ్ళింది" మరింత రెచ్చిపోతూ అంది శాంత.


"ఔను"

"నీకేమన్నా బుద్ధుందా పెళ్ళి కావ పిల్లవి ఇలా పరాయి మగాడి దగ్గరికి వెళితే ఏమనుకుంటారు"

"నువ్వే కదక్కా నాకు జ్వరం వచ్చినపుడు ఆయన్ని పరిచయం చేశావు, మంచివాడని మనక్కావలసిన వాడని చెప్పావు"

"చెబితే మాత్రం రోజూ వెళ్ళమన్నానా

నేననుకోవడం కాదే రేపేమన్నా జరిగితే, అదుపులో పెట్టలేదని అంతా నన్నే అంటారు"



"అక్కా నా హద్దులేమిటో నాకు తెలుసు. నాకూ ఆయనకూ స్నేహం తప్ప మరేం లేదంటే నమ్మవేం" కోపంగా అంది రాజేశ్వరి.

పయసులో వున్న పెళ్ళికాని ఆడ పిల్లకు మగవాళ్లతో ఏం స్నేహమే.

అయినా ఈ తిరుగుళ్లు నాకు నచ్చవు బుద్ధిగా ఇంట్లో వుంటే వుండు లేదా...."

"వెళ్లి పొమ్మంటావు. అంతేగా" సహనం చచ్చి అంది రాజేశ్వరి.

వెళ్ళి పోతానక్కా ఏదో ఒక ఉద్యోగం దొరకగానే అమ్మను తీసుకుని మరీ వెళతాను. ఆ ఉద్యోగం విషయం మాట్లాడటానికే రఘురామ్ దగ్గరి కెళ్ళాను నువ్వుమరోలా అనుకున్నావు"

"అందుకోసం రోజూ వెళ్ళాలా"

"రోజూ వెంటతున్నది నా బాధ. నా ఆవేదనా చెప్పుకోటానికి"

"చెబితే తీరుస్తాడా"

"కనీసం వింటాడని, మనిషిగా అర్థం చేసుకుంటాడని"

ఊరికే తిని తిరుగుతూ నీకేం బాధలే"

సమాధానం చెప్పబోతున్న రాజేశ్వరిని లోపలికి పిలిచిం తల్లి.

"శరీరానికే కాక మనసుకూ ఒక్కోసారి జబ్బు చేస్తుందని, దానికి మాటలతో మందివ్వాలని నిరాశలో లాలించి ధైర్యం చెప్పాలని ఈమెకేం తెలుసు" అనుకుంటూ తల్లిదగ్గరికి వెళ్ళింది రాజేశ్వరి.

కూతురు చేసె వెధప పనులకు తల్లి సమర్థింపు" అంటూ వంట ఇంట్లోకి వెళ్ళింది శాంత.

ఆ ఇంట్లో వున్నవి రెండే రెండు గదులు. ఒకటి వంట చేసుకోపటానికి, మరోటి వుండటానికి. వందగది లోని నిద్రపోయేవారు తల్లీ. రాజేశ్వరి.

వర్షం వచ్చినపుడు ఆ గది కారి నిద్ర పోవటానికి వీలయేది కాదు. అందరూ ముందరి గదిలోనే పడుకో వలసి వచ్చేది. తనకూ తన భర్తకూ కనీస ఏకాంతం కూడా లేక పోతుందనే బాధ అంతర్గతంగా వుంది శాంతకు. అన్ని అశాంతులు కలుపుతుని రాజేశ్వరిపై విరుచుకు పడేది.

రోజు రోజు అక్క సాధింపులు, అనుమానాలు ఎక్కువ అవటంతో భరించలేకపోతోందిరాజేశ్వరి. మనిషిని నిలువునా కోస్తున్నట్లు రక్తం రాకుండా గాయమయేటట్టు మసి అంటకుండా మనసుని కాల్చినట్లు మాటలతో శరీరం దహించు పోయి హృదయం చచ్చి పోయేట్లు మాట్లాడేది శాంత.

o o o

"అసలేం జరిగింది రాజీ" అడిగాడు రఘురామ్. ఎప్పుడూ తన బాధలన్నీ అతనితో చెప్పుకుని సేద దీరేది రాజేశ్వరి.

"నిజానికేమీ లేదండీ, ఒక సినిమాకి స్టిల్ తీయ వలసి వచ్చి బావ వెళుతుంటే, ఆయనకు సహాయంగా నేనూ వెళ్ళాను. తిరిగి రావటంలో అనుకోకుండా ఆలస్యమై రాత్రి పదకొండున్నరకు వచ్చాము. దానితో నాకూ ఆయనకూ సంబంధం అంటగట్టి మాట్లాడింది అక్కయ్య. వీధి వీధంతా నిద్ర లేచి వింతగా చూశారు. పెట్టెలు బయటికి విసిరేసింది వెళ్ళి పొమ్మని. ఆ అపమానం భరించలేక వచ్చేశాము" దీనంగా చెప్పింది రాజేశ్వరి.

నిట్టూర్చాడు రఘురామ్.

"వద్దండి మీరు బాధ పడవద్దు. అసలు నామీద నాకే కోపంగా ఉంది. నా చాతకానితనం మీద నాకే అసహ్యంగా వుంది. నన్ను నమ్మి నాతో వచ్చేసిన అమ్మను ఏం చెయ్యాలని ఏలా చూడాలని తపన పడుతున్నాను. నిజాయితీని చంపుకోలేక పరిస్థితులతో రాజీపడి బ్రతకలేక బాధ"

ఏమి మాట్లాడలేక ఆలోచిస్తూవుండి పోయాడు రఘురామ్

"రాజా ఒక పని చెయ్యి నా ఫ్రెండ్ ఒకడు ఒక పత్రికను నడుపుతున్నాడు. పొద్దున్నే వెళ్లి ట్రై చెయ్యి చూద్దాం." అన్నారు.

"అలాగే వెళతాను" అంది ఏదో ఆశారేఖ కనిపించినట్లు?

"బాధపడి పిరికి దానివి కావద్దు రాజా. లెట్ అజ్ డూ సమ్ థింగ్. ఆయన అడ్రసు యిస్తాను. నువ్వే మేనేజ్ చేసుకోవాలి" అన్నాడు.

అలాగే అన్నట్టు తలూపింది.

o o o

"నమస్తే సార్" విష్ చేసింది రాజేశ్వరి.



ఫుట్ బాల్ స్టైల్



ఉషారియన్మూర్తి

"నమస్తే ఏం కావాలి" అన్నాడు తలెత్తి చూసి ఆ పత్రిక యజమాని.

"ఉద్యోగం కోసం వచ్చాను" అంది సూటిగా.

"ఉద్యోగమా ? ఇక్కడేం ఖాళీలు లేవే" అన్నాడు.

"లేవని తెల్సుసార్ కానీ మీరు అనుకుంటే యివ్వగలరు, అతితక్కువ ధరలో మీ వ్యాపారం పెంచే సాధనం దొరికినపుడు కాదనుకోరుగా" అంది. ఎలాగయినా ఉద్యోగం సంపాదించా లని పట్టుదల ఆమెలో.

పరిశీలనగా ఆమెను చూశాడు ఆయన. ఉద్యోగం కోసం వచ్చి యిలా మాట్లా డుతుందే అనుకున్నాడు.

"నీ పేరు"

"రాజేశ్వరి"

"ఏం చదువు కున్నావు?"

"జీవితం నేర్పినంత; బ్రతకలేనంత. ...కు వచ్చే కథల్లో మంచివి వ్యాపారా నికి పనికి వచ్చేవి ఎన్నిక చెయగలిగి నంత" అంది

"ఉద్యోగం అంటే కూరగాయలను కున్నావా ఎప్పుబడితే అప్పుడు దొరక టానికి"

"అన్నీ ఉన్నవాళ్ళకి కూరగాయల కన్నా ఉద్యోగాలు దొరకటమే తేలిక సార్" అంది విరాళగా,

"వ్యాపారం పెంచగలనని అంత నమ్మకం ఉందా నీకు"

"నమ్మకం మీదే ప్రపంచం నడు స్తుంది సార్"

"ఒక వేళ పెంచలేక పోతే?...."

ఛాలెంజ్ చేస్తున్నట్లు అడిగాడు,

"పెంచలేవని, ప్రతిభ లేదని అని పిస్తే తీసేయండి" అంది తన మీద తనకు ఉన్న నమ్మకంతో.

"అయితే యిప్పుడు యివ్వాలం టావా" మళ్ళీ మొదటి కొస్తున్నట్లు అన్నాడాయన.

"యిద్దరుమనుషులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండాలంటే యివ్వాలి" అంది.

"అలాగే అమ్మాయ్ ఖాళీలేకున్నా నీకిస్తున్నాను. కాని ఇది నీ ప్రతిభకు పరీక్ష-గుర్తుంచుకో" చిత్రంగా మాట్లాడుతున్న ఆ అమ్మాయికి వుద్యోగం ఇవ్వాలని పించిందాయనకు.

అలా ఉద్యోగంలో చేరి కొంతవరకు సెటిల్ అయిపోయింది రాజేశ్వరి.

ఆరు నెలల తరువాత హఠాత్తుగా ఓరోజు మళ్ళీ రఘురామ్ దగ్గరికి వచ్చింది. ఆరోగ్యం పరీక్ష చేయించుకుంది. కన్సల్టింగ్ రూంలోకి వచ్చి కూర్చున్నారిద్దరూ,

"సార్ తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పండి" అంది నవ్వుతూ.

"రాజీ ఎవరు దీనికి కారణం" అడిగాడు రఘురామ్.

"ఓ మగవాడు" అంది తేలిగ్గా.

"రాజీ" కోపంగా అన్నాడు రఘురామ్.

"ఏం సార్ మీరూ నన్ను అసహ్యహించుకుంటున్నారా? మీకూ నేను కోరికలు ఆపుకోలేక పోయిన కాముకురాలిగా కనపిస్తున్నానా" అంది మెల్లగా.

"నో నో రాజీ- సెక్స్ ఈజ్ ఎ బయలాజికల్ నీడ్ అని ఒప్పుకుంటాను. కాని పెళ్ళి కాకుండా తల్లి అయితే లోకం ఎలా చూస్తుందో నీకు తెలియదా"

"ఏమిటి సార్ లోకం, నాలో నేను నలిగి పోతున్నపుడు కాస్తంత సానుభూతి చూపించిందా లోకం? ఆకలికి నక నక లాడుతున్నప్పుడు కనీసం మంచినీళ్ళయినా యిచ్చిందా ఈలోకం? అలాంటిది నా వ్యక్తి గత జీవితం గురించి దీని కెందుకు? లోకాన్ని నేను కేర్ చెయ్యను సార్"

"పోనీ ఆతన్నే పెళ్ళి చేసుకోవచ్చుగా"

"చేసుకోవచ్చు సార్ కాని అతని భార్య ఒప్పుకోదు" అంది తేలిగ్గా.

"వాట్! పెళ్ళయిన అతనితో...."

ఆశ్చర్యంగా చూశాడు.

"ఏం సార్ మీరూ అలా అంటారు. నాకు అతనూ అతని అభిప్రాయాలు నచ్చాయి. అతని ద్వారా తల్లి కావాలనుకున్నాను. అతనికి పెళ్ళి అయి దని తెలుసు, కానీ ఆయన నాకు కావాలి తప్పా" అంది.

"పోనీ దీన్ని తీసేసుకుని వేరే పెళ్ళి చేసుకో రాజీ" అన్నాడు రాజీ ధోరణిలో రఘురామ్.


జ్యోతి

"అప్పుడది వ్యభిచార మవుతుంది సార్. శీలం అన్నది శరీరాని కన్నా మనసుకే ముఖ్యం. కేవలం కోరికలు తీర్చుకోవటమే అనుకున్న దాన్నయితే ఈ రోజు చాలా వున్నత స్థితిలో వుండే దాన్ని. నాక్కావల్సింది మనసు, నన్నర్థం చేసుకునే లాలన, నా స్వేచ్ఛను గుర్తించే సహృయత.... జీవితంతో ఎలాగూ పెళ్ళి చేసుకోదలచుకోలేదు. మనసున్న నాకు నచ్చిన మనిషికి తల్లి కావాలనుకున్నాను అవుతున్నాను. నా ఏకాంతాని పోగొట్టేందుకు ఐసిడ్ ఎ

బేబీ. ఎవరేమనుకున్నా నేను పట్టించు కోను" అంది ఆవేశంగా.

ఈ ప్రపంచం అర్థం చేసుకోలేక రాళ్ళతో కొట్టి చంపిన తత్త్వ వేత్తల మూర్తి దర్శన మిస్తోంది రాజేశ్వరిలో. ఒంటినిండా గాయాలవుతున్నా యుద్ధ రంగాన్ని వీడి వెను దిరగని సైనికుని పట్టుదల, ధైర్యం ఆమెలో- ఆశయాల కోసం ఆత్మను బలిగా పెడుతున్న త్యాగధనుల హృదయపు నెత్తుటి బొట్టులా రాజేశ్వరి. ★

ఆ అనుభవం కావాలి!



వి. మోహన్ కుమార్


(జరిగిన కథ)

ఆనందరావుకి సమాచారం తెలిపింది; ఐతే ప్రకాష్ ఓ కొరకరాని కొయ్య అని పరబ్రహ్మానికి చెప్పాడు. వెంటనే పరబ్రహ్మం ప్రకాశ్ మీద రిసెర్చికీ డిటెక్షన్‌కీ బయలుదేరాడు. ప్రకాశ్ జీనియస్ అనీ, గొప్ప పెయింటర్ అనీ గ్రహించిన దానికి మూడుసార్లు హెచ్చించి పొగిడి వళ్లో వేసుకున్నంత పని చేశాడు. ఐతే ఆనందరావుకి తనకన్నా అభిమానం వుందని మెప్పించి ఆనంద రావుని ఇరకాటంలో పెట్టాడు. చచ్చినట్టు ప్రకాశ్‌ని పొగిడేలా చెయ్యమని హితబోధ చేశాడు.

-జరుగుతున్న కథ-

8

ఆనందరావు గారూ స్వప్నా కాస్మెటిక్స్ ఛైర్మెన్ గారుట. మీకోసం వచ్చారు."



సొరకాయస్టైల్



జడవేయన్మూర్తి

రిసెప్షనిస్ట్ గొంతు విన్న ప్రకాష్ "వెంటనే లోపలికి పంపండి" అన్నాడు.

రెండు నిముషాల్లో ప్రకాష్ రూం చేరుకున్నారు వాళ్లు ప్రకాష్ నిలబడి స్వాగతం చెప్పాడు.

"ఈయనే ఆనందరావు ఇతనే ప్రకాష్ చాకులాంటి రచయిత" ఒకరి కొకర్ని పరిచయం చేసాడు పరబ్రహ్మం

"అదంతా మీ అభిమానం" అన్నాడు ప్రకాష్ మొహమాటంగా.

"మిమ్మల్ని చాలా రోజుల్నుంచి కలుసుకోవాలనుకుంటున్నాను, కాని కుదరలేదు, ఈరోజు పరబ్రహ్మం ధర్మమా అని కుదిరింది, చాలా సంతోషం" అన్నాడు ఆనందరావు.

"నన్ను మీరు అని అని మన్నించకండి పరబ్రహ్మం గారి లాగే 'నువ్వు' లేదా ఏమోయి అని పిలిస్తే బాగుంటుంది" అన్నాడు ప్రకాష్.

పరబ్రహ్మం ఈ కుర్రాడ్ని బుట్టలో పడేసిన తీరు చూసి ఆశ్చర్య పోయాడు ఆనందదావు.

"మీరేం చేస్తారు" ఆనందరావుని అడిగాడు ప్రకాష్.

"ఈయన బిజినెస్ మాగ్నెట్. ఈయనకి...." ఆనందరావు కున్న పరి శ్రమలు, పెట్టుబడులు గురించి చెప్పాడు పరబ్రహ్మం. నోరు తెరుచుకు చూస్తూ ఉండిపోయాడు ప్రకాష్.

"ఇంత బిజీగా ఉండీ కూడా నా రచనలు చదువుతున్నారంటే అది నా అదృష్టం" అన్నాడు ప్రకాష్ మెచ్చుకోలుగా.

"ఇంత బిజీగా ఉంటూ మీరు రాయగా లేంది నేను చదివితే గొప్పా" ఆనందరావు వినయం వలకబోసాడు.

కాసేపు ఉభయులూ 'మీరు గొప్ప' అంటే "మీరుగొప్ప" అని పరస్పరం మెచ్చుతున్నాడు.

ఈ లోగా కాఫీలు వచ్చాయి.

"మీ తొందర పడ్డ కోయిల్లో సుశీల పాత్ర చాలా గొప్పది సార్" అన్నాడు ఆనందరావు

"దానికన్నా "అందమె ఆనందం" లో ప్రతిమ పాత్ర గొప్పది"

ప్రకాష్ దాని గురించి చెప్పాడు.

అరగంట అయిపోయింది. చర్చ ధారావాహికంగా సాగిపోయింది "మీరు ఇంకా ఎక్కువగా రాస్తే బాగుంటుంది" అన్నాడు ఆనందరావు.

"ఈ ఉద్యోగంలో లాభం లేదు. మామయ్య ఊరుకోడు, ఎప్పుడూ పని పని" ప్రకాష్ వాపోయాడు.

"ఓ పని చేద్దాం. మీకు మా కంపెనీలో ఉద్యోగం ఇస్తాను. ఇంతకన్నా ఎక్కువ జీతం ఇస్తాను, మీరేం చెయ్యనక్కరలేదు. రచనలు ధారాళంగా చేసుకోండి. కేవలం కళా పోషణ కోసం" అన్నాడు ఆనందరావు.

ప్రకాష్ ఆలోచనలో పడ్డాడు.

పరబ్రహ్మం ఫక్కున నవ్వాడు. ఇద్దరూ అతనివైపు చూశారు,

"ఆనందరావు నువ్వు ఇతనికి ఎంత అభిమానివైనా ఏవిటా గుడ్డి ఆఫర్, ఇతను ఈ కంపెనీ ఉద్యోగి కాదు, ఓనర్. ఈరోజు కాకపోతే రేపైనా ఈ కంపెనీకి ఆధిపత్యం వహించ వలసినవాడు. నీ దగ్గర ఎలా చేరాడు" అన్నాడు పరబ్రహ్మం.

"సారీ ఆ సంగతి నేను ఆలోచించ లేదు" అన్నాడు ఆనందరావు. వాళ్ళ మాటలు ప్రకాష్ మనసులో కొత్త ఆలోచల్ని రేపాయి. ఈరోజు కాకపోతే రేపైనా లక్ష్మి పెళ్ళిని గురించి నిర్ణయం జరుగుతుంది. ఈ కంపెనీ పై ఆధిపత్యం కోసం ఏ ప్రత్యేకత లేని లక్ష్మిని చేసుకుంటే తన వ్యక్తిత్వం దెబ్బ

తింటుంది. తనకి ఈ కంపెనీ మీద ఆధిపత్యం వహించాలన్న కోరిక పెద్దగా లేదు. తను లక్ష్మిని కాదంటే, మొదట తిట్టినా ఆ తర్వాత తనకన్నా మంచి కుర్రాణ్ని తెచ్చి లక్ష్మికి చేస్తాడు మావయ్య. అప్పుడు ఈ కంపెనీలో తన స్థానం ఏమిటి? తన బ్రతుకు తెరువు తనే చూసుకోవాలని.

"మీరు ఈ ఆఫర్ నిజంగా చేస్తున్నారా అడిగాడు ప్రకాష్" ఆ ప్రశ్నకి ఇద్దరూ ఆశ్చర్య పోయారు అతను ఇంత తొందరగా లొంగి వస్తాడని వాళ్లు ఊహించ లేదు.

"మీరు ఒప్పుకుంటే తప్పకుండా" అన్నాడు ఆనందరావు.

"మీ కళాభిమానాకి నా జోహార్లు. నేను రేపు చెప్తాను" అన్నాడు ప్రకాష్.

వాళ్లు వెళ్లిపోయారు.

9

సదా శివరావు గడ్డం కింద చెయ్యిపెట్టుకొని ఆలోచిస్తున్నాడు, రివ్వున లేచి ప్రకాష్ చెంప చెళ్లు మనిపించమని తొందర చేస్తున్న ఆవేశాన్ని అణుచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

పార్వతి స్థాణువయింది. ప్రకాష్ మాటలు జీర్ణమయి బోధ పడేటప్పటికి ఆమెకు ఎక్కడలేని నీరసం ఆవరించింది.

ప్రకాష్ నేల చూపులు చూస్తున్నాడు. వాళ్ళని తప్పించుకుని ఎక్కడికేనా పారిపోవాలనిఉంది. మొహం వాచేలా తగితే తిట్లన్నీ మొండిగా ఎదుర్కోడానికి సిద్ధపడి వచ్చిన అతనికి, ఆ మౌనం భయం కలిగిస్తోంది. వాళ్ళేమన్నా అంటే ఎలా సమాధానం చెప్పాలో రిహార్సల్స్ వేసుకున్నాడు. కాని ఏమీ అనకపోతే ఏం చెయ్యాలో ఊహించుకోలేదు. ఏం చెయ్యాలో తోచటంలేదు. వాళ్ళ వేపు చూడడానికి ముఖం చెల్లటం లేదు ముఖ్యంగా అత్తయ్య వైపు చూడాలంటే భయంవేస్తోంది. గిల్టీగా అనిపిస్తోంది.

"నేను వేరే చోట ఉద్యోగంలో చేరుతున్నాను." మళ్ళీ అన్నాడు. ఏదో సమాధానం తెప్పించుకుని. ఆ పరిస్థితిలోంచి బయటపడాలని ఉందతనికి.

"అర్థమయింది" అన్నాడు సదాశివరావు. అతని గొంతు గంభీరంగా ఉంది. ప్రకాష్‌కి భయంవేసింది.

"నీకు యిక్కడ ఉండటం కిష్టంగా ఉందా" తలవంచే అడిగాడు సదాశివరావు.

"కష్టం అని కాదు మీ దగ్గర యింతవరకు ఏకష్టం తెలియకుండా పెరిగాను. కాస్త బయట ప్రపంచాన్ని చూస్తే కష్టసుఖాలు తెలుస్తాయి. నా వ్యక్తిత్వం బయట పడుతుంది." తనలో తను గొణుక్కుంటున్నట్లుగా అన్నాడు ప్రకాష్.


అతనివేపు చివ్వున చూశాడు సదాశివరావు, ప్రకాష్ ఒళ్లు జలదరించింది

"నేను చెప్పేది నిజం. మీపట్ల నాకు కృతజ్ఞత తగ్గిపోలేదు. మీరు మరోలా అర్థం చేసుకోవద్దు." బేలగా అన్నాడు ప్రకాష్.

సదాశివరావు ఆలోచించాడు. ప్రకాష్‌కి తను ఎంతో చేశాడు. అయినా అతను ఈనాడు తనను కాదని ఓ నిర్ణయానికి వచ్చినప్పుడు అతన్ని బతిమాలడం అనవసరం. "నీ యిష్టం" అన్నాడు.

బతుకు జీవుడా అనుకొని ప్రకాష్ బయటికి నడిచాడు.

అతనికి వినిపించదు అని రూఢి చేసుకున్నాక "లక్ష్మిని చేసుకుంటాడో లేదో అడిగేయమంటావా" అని పార్వతిని అడిగాడు సదాశివరావు.



అవిడకి జరిగింది అర్థం కావటంలేదు. ప్రకాష్‌లో వచ్చిన మార్పుకి కారణాన్ని అంచనా వెయ్యడానికి ప్రయత్నిస్తోంది. "ఈ మూడ్‌లో అడిగితే ప్రయోజనం ఉంటుందా పిల్లలేమన్నా కీచులాడుకున్నారేమో" ఆవిడ అనుమానం వ్యక్తం చేసింది.

"అడిగి చూడు, నా కూతురు అంత దిక్కులేనిదేం కాదు. పిల్ల కాకపోతే వాడి బాబులాంటి వాణ్ని తీసుకొస్తాను."

"తొందర పడకండి— ఇలాంటి విషయాల్లో ఆవేశం పనికి రాదు."

o o o o

జరిగిన సంగతి లక్ష్మికి చెప్పింది పార్వతి. "ఏమే వాడలా ఎందుకు మారిపోయాడు. వాడితో ఏమన్నా తగవు పడ్డావా"

లక్ష్మి మాట్లాడలేదు. ఇలాంటిదేదో జరుగుతుందని నాలుగు నెలల ముందే ఊహించిందామె.

"నీతో పెళ్ళి గురించి అడుగుదామనుకుంటున్నాం. ఇంతలో ఈ నిర్ణయం ప్రకటించాడు. మాకు ఆశ్చర్యంగా ఉంది. నీతో సంప్రదించి ఆ తర్వాత అడుగుదామనుకుంటున్నాం, లక్ష్మి ఆలోచనలో పడింది. అసలు అతని మనసులో ఏముంది. తనంటే యిష్టం లేదా? ఉంటే ఎందుకిలా నిర్ణయించుకుంటాడు—? తనని తప్పించుకోవడం కోసమే వేరే ఉద్యోగం చూసుకున్నాడా!

"బావని పెళ్ళి గురించి అడగద్దు" అంది లక్ష్మి.

దాంతో పార్వతికి మరో సందేహం వచ్చింది. కొంపతీసి ఈ సంబంధం లక్ష్మికే యిష్టంలేదా "పోనీ వేరే సంబంధం కోసం ప్రయత్నించమంటావా" ఏదో తేలుద్దామని అడిగింది.

"వద్దు"

"పోనీ మరో సంబంధం చూసుకోమని ప్రకాష్‌కి చెప్పమంటారా"

లక్ష్మి చటుక్కున తలెత్తి ఆమె వైపు చూసింది.

"నేను చెప్పేంత వరకు మీరు ఏమీ చెయ్యొద్దు"

"మరెలాగే" విసుగ్గా అంది పార్వతి.

అది వినిపించుకోకుండా వేగంగా అక్కడ్నుంచి వెళ్ళిపోయింది లక్ష్మి.

రైలు బయల్దేరడానికి సిద్ధంగా ఉందని మరోసారి అనౌన్స్ చేశారు. ఆఖరి క్షణంలో వచ్చిన ప్రయాణీకులు ఆదరా బాదరాగా పరుగెడుతున్నారు. తలుపు దగ్గర అడ్డంగా నించుని కబుర్లు చెప్పుకుంటున్న వాళ్ళని తోసుకుంటూ ఎక్కుతున్నారు పత్రికలు, పళ్లు, టీ కాఫీలు అమ్మే కుర్రాళ్లు ఆఖరి క్షణంలోనే ఉన్నవన్నీ అమ్మేయాలన్న పట్టుగా కసిగా గొంతెత్తి అరుస్తున్నారు.

ప్రకాష్ కిటికీలోంచి బయటకి చూస్తున్నాడు. ఈ ఊరుతో ఋణం తీరి పోతోంది యాక్సిడెంట్‌లో అమ్మ, నాన్నల్ని ఒకేసారి పోగొట్టుకున్న అనాధగా మారిన తను అయిదు సంవత్సరాల పిల్లాడిగా ఉన్నప్పుడు ఈ ఊరు తీసుకొచ్చాడు మామయ్య. ఇంట్లో ఉంచుకుని చేరదీసి పెంచి పెద్ద చేశాడు. అప్పట్నుంచి ఇంత వరకు ఈ ఊరు దాటి వెళ్ళలేదు. ఇప్పుడు మామయ్య ఆశ్రయం లోంచి బయటపడి ప్రపంచాన్ని ఎదుర్కో బోతున్నాడు. ఒక కోణం లోంచి చూస్తే భయంగా ఉంది మరో కోణం లోంచి ఆలోచిస్తే ఛాలెంజని ఎదుర్కోవాలన్న దీక్ష పెరుగుతోంది తన నిర్ణయం అత్తయ్యని బాధ పెట్టి ఉంటుంది. ఎంత కోపం రాకపోతే వాళ్ళిద్దరు స్టేషన్‌కి రావడం మానేస్తారు? అమ్మా నాన్నల కన్నా ఎక్కువగా చూశారు వాళ్లు. అయినా వాళ్ళని బాధ పెట్టాడు తను- ఏం చేయాలి?

తను లక్ష్మిని చేసుకోక పోయినా అత్త మామయ్యని తల్లి తండ్రుల్లా చూసుకుంటాడు. వాళ్ళకి కొడుకుల్లేని కొరత తీరుస్తాడు. ఇది తన కనీస ధర్మం" అని ఊరట పడ్డాడు.

కాని అంతలోనే ఓ సందేహం తలెత్తింది.

తన పిచ్చి కాని లక్ష్మి, ఆమె భర్త తనకి ఆ అవకాశం ఇస్తారా?

ఇంతలో

గార్డు విజిల్ వేసాడు.

ఆదే సమయంలో ప్లాట్ ఫారం మీద లక్ష్మి పరుగెత్తుకుని రావడం కని పించింది.

"లక్ష్మి" అప్రయత్నంగా గట్టిగా అరిచాడు. అందరూ ఆతని వైపు చిత్రం చూసారు. పక్క కంపార్టుమెంటులో ప్రకాష్ ఉన్నాడేమో అని వెతుకు తున్న లక్ష్మి ఆ పిలుపు వినగానే ప్రకాష్ని చూసింది. చెయ్యి ఊపాడతను లక్ష్మి ఆతని దగ్గరకొచ్చింది. పరుగున వచ్చిందేమో ఆయాస పడుతోంది ఓ నిముషం తర్వాత మామూలుగా అయింది.

"థాంక్స్ లక్ష్మి-శ్రమ పడి వచ్చావు"

"నీతో ఓ విషయం చెప్పడానికి వచ్చాను"

ఏమిటి అన్నట్టు చూసాడు ప్రకాష్.

"నాతో పెళ్ళి తప్పించు కోడం కోసం నువ్వు ఇక్కడ్నుంచి వెళ్ళి

పోనక్కర లేదు"

ప్రకాష్ ఖంగు తిన్నాడు.

"నేను వెళ్ళడానికి కారణం అది కాదు"

"కారణం ఏమిటో నువ్వు చెప్పలేదు మాకు తెలియదు. చెప్పమని నినుకి ఒత్తిడి చెయ్యను. ఒకవేళ అదే కారణమయితే నువ్వు వెళ్ళద్దు అని చెప్పడాన్కి వచ్చాను"

"అలా ఎందుకు అపోహ పడుతున్నావు"

"నేను అపోహ పడటం లేదు. ఈ విషయంలో నీలో ఏమన్నా అపోహ ఉంటే తొలగిద్దామని ఇలా వచ్చి నీకు చెబుతున్నాను" ప్రకాష్ మాట్లాడలేదు.

"మళ్ళీ ఎప్పుడొస్తావు"

"బయట ప్రపంచాన్ని చూసానన్న తృప్తి కలిగాక"

"అంతవరకు ఎదురు చూడమంటావా" ఇంటర్వ్యూలో అడిగినట్లు భావమూ లేని గొంతుకతో అడిగింది.

"నీ ప్రశ్నకి నా దగ్గర సమాధానం లేదు లక్ష్మి నీకు ఎలా తోస్తే అలా చెయ్యి, నీకు ఏది మంచిదనిపిస్తే అది చెయ్యి. నువ్వు ఏం చేసినా నేను సంతోషిస్తాను. నీకు మంచి జరగాలనే కోరుకుంటాను. ప్రార్థిస్తాను."

అతను ఏం చెప్పదలుచుకున్నాడో అర్థం కాలేదు అంటే అతను తనపె పెళ్ళి గురించి నిర్ణయం తీసుకో లేదా.

ఇన్నాళ్ళనుంచి తనతో ఉంటున్నా ఇంకా నిర్ణయానికి రాలేక పోయాడంటే తను అతన్ని ఆకర్షించలేకపోయిందా! లక్ష్మికి తల కొట్టేసినట్టయింది. ఇంతలో రైలు కూసింది.

"థాంక్యూ బావా నాకళ్ళు తెరిపించావు" స్వగతంలా నెమ్మదిగా వెలువడ్డ ఆమె మాటలు ఆ శబ్దంలో కలిసిపోయాయి.

రైలు కదిలింది.

ప్రకాష్ చెయ్యి ఊపుతున్నాడు. దానికి బదులుగా చెయ్యి ఊపుతూ అచేతనంగా ఉండిపోయింది లక్ష్మి.

10

"ఆనందరావుగారు బిజీగా వున్నారు. కాసేపు వెయిట్ చెయ్యమన్నారు కూర్చోండి"

జ్యోతి

ప్రకాష్ అక్కడ ఉన్న సోఫాలో కూర్చున్నాడు. ఆనందరావుగారి ఫాక్టరీ, ఆఫీసు అతనికి ఎంతగానో నచ్చాయి. వాటిని చూస్తేనే చాలు యజమాని వాటి గురించి ఎంతశ్రద్ధ తీసుకుంటాడో తెలుస్తుంది.

పక్కనఉన్న ఓ పత్రికతీసి చూడ్డం మొదలెట్టాడు, కాస్మెటిక్స్ పరిశ్రమకి సంబంధించిన విషయాలని తెలియజేసే విదేశీ పత్రిక అది. పేజీలు చూస్తున్నాడే గాని అతని మనసు అక్కడలేదు. అక్కడి వాతావరణం అంతా కొత్తగానూ అందంగానూ ఉంది. మామయ్య కంపెనీకూడా పెద్దదే, అయితే ఇది దానికన్నా ఎన్నోరెట్లు పెద్దది. ఖరీదైంది.

ఇంతలో ఆనందరావుగారి గది తలుపు తెరచుకుంది. ఎవరో ఇద్దరు వ్యక్తులు బ్రీఫ్‌కేసు ఊపుకుంటూ బయటికొచ్చారు-

ఓ నిముషం గడిచింది.

"ఆనందరావుగారు రమ్మంటున్నారు" అంది సెక్రటరీ.

తలుపు తెరచుకుని గదిలో అడుగుపెట్టాడు ప్రకాష్ అతన్ని చూడగానే ఆనందరావు ముఖంలో చిరునవ్వు మెరిసింది.

"ఉద్యోగంలో చేరారా" అడిగాడు ఆనందరావు

"చేరాను. ఈరోజే జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చాను"

"అన్నీ సౌకర్యంగా ఉన్నాయా"

"థాంక్స్ నేను ఇక్కడికి రాకముందే నాకు సంబంధించిన అన్ని విషయాల మీద శ్రద్ధ తీసుకున్నారు. మీ పర్సనెల్ మేనేజర్ ఇప్పటి వరకు మిగిలిన కొలీగ్స్‌ని కలుసుకుని విషయాలు తెలుసుకున్నాను. మిమ్మల్ని ఓసారి చూద్దామని...."

"ఆ(సారీ ఇందాక ఎవరో రిప్రజెంటేటివ్స్ వచ్చారు. అందుకే కాసేపు ఆగమన్నాను సారీ"

"అదేం లేదు సార్"

"మీరు ఎక్కడ ఉంటున్నారు"

"హోటల్లో ఉంటున్నాను. ఓగది చూసుకోవాలి"

"మీకేమన్నా ఫలనా ఏరియాలో ఉండాలి అన్న ప్రిఫరెన్స్ ఉందా?"

"లేదు"

"అయితే మా వాళ్ళని అడిగిచూద్దాం ఈ సంగతి అడగడం మరిచిపోయాను. మీకు ఎలాంటి వసతి కావాలో, ఎక్కడ కావాలో కనుక్కుని ఉంటే ఈపాటికి ఎక్కడన్నా ఏర్పాటు చేసివుండేవాణ్ణి"

"థాంక్స్ మీకు ఆ శ్రమ ఎందుకు, నేను వెతుక్కుంటాను." ఈలోగా ఫోన్ బజర్ మోగింది.


"పరబ్రహ్మంగారు లైన్‌లో ఉన్నారు" అంది సెక్రటరీ

"ఊలో ఏమిటి విశేషాలు. రేపు సాయంత్రం ఇంటికి వస్తున్నావా వెల్‌కం. తప్పకుండా రా. అన్నట్టు ప్రకాష్. ఏదీ మన కుర్రాడు ఈరోజే ఉద్యోగంలో జేరాడు ఇప్పుడు నా ఎదురుగా కూర్చున్నాడు అతనికి మంచి గది కావాలి. నీ ఎరుకలో ఏమన్నా ఉంటే చెప్పు...."

రిసీవర్ మూసి "పరబ్రహ్మం లైన్లో ఉన్నాడు మీతో మాట్లాడ్తాట్ట" అన్నాడు

ప్రకాష్ లేచి ఫోన్ అందుకున్నాడు.

"నమస్కారం సార్. ఆ .... ఈరోజే చేరాను .... గది విషయమా ఓకే థాంక్స్ .... తొందరేంలేదు. ఓ రెండురోజులు ఆలస్యం అయినా పర్వాలేదు. నేనున్న హోటల్ సౌకర్యంగానే ఉంది. సరె. తప్పకుండా, త్వరలో కలుస్తాను" అతను ఫోన్ పెట్టేశాడు, ఓ పావుగంట పిచ్చాపాటి మాట్లాడు



కున్నారు. కాఫీతాగుతోంటే మళ్ళీ పరబ్రహ్మం దగ్గర్నుంచి ఫోన్ వచ్చింది. ఆ శ్రీరాం నగర్‌లో ఓ మంచి గది ఖాళీగా ఉందని ఆ ఓనర్‌ని బాగా ఎరుగున్న కుర్రాణ్ణి సాయంత్రానికల్లా పంపిస్తానని చెప్పాడు. తన సమస్యలు అలా త్వర త్వరగా పరిష్కారం అయిపోతున్నందుకు సంతోషించాడు ప్రకాష్,

సాయంత్రం అయిదయింది, పరబ్రహ్మం పంపిన కుర్రాడి మోటర్ సైకిల్ వెనక ఎక్కి గదిని చూడ్డానికి బయల్దేరాడు ప్రకాష్.

o o o o o

పర బ్రహ్మం లైన్‌లో ఉన్నాడు.

"ప్రకాష్ ఇప్పుడే వెళ్ళాడు. అతన్ని కంపెనీ కార్లోనే పంపుదామను కున్నాను..... ....."

"ఆ పని మాత్రం చెయ్యొద్దు" కట్ చేశాడు పరబ్రహ్మం. 'మనం' ఏది చేసినా స్వాభావికంగా ఉండాలి. మామూలుగా అందరికీ ఇచ్చే మర్యాదకన్నా ఎక్కువ ఇచ్చామన్న భావన అతనికి రాకూడదు."

"సరె. సరె"

అన్నట్టు ఇంకో విషయం. ఇప్పుడు ఇత కి చూపిస్తున్న గది స్వప్న స్నేహితురాలు మాలతి ఉండే ఇంటి ఎదురుగా ఉంది. అర్థమయిందిగా- థియరీ ఆఫ్ ప్రబబులిటీ ప్రకారం వాళ్ళిద్దరూ కలుసుకునే అవకాశం పెరిగింది. డెవ లప్ మెంట్‌ని బట్టి నెక్ట్స్ స్టెప్ చెప్తాను"

పరబ్రహ్మం చెప్పింది వినడానికి సరదా అనిపించినా ఆనందరావుకి గుండెల్లో గుబులుగా అనిపించింది. ఇది తమని ఏటు తీసుకెడుతుంది.

కంప్యూటర్ సెలక్షన్, థియరీ ఆఫ్‌ప్రాబబులిటీ-సైన్స్‌కి మనసు అందు తుందా?

"మనం పరస్పరం 'పరస్పరం' గుడ్‌లక్ చెప్పుకుందాం, వాళ్ళిద్దరికీ 'బెస్టాఫ్‌లక్' చెప్పే అవకాశంకోసం ఎదురు చూద్దాం" పరబ్రహ్మం పెట్టేశాడు.

o o o o o

ఆ కుర్రాడు చూపించిన గదిని చూడగానే జాక్‌పాట్ తగిలినట్టు ఫీలయ్యాడు ప్రకాష్. అంత సౌకర్యంగా ఉందది. అద్దె వినగానే ఎగిరి గంతేసాడు. ఆ సౌకర్యాలకి అంత తక్కువ అద్దె అంటే నమ్మలేక పోయాడు. ఎవరో తనకు ప్రత్యేకంగా బంపర్ ఆఫర్ ఇచ్చినట్టు అనిపించింది. ఆ కుర్రాడికి కృతజ్ఞతలు చెప్పుకుని వెంటనే హోటల్ గది ఖాళీ చేసి ఆ గదిలోకి మారిపోయాడు.

"గుడ్ నైట్ సార్ నే వస్తా" ఆ కుర్రాడు శలవు తీసుకున్నాడు.

"మీరు పరబ్రహ్మంగారి ట్యూటోరియల్ కాలేజీలో చదువుతున్నారా" అడిగాడు ప్రకాష్.

"అది ట్యుటోరియల్ కాలేజీ కాదు. తమాషా కాలేజీ, మీరొకసారి రండి తెలుస్తుంది." ఆ కుర్రాడు వెళ్ళిపోయాడు.

అది ఏం కాలేజి అయి ఉంటుందబ్బా అని ఆలోచనలోపడ్డాడు ప్రకాష్. కొంప తీసి గురుకులం కాదుకదా!

అతను స్నానం చేసి బయటకొచ్చాడు.

అప్పుడే చీకటి పడుతోంది. వాతావరణం అహ్లాదకరంగా ఉంది.

"నే వస్తా నమ్మాయి గుడ్‌నైట్"

సంగీతంలా వినిపించిన ఆ గొంతువైపు అప్రయత్నంగా చూసాడు ప్రకాష్. ఎదురింటిలోంచి ఓ మెరుపుతీగ బయటకొచ్చింది. మిల మిల లాడుతున్న ఆమెవంక కన్నార్పకుండా చూసాడు. ఆమె ఎదురింటామె దగ్గర శలవు తీసుకుని బయటకొచ్చి అక్కడున్న కారు ఎక్కి వెళ్ళిపోయింది.

ప్రకాష్‌కి మతిపోయింది. తన దశ తిరిగిపోయింది. ఈ ఉద్యోగం, గది, ఎదురుగా మెరుపుతీగె.........అన్నీ మంచి శకునాలే.......

ఇదేమిటి జాక్‌పాటా? బంబర్ ఆఫరా?

ఊహు అవేమి కాదు. వాటి కన్నా ఎక్కువ. దానికి ఏ పదం ఉపయోగించాలి........? ఆలోచనలో పడ్డాడు ప్రకాష్. అలా కారులో వెళ్ళిన మెరుపుతీగె ఆనందరావుగారి అమ్మాయి స్వప్న అన్న సంగతి అతనికి ఆ క్షణంలో తెలియదు. మొదటిరోజే థియరీ ఆఫ్ ప్రాబబులిటీ యాభై శాతం విజయంసాధించిందని పరబ్రహ్మానికి తెలియదు.

(సశేషం)

Edited & Published by V. Leelavathy Raghavaiah, at 1-8-519/11 Chikkadpally, Hyd-20. & Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1, Chikkadpalli, Hyderabad-20


జీవం ఉట్టిపడేలాగ మురియండి
Liril
THE FRESHNESS SOAP
Liril
లిరిల్

JYOTI JULY 1983 Regd.NO: H/S

